
'అవుకు రెండో టన్నెల్'
ప్రారంభోత్సవం..
గాలేరు-నగరి సుజల స్రవంతిలో భాగంగా
రూ. 567.94 కోట్ల వ్యయంతో పూర్తి చేసిన అవుకు ప్రాజెక్ట్ మొదటి, రెండో టన్నెల్లు... నేడు రెండో టన్నెల్‌ను జాతికి అంకితం చేసి గోరకల్లు రిజర్వాయర్ నుంచి అవుకు రిజర్వాయర్ కు 20,000 క్యూసెక్కుల నీటిని నంద్యాల జిల్లా మెట్టుపల్లి వద్ద విడుదల చేయనున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి..



తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త




వేగంగా అవుకు-3 టన్నెల్ పనులు
కృష్ణా నదిలో వరద నీరు లభ్యమయ్యే సమయం రోజురోజుకి తగ్గిపోతున్న నేపథ్యంలో, నేడు ప్రారంభిస్తున్న 20 వేల క్యూసెక్కులకు అదనంగా మరో10 వేల క్యూసెక్కుల నీటిని త్వరితగతిన తరలించేలా రూ.1,297.78 కోట్ల వ్యయంతో చురుగ్గా అవుకు టన్నెల్-3, డిస్ట్రిబ్యూటరీ మరియు ఇతర అనుబంధ పనులు.. రూ.934 కోట్ల విలువైన పనులు ఇప్పటికే పూర్తి..



epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ fb.com/vaartha
PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
30-11-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 300, పేజీలు : 12 వెల : 6.50


వరద జలాలను ఒడిసిపట్టి రాయలసీమ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసే సంకల్పంతో.. ప్రజల సాగు, తాగు నీటి అవసరాలను తీరుస్తూ లక్షలాది రైతన్నలకు మేలు చేస్తూ జగనన్న ప్రభుత్వం తలపెట్టిన జలయజ్ఞంలో మరో మైలురాయి..



# 'అవుకు రెండో టన్నెల్' ప్రారంభోత్సవం..

**శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి**
గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి

రాయలసీమ ప్రజల చిరకాల వాంఛను నెరవేరుస్తూ గాలేరు-నగరి సుజల స్రవంతిలో భాగంగా రూ. 567.94 కోట్ల వ్యయంతో పూర్తి చేసిన అవుకు ప్రాజెక్ట్ మొదటి, రెండో టన్నెల్లు... మూడవ టన్నెల్, ఇతర అనుబంధ పనుల్లో భాగంగా కూడా ఇప్పటికే రూ.934 కోట్ల విలువైన పనులు పూర్తి.. దీనితో ఇప్పటికే మొత్తం రూ.1,501.94 కోట్ల విలువైన పనులు పూర్తి.. నేడు రెండో టన్నెల్‌ను జాతికి అంకితం చేసి గోరకల్లు రిజర్వాయర్ నుంచి అవుకు రిజర్వాయర్ కు 20,000 క్యూసెక్కుల నీటిని నంద్యాల జిల్లా మెట్టుపల్లి వద్ద విడుదల చేయనున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి..

## ప్రయోజనాలు..

శ్రీశైలం కుడి గట్టు కాలువ క్రింద 1.5 లక్షల ఎకరాలకు సాగు నీటి సరఫరా.. గాలేరు నగరి సుజల స్రవంతి పథకం క్రింద గండికోట, వామికొండ, సర్వారాయసాగర్, మైలవరం, పైడిపాలెం తదితర రిజర్వాయర్లకు రోజుకు 1 టీఎంసీ చొ॥న అదనపు నీటి సరఫరాకు వెసులుబాటు.. ఉమ్మడి కడప, చిత్తూరు, నెల్లూరు జిల్లాల్లో 2.60 లక్షల ఎకరాలకు సాగునీరు.. 1.31లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ.. 640 గ్రామాల్లోని 20 లక్షల మందికి త్రాగునీరు..

## వేగంగా అవుకు టన్నెల్-3 పనులు..


కృష్ణా నదిలో వరద నీరు లభ్యమయ్యే సమయం రోజురోజుకి తగ్గిపోతున్న నేపథ్యంలో, నేడు ప్రారంభిస్తున్న 20 వేల క్యూసెక్కులకు అదనంగా మరో10 వేల క్యూసెక్కుల నీటిని త్వరితగతిన తరలించేలా రూ.1,297.78 కోట్ల వ్యయంతో చురుగ్గా అవుకు టన్నెల్-3, డిస్ట్రిబ్యూటరీ మరియు ఇతర అనుబంధ పనులు.. రూ.934 కోట్ల విలువైన పనులు ఇప్పటికే పూర్తి.. మొత్తం 5.801 కి.మీ పొడవులో ఇప్పటికే 4.526 కి.మీ పనుల పూర్తి.. దీనితో మొత్తం 30 వేల క్యూసెక్కుల నీటిని తరలించే వెసులుబాటు..

## అవుకు ప్రాజెక్ట్‌కు ఇప్పటి వరకు చేసిన వ్యయం

| 2004-05 నుండి 2013-14 వరకు | 2014-15 నుండి 2018-19 వరకు | 2019-20 నుండి 2023-24 వరకు | | ఇప్పటి వరకు చేసిన మొత్తం వ్యయం (రూ.కోట్లలో) |
|---|---|---|---|---|
| | | టన్నెల్ - 2 | టన్నెల్ -3 | |
| 340.53 | 81.55 | 145.86 | 934 | 1,501.94 |

Not to Scale

### అవుకు టన్నెల్ - II & III నమూనా చిత్రం




## అవుకు 1 & 2 టన్నెల్స్ ముఖ్యాంశాలు..

- గోరకల్లు నుంచి 20 వేల క్యూసెక్కుల సామర్థ్యంతో 60 కి.మీ పొడవున వరద కాలువ, కొనసాగింపుగా సొరంగం తవ్వకం పనుల పూర్తి..
- అన్ని అవాంతరాలను అధిగమించి, ఫాల్ట్ జోన్‌లో 180 మీటర్ల సొరంగం నిర్మాణంతో పాటు లైనింగ్ పనులు పూర్తి.. కుడి, ఎడమ టన్నెల్స్‌లో సిమెంట్ కాంక్రీట్ లైనింగ్ పనులు..
- తద్వారా రాయలసీమకు మరో 10,000 క్యూసెక్కుల నీరు అదనంగా తరలించే వెసులుబాటు..
- గాలేరు-నగరి వరద కాలువ ద్వారా 15 రోజుల్లోనే గండికోట రిజర్వాయర్ నింపేందుకు అవకాశం..
- శ్రీశైలం జలాశయానికి వరద వచ్చే సమయంలో 20 వేల క్యూసెక్కుల చొప్పున రాయలసీమకు రోజుకు 2 టీఎంసీల నీటి సరఫరా..

## రాయలసీమను సస్యశ్యామలం చేసే దిశగా జగనన్న ప్రభుత్వం తీసుకున్న విప్లవాత్మక చర్యలు..

1. **దుర్భిక్ష ప్రాంతమైన రాయలసీమ తాగు, సాగునీటి కష్టాలను, పారిశ్రామిక అవసరాలను తీర్చే లక్ష్యంతో..**
ఒక వైపు గ్లోబల్ వార్మింగ్ కారణంగా వర్షాలు, వరద వచ్చే రోజులు తగ్గిపోతుంటే, మరోవైపు పక్క రాష్ట్రం వివిధ లిఫ్ట్‌ల ద్వారా 800 అడుగుల లోపు నుంచే నీటిని డ్రా చేయడంతో పాటు విద్యుత్తును ఉత్పత్తి చేస్తున్న పరిస్థితి.. ఈ నేపథ్యంలో శ్రీశైలంలో 875 అడుగులు మించితే గానీ మనకు కేటాయించిన పూర్తి నీటిని డ్రా చేయలేని స్థితిని చక్కదిద్దుతూ.. ఒకవైపు కాలువల సామర్థ్యం పెంచుతూనే, మరో వైపు 797 అడుగుల నుంచే నీరు తీసుకోగలిగి త్వరితగతిన ప్రాజెక్టులు నింపేలా, రోజుకు 3 టిఎంసీల జలాలను కరవు ప్రాంతాలకు న్యాయం చేస్తూ తరలించడానికి చురుగ్గా రాయలసీమ ఎత్తిపోతల పథకం పనులు..
2. **రాయలసీమ దుర్భిక్ష నివారణ పథకం** క్రింద..
ఎ. పోతిరెడ్డిపాడు సామర్థ్యాన్ని 44 వేల క్యూసెక్కుల నుంచి 80 వేల క్యూసెక్కులకు పెంచడంతో పాటు కాలువల వెడల్పు, లైనింగ్ పనులు, అదనపు టన్నెల్స్ నిర్మించి గోరకల్లు, అవుకు రిజర్వాయర్ల ద్వారా తక్కువ సమయంలో అన్ని పథకాలకు సరిపడా నీరు అందించడానికి చర్యలు..
బి. రూ.600 కోట్ల వ్యయంతో తెలుగు గంగ లింక్ కెనాల్ ప్రవాహ సామర్థ్యం 15వేల క్యూసెక్కులకు విస్తరణ.. SRBC, GNSSల సామర్థ్యం రెండూ కలిపి 30వేల క్యూసెక్కులకు పెంచేందుకు చురుగ్గా పనులు.. కుందూ నది, నిప్పుల వాగు సామర్థ్యాన్ని 35 వేల క్యూసెక్కులకు పెంచి సోమశిల వరకు నీటి సరఫరా..
సి. గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన బ్రహ్మంసాగర్ రిజర్వాయర్ లీకేజి సమస్యను ప్లాస్టిక్ డయాఫ్రమ్ వాల్ సాంకేతికతతో అరికట్టడంతోపాటు తక్కువ సమయంలో అన్ని ప్రాజెక్టులకు సరిపడా నీళ్లందించేలా రూ.600 కోట్లతో తెలుగు గంగ కాలువ సామర్థ్యాన్ని లైనింగ్ ద్వారా పెంచి పూర్తి సామర్థ్యం మేరకు 17 టీఎంసీల నీరు నింపిన జగనన్న ప్రభుత్వం..
డి. HNSS ప్రధాన కాలువ ప్రవాహ సామర్థ్యాన్ని 6,000 క్యూసెక్కులకు పెంచేందుకు వీలుగా రివర్స్ టెండరింగ్ విధానంలో పారదర్శకంగా పనులు..
ఇ. HNSS కాలువ ద్వారా ధర్మవరం నియోజకవర్గంలోని 23,000 ఎకరాలకు సాగునీటి వసతి కల్పించేందుకు 2.18 TMCల సామర్థ్యంతో జిల్లేడు బండ బ్యాలెన్సింగ్ రిజర్వాయరు నిర్మాణ పనులు ఇప్పటికే మొదలు..
ఎఫ్. పుట్టపర్తి నియోజకవర్గంలోని 195 సాగు నీటి చెరువులను, 3 టీఎంసీల హంద్రీనీవా నీటితో నింపి 10,034 ఎకరాలకు నీటి ఎద్దడి నివారణ, 2,43,609 మంది జనాభాకు తాగునీరు సరఫరా చేయడానికి రూ.864 కోట్లతో పనులు ఇప్పటికే మొదలు..
జి. రూ. 240 కోట్ల వ్యయంతో మడకశిర బైపాస్ కాలువ ద్వారా సత్వరమే ఆయకట్టుకు నీరు అందించే దిశగా అడుగులు..
3. గండికోట ప్రాజెక్టు నిర్వాసితులకు రూ. 925 కోట్లు చెల్లించి, 27 టీఎంసీల పూర్తి సామర్థ్యంతో నీరు నింపిన జగనన్న ప్రభుత్వం..
4. చిత్రావతి ప్రాజెక్టు లో రూ. 280 కోట్లతో భూసేకరణ, ఆర్ అండ్ ఆర్ ప్రక్రియ పూర్తి చేసి, పూర్తి స్థాయి సామర్థ్యం మేరకు 10 టీఎంసీల నీరు నింపిన జగనన్న ప్రభుత్వం..
5. రూ. 253 కోట్లతో లక్కసాగరం వద్ద HNSS పంప్‌హౌస్ ప్రాజెక్ట్ చేపట్టి ఇప్పటికే పూర్తి చేసి, కర్నూలు, నంద్యాల జిల్లాల్లో 77 చెరువులకు సాగునీరు అందించి, 10 వేల ఎకరాలకు పైగా సస్యశ్యామలం చేసిన జగనన్న ప్రభుత్వం..
6. ఉమ్మడి ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాల్లోని దుర్భిక్ష ప్రాంతాలకు కీలకమైన వెలుగొండ ప్రాజెక్టులో భాగంగా మొదటి టన్నెల్ పూర్తి చేసిన జగనన్న ప్రభుత్వం.. రెండో టన్నెల్ కూడా దాదాపుగా పూర్తి.. డిసెంబర్, జనవరిల్లో జాతికి అంకితం.. తద్వారా ఖరీఫ్ వర్షాలతో 2024 సెప్టెంబర్ నాటికి నల్లమల సాగర్ నింపి ఆయకట్టుకు నీరు అందించేందుకు చర్యలు..
7. కుప్పం నియోజకవర్గానికి నీరందించేందుకు కుప్పం బ్రాంచి కెనాల్ పూర్తి చేయడంపై ప్రత్యేక దృష్టి.. డిసెంబర్, జనవరిలో కుప్పం బ్రాంచ్ కెనాల్ పనులు పూర్తి చేసి గౌరవ ముఖ్యమంత్రి గారిచే ప్రారంభం..
8. సర్వారాయసాగర్ (3 టీఎంసీలు), పైడి పాలెం (6 టీఎంసీలు) ఆర్ అండ్ ఆర్ పరిష్కరించి పూర్తిస్థాయిలో నీటి నిల్వ..

**శ్రీ. అంబటి రాంబాబు,** జలవనరుల శాఖామాత్యులు

గమనిక: రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ.వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి నంద్యాల జిల్లా మెట్టుపల్లి వద్ద 'అవుకు రెండో టన్నెల్' ను 30 నవంబర్, 2023న ఉదయం 10 గంటలకు ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమాన్ని అన్ని ప్రముఖ న్యూస్ ఛానళ్లలో లైవ్‌లో వీక్షించవచ్చు..

జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం



బుధవారం హైదరాబాద్‌లో ఎన్నికల సామాగ్రితో పోలింగ్ కేంద్రాలకు వెళ్తున్న సిబ్బంది

# పార్లమెంటుతోనే రాష్ట్రానికీ ఎన్నికలు

≫సంతో ఎన్నుకున్న ప్రభుత్వం అన్నారు. వారి నమ్మకం, వారి సంక్షేమానికి సీఎం జగన్ ఇచ్చిన వాగ్దానాలన్ని అమలు చేసారన్నారు. ప్రజలకు సీఎం జగన్ అంటే అపార అభిమానం, నమ్మకం ఉందన్నారు. వారి మద్దతుతో ఎన్నికల్లో ఆయన ఘన విజయం సాధిస్తారన్నారు. అట్టడుగువర్గా రాజకీయ సాధికారత సాధించడమే సిఎం జగన్ లక్ష్యం అన్నారు. ఆర్థిక వెనుకబాటు తనం పోగొట్టడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రపంచం మారుతున్నప్పుడు అందరం మారాలన్నారు. అవకాశాలు పెరుగుతున్నప్పుడు, సాంకేతికత వచ్చినప్పుడు కులవృత్తులు కుడా మారతాయన్నారు. కత్తెర్లు, ఇస్త్రీ పెట్టులు ఇస్తామంటున్న చంద్రబాబుకు మద్దతు ఇవ్వాలా? అని ప్రశ్నించారు. ఉన్నత చదువు మారుతున్న భవిష్యత్తు వైపు అడుగులు వేసే వారికి మద్దతు ఇవ్వాలా? అన్నది ఆలోచించాలన్నారు. ఎన్నికల సమయంలో చంద్రబాబు ఒకటి కాదు మూడు చేస్తామని చెప్తాడు. జగన్ రుపాయి చేస్తే బాబు పది చేస్తామంటాడు, ప్రభుత్వం వల్ల మేలు జరిగిందని నమ్మితేనే ఓట్లు వెయ్యండి అని జగన్ మాదిరిగా ఏ నాయకుడైనా చెప్పగలరా? బీసీల అభ్యున్నతికి తమ ప్రభుత్వం ఏమీ చేసిందో ప్రత్యేకంగా చెప్పనవసరంలేదన్నారు. వైకాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలోను సజ్జల మాట్లాడారు. రాష్ట్రంలో ఓటర్లు లిస్టుల్లో అవకతవకలు జరిగాయంటూ టిడిపి శ్రీరంగనీతులు చెబుతుందన్నారు, ఆపార్టీనే గత ఎన్నికల సందర్భంలో భారీగా ఓటర్ల జాబితాలో అక్రమాలు చేసిందన్నారు. వారిలో తెలంగాణాలోను ఇక్కడఓటర్లుగా ఉన్నవారన్నారు. ఈంశంపై తెలంగాణా ఎన్నికల అధికారికి, ఆంధ్రా ఎన్నికలఅధికారికి ఫిర్యాదు చేస్తామన్నారు.

**రాష్ట్ర ఎన్నికల అధికారిని కలిసిన వైకాంగ్రెస్ పార్టీ నేతలు**

తెలుగుదేశం పార్టీ ఎన్నికల్లో దొంగ ఓటర్లను చేర్చి అవినీతి, అవకతవకలకు పాల్పడేందుకు పలు ప్రయత్నాలు చేస్తుందని వైకాంగ్రెస్ పార్టీ నేతలు రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రధాన అధికారి బీఆర్ మీనాకు ఫిర్యాదు చేసారు. గతంలోనే ఎన్నికల్లో దొంగ ఓటర్లు చేర్చిన టిడిపి, ఇప్పుడు రూటుమార్చి మరో కుట్ర చేస్తోందన్నారు. ఓటమి భయంతో పలు ట్రిక్కులు చేస్తోందన్నారు. తెలంగాణా ఓటర్లను ఇక్కడ ఎన్నికల జాబితాలో చేర్పించి. వారి ద్వారా లాభం పొందాలని ప్రయత్నిస్తోందని వివరించారు. అటువంటి ఓట్లును తొలిగించాలని కోరారు. టిడిసి ఎన్ని ఎత్తుగడలు వేసినా మళ్లీ అఖండ విజయం సిఎం జగదన్నారు. తమ పార్టీ అమలుచేయని వాగ్దానాలు చేయదన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేసి, ఆ ధైర్యంతో ప్రజల మధ్యకు వెళ్తున్నామన్నారు ఎన్నికల అధికారిని కలిసిప వారిలో మంత్రులు జోగి రమేష్, మెరుగు నాగార్జున, ఎంఎల్‌ఏ మల్లాది విష్ణు, ఎంఎల్‌సీ లేళ్ళ అప్పిరెడ్డి తదితరులు ఉన్నారు.

# పారిశ్రామిక వృద్ధికి ప్రాధాన్యం

≫ భించారు. కాకి నాడ ప్రింటింగ్ క్లస్టర్, కర్నూలులోని ఓర్వకల్: మెగా ఇండస్ట్రియల్ హబ్‌లో సిగాచి ఇండస్ట్రీస్ గ్రీన్ఫీల్డ్ ఫార్మాస్యూటికల్స్, ధాన్యం ఆధారిత బయో-ఇథనాల్ తయారీ యూనిట్లును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో పారిశ్రామిక వేత్తలకు చేయూతను ఇస్తున్నామన్నారు. నెలకు కనీసంగా రెండు సమీక్షలు, సమావేశాలు వీటిపై జరుగుతున్నాయన్నారు. వేగంగా కార్యరూపం దాలుస్తున్నాయన్నారు. ప్రతి అడుగులోను కలెక్టర్లు చేయిపట్టి నడిపించాలన్నారు. ఈ నాలుగున్నర సంవత్సరాల్లో 130 భారీ, అతి భారీ ప్రాజెక్టుల ఏర్పాట్లు చేస్తామన్నారు. రూ.69వేల కోట్ల పెట్టుబడులు వచ్చాయనా న్నరు. 86వేల మందికి ఉద్యోగాలు ఇవ్వగలిగామ న్నారు. ఎంఎస్ఎంఈ సెక్టారులో ఎన్నడు లేని, ఎప్పుడు జరుగని రీతిలో అడుడులు వేసా మన్నారు. కోవిడ్ సమయంలో కుడా కూప్పకూలిపో కుండా వారికి చేయూతను ఇచ్చామన్నారు. 1,88లక్షల ఎంఎస్ఎంఈలు కొత్తగా వచ్చాయ న్నారు. 12.62లక్షల ఉద్యోగాలు వీటి ద్వారా వచ్చాయన్నారు. మనం అందరం కలిసికట్టుగా ఈ బాధ్యతను తీసుకున్నాం కాబట్టే ఇది సాకారం అయిందన్నారు. పరిశ్రమల ఏర్పాటు చేసేవారికి కేవలం మనం ఫోన్‌కాల్‌కు దూరంగా ఉన్నామన్నారు. వారి పట్ల సానుకూలతతో ఇదే పద్దతిలో ఉండాలన్నారు. దేవుడి దయతో మనం ఇవాళ మంచి కార్యక్రమాన్ని చేసామన్నారు. 9 ప్రాజెక్టుల్లో 3 ప్రారంభిస్తున్నామన్నారు. మిగతా ఆరు పనులు ప్రారంభిస్తున్నా మన్నారు. దాదాపు రూ.1100 కోట్ల పెట్టుబడి, 21 వేల మందికి ఉద్యోగాలు వచ్చే పరిస్థితి ఉందన్నారు. పత్తికొండకు తాము వెళ్లినప్పుడు అక్కడ పరిశ్రమ ఏర్పాటు చేస్తామని చెప్పామన్నారు. ఇక్కడ టమెటో ప్రాసె సింగ్ యూనిట్ ఏర్పాటు చేయాలని నిర్ణయించుకున్నారు. ఈ మేరకు ఇవాళ రూ.12కోట్లుతో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌కు శంకుస్థాపన చేస్తున్నామన్నారు. దీనికి అధికారులు మంచి కృషి చేసామన్నారు. అంతే వేగంగా అడుగులు ముందుకేయాలన్నారు. పరిశ్రమలు ఏర్పాటుచేస్తున్న వారందరికి కుడా ఆల్‌దబెస్ట్ అన్నారు .ఎంఎస్ఎంఈలకు ఫిబ్రవరిలో ప్రభుత్వం తరుపున ఇన్సెంటివ్‌లు అందిస్తామన్నారు. ఒక సుస్థిరమైన పారిశ్రామికాభివృద్ధిని రాష్ట్రంలో సిఎం జగన్ నేతృత్వంలో సాధిస్తున్నామని రాష్ట్ర పరిశ్రమలు, ఐటి శాఖాల మంత్రి గుడివాడ అమర్నాధ్ వ్యాఖ్యానించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి, పరిశ్రమల శాఖ కార్యదర్శి ఎన్, యువరాజ్, ఫుడ్ ప్రాసెసింగ్ ముఖ్యకార్యదర్శి చిరంజీవి చౌదరి, ఎపిఐఐసి విసి అండ్ ఎండి ప్రవీణ్‌కుమార్, హేండ్ లూమ్స్ అండ్ టెక్స్‌టైల్స్ కమీషనర్ నాయక్, పరిశ్రమల శాఖ కమీషనర్ సిహెచ్ రాజేశ్వరరెడ్డి, ఉన్నతాధికారులు, పలు పరిశ్రమల ప్రతినిధులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఓట్ల తొలగింపుపై ఇసికి టిడిపి ఫిర్యాదు

≫ కమిషనర్‌కు ఆధారాలతోసహా ఫిర్యాదు చేశామనానసరు. వారిపనితీరుపై జరుగుతున్న పరిణామాలపై రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌కు ఆధారాలతోసహా ఫిర్యాదుచేశామని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. క్రిందిస్థాయి అధికారులు కొందరు కలెక్టర్లు, ఎలక్షన్ కమిషనర్ ఆదేశాలను బుట్టదాఖలు చేస్తున్నారని ఎన్నికల ప్రధానాధికారికి తెలియజేశామన్నారు. ఫామ్6,7,8 సహా నకిలీ ఓట్ల తొలగింపు ఇతరటిడిపి దరఖాస్తులపై ఎలాంటి చర్యలు లేవన్నారు.. అవన్నీ కలిసి దాదాపు రాష్ట్రంలో 11 లక్షల వరకు ఉన్నాయన్నారు. వాటన్నింటిపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఎన్నికల కమిషనర్‌ను కోరారు. పరిధి దాటి అధికార పార్టీ కోసం పనిచేస్తున్న అధికారులు, నియోజకవర్గాల వారీగా జరుగుతున్న ఓటర్ల జాబితా అక్రమాలను ఆధారాలతో సహా ఎన్నికల కమిషనర్‌కు తెలియజేశామన్నారు. నిబంధనలకు విరుద్ధంగా పనిచేసే ప్రతి అధికారి, బిఎల్ఓ, కలెక్టర్‌కు మెమోలు ఇస్తామన్నారు. టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు బొండా ఉమామహేశ్వంరావు మాట్లాడుతూ, వైఎస్సార్సీ ఏజెంట్లుగా పని చేస్తున్న 8మంది కలెక్టర్లపై కేంద్ర ఎన్నికల బృందానికి ఫిర్యాదుచేస్తామని అన్నారు. పిఎసి చైర్మన్, టిడిపి ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ, అనంతపురం జిల్లాలో జరుగుతున్న ఓటర్ల జాబితా అక్రమాలపూ ఎన్నికల కమిషన్ నివ్వెరపోయిందన్నారు. వైఎస్సార్సీ నేతలు తమకు పంపిన ఫామ్ 6 దరఖాస్తులను, తహశీల్దార్లను నేరుగా ఈఓపీఆర్డీలకు పంపిస్తున్నారన్నారు. తప్పుచేసే కలెక్టర్లు, ఇతర అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎన్నికల కమిషనర్ స్పష్టమైన హామీ ఇచ్చాకే బయటకు వచ్చామన్నారు. ఎన్నికల కమిషనర్‌ను కలిసినవారిలో పార్టీనేతలు వర్ల రామయ్య, పయ్యావుల కేశవ్, బొండా ఉమామహేశ్వరరావు, నక్కా ఆనంద్‌బాబు, గద్దె రామ్మోహన్‌రావు, పరుచూరి అశోక్‌బాబు, పులివర్తి నాని, సుధారెడ్డి, కోవెలమూడి రవీంద్ర, రామాంజనేయులు, గుంటూరు 'తూర్పు' తెదేపా ఇన్‌చార్జి, నసీర్ అహ్మద్, మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి, పిల్లి మాణిక్యరావు తదితరులు ఉన్నారు.



బుధవారం కోల్‌కతాలో ఇస్రో చైర్మన్ సోమనాథ్‌కు 'గవర్నర్స్ ఎక్స్‌లెన్స్ అవార్డు' ప్రదానం చేస్తున్న బెంగాల్ గవర్నర్ సివి ఆనందబోస్

# ప్రత్యేక కార్యాచరణ

≫ప్రాంతాల్లో స్వచ్ఛమైన పరిసరాలు వాతవరణం ఉండే విధంగా చర్యలను చేపట్టామన్నారు. అందులో భాగంగానే జగనన్న స్వచ్ఛా సంకల్పం, క్లాప్‌ను అమలు చేస్తున్నామన్నారు. ఈ మహత్తర కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేసేందుకు అధికార యంత్రాంగం అన్నివిధాలుగా సహకరించాలన్నారు. ఇప్పుడున్న కోవిడ్ సంక్షోభకాలంలో సైతం మనం రాష్ట్ర ప్రగతికి ఉదేశించిన ప్రతి కార్యక్రమం అమలు చేయాలన్నారు. స్వచ్ఛా సంకల్ప, క్లాప్ ఇతర సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించి తీసుకున్న చర్యలు మంచి ఫలితాలను ఇస్తున్నాయన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా చెత్తసేకరణ కార్యక్రమంలో భాగంగా వినియోగించే ఆటోమేటిక్ ట్రక్కుల్లో ప్రతిదానికి జీపీఎస్, ప్రాససింగ్ చేసేలా ఏర్పాట్లు ఉంటాయన్నారు. ప్రతి వీధి చివరల్లో తడి, పొడి చెత్తను ప్రాసెసింగ్ చేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పారిశుద్ధ్యం, పరిశుభ్రతపై దృష్టి పెట్టాలన్నారు. రాష్ట్రాన్ని పూర్తిస్థాయిలో చెత్త రహితంగా తీర్చిదిద్దే దిశలో చర్యలను చేపట్టినట్లు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి(జగన్) స్పష్టం చేసారు. ఇందులో భాగంగా రాష్ట్రాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు వీలుగా క్లీన్ ఆంధ్రప్రదేశ్ (క్లాప్) కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ దిశలో అధికారులు ప్రణాళికాయుతంగా కార్యచరణను చేపట్టాలన్నారు. ఇంటింటికి వెళ్లి చెత్తను సేకరించే కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయాలన్నారు. అందుకు అనుగుణంగా రాష్ట్ర వ్యాప్తంగా వార్డుకు రెండుచొప్పున, రాష్ట్ర వ్యాప్తంగా ఆటోమేటిక్ ట్రక్కులను అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు.

ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమశాఖా మంత్రి మెరుగు నాగార్జున, వైకాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ నేత వి.విజయసాయిరెడ్డి, బాపట్ల ఎంపీ నందిగం సురేష్, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, సాంఘిక సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి జి.జయలక్ష్మి, ఇతర ప్రజాప్రతి నిధులు, అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రేపటికి వాయిదా

≫ తదుపరి విచారణనుబడిసెంబరు 27కి వాయిదా వేసింది.

**ఎయులో నిధుల దుర్వినియోగంపై దాఖలైన పిటిషన్ వాచారణ 8 వారాలకు వాయిదా**

ఎయులో నిధులదుర్వినియోగంపై హైకోర్టులో దాఖలైన పిటిషన్‌విచారణ 8వారాలకు వాయిదా పడింది. ఈకేసులో మాజీ వైస్‌చాన్సలర్ తన పదవి కాలంలో పలుఅక్రమాలు చేసారని, నిధులు దుర్వినియోగం చేసారనే ఆరోపణలతో ఒక పిటిషన్ దాఖలైంది. ఈ పిటిషన్ విచారణ సందర్భంలో గవర్నర్, వర్సిటీ ఛాన్సలర్ తీసుకునే నిర్ణయాన్ని బట్టి తదుపరి విచారణను చేపడతామని హైకోర్టు స్పష్టం చేసింది.

| SINGAM KUIL RED WEDNESDAY DrawDate on:29/11/23 | | ROSA DEAR PEARL WEDNESDAY DrawDate on:29/11/23 | |
|---|---|---|---|
| DAY - SINGAM SERIES Dr No:215 | DAY - KUIL SERIES Dr No:215 | DAY - ROSA SERIES Dr No:215 | DAY - DEAR SERIES Dr No:215 |
| 1st Prize Rs.100000/- 965473 | 1st Prize Rs.100000/- 548921 | 1st Prize Rs.100000/- 448795 | 1st Prize Rs.100000/- 173549 |
| 2nd Prize Rs.7000/- 33066 | 2nd Prize Rs.7000/- 96948 | 2nd Prize Rs.7000/- 09086 | 2nd Prize Rs.7000/- 45757 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 11647 23868 30410 36306 57715 | 01195 03396 17393 23859 55471 | 22133 22516 24361 24799 32137 | 09584 29287 31085 32964 37685 |
| 59756 61457 68235 73856 85339 | 57929 60820 73479 76867 89155 | 39262 48585 49390 56155 90895 | 62273 66985 71555 80197 96262 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0987 1700 2851 3044 4530 5183 6406 | 0607 2108 2176 3077 3413 4002 4108 | 0380 0692 1307 1357 2268 6920 7156 | 1027 1642 1722 2321 2529 4378 6268 |
| 6833 7439 8850 | 4187 8123 8577 | 9146 9254 9923 | 6700 7472 8898 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1524 2268 2384 3472 4031 4771 5715 | 0989 2165 2377 3272 3300 4790 5002 | 0207 0383 0412 1799 3110 3372 4024 | 0917 1398 1841 1963 2390 4897 7802 |
| 5892 6405 8083 | 5331 6102 8948 | 5675 8047 9765 | 8059 8544 9896 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0096 2019 3684 4852 6422 7571 9380 | 0026 1021 3063 4478 5792 7405 8361 | 0018 1570 2810 3933 6102 7843 9264 | 0023 1762 3243 4716 6109 7237 8503 |
| 0114 2021 3688 5046 6445 7761 9668 | 0087 1041 3064 4764 6017 7406 8610 | 0069 1636 2880 4050 6400 7863 9318 | 0039 1808 3244 4773 6133 7414 8509 |
| 0164 2117 3837 5088 6470 8095 9714 | 0103 1418 3142 4852 6091 7461 9142 | 0163 1747 2902 4084 6415 7890 9389 | 0091 2119 3337 4836 6235 7634 8646 |
| 0340 2180 3917 5348 6476 8408 9731 | 0112 1644 3195 4865 6163 7547 9206 | 0559 1915 2921 4830 6491 8080 9513 | 0175 2141 3446 4926 6345 7817 8903 |
| 0465 2322 3954 5570 6518 8478 9753 | 0267 1696 3345 4965 6198 7631 9208 | 0650 1921 3220 4864 6543 8172 9532 | 0244 2201 3547 5040 6369 7866 9087 |
| 0660 2326 3984 5603 6752 8735 9759 | 0285 1841 3349 4983 6500 7656 9319 | 0664 1962 3267 4965 6596 8222 9560 | 0260 2203 3699 5187 6423 7935 9494 |
| 0916 2329 4052 5849 6760 8775 9851 | 0346 1901 3362 4995 6552 7675 9333 | 0701 2086 3318 5039 6671 8249 9593 | 0458 2235 3838 5190 6485 8069 9692 |
| 1080 2347 4088 5933 6774 8809 9877 | 0356 1938 3476 5040 6854 7773 9427 | 0833 2151 3343 5554 6745 8371 9695 | 0540 2325 3989 5316 6547 8083 9746 |
| 1150 2545 4091 5995 6952 8861 9894 | 0372 2120 3546 5349 6863 7778 9435 | 0925 2188 3519 5561 6796 8435 9777 | 0762 2359 4076 5342 6599 8090 9755 |
| 1287 2619 4120 6110 7024 8893 9918 | 0599 2163 3750 5420 6865 7877 9959 | 0954 2211 3611 5568 6958 8617 9839 | 1023 2523 4090 5382 6683 8115 9796 |
| 1344 2633 4168 6258 7157 9049 | 0641 2287 3761 5446 7044 8181 | 1013 2247 3683 5607 7017 8638 | 1144 2772 4244 5458 6743 8141 |
| 1389 2655 4193 6276 7232 9164 | 0688 2875 3797 5532 7064 8186 | 1104 2501 3715 5685 7018 8651 | 1298 2865 4461 5645 6889 8431 |
| 1487 3216 4196 6298 7260 9212 | 0789 2962 3834 5587 7113 8194 | 1350 2542 3754 5702 7461 8678 | 1420 2935 4503 5815 6909 8449 |
| 1684 3493 4227 6311 7442 9248 | 0802 2970 3875 5739 7188 8301 | 1450 2568 3762 5861 7469 8683 | 1530 3068 4611 6063 6948 8477 |
| 1718 3669 4673 6392 7519 9362 | 0958 3011 4352 5778 7216 8344 | 1515 2796 3778 5974 7556 8940 | 1589 3073 4713 6106 7201 8493 |

| THANGAM VAIRAM FORTUNE WEDNESDAY DrawDate on:29/11/23 | | NALLANERAM MANI FORTUNE WEDNESDAY DrawDate on:29/11/23 | |
|---|---|---|---|
| DAY - THANGAM SERIES Dr No:215 | DAY - VAIRAM SERIES Dr No:74 | DAY - NALLANERAM SERIES Dr No:215 | DAY - MANI SERIES Dr No:74 |
| 1st Prize Rs.100000/- 251387 | 1st Prize Rs.50000/- 859902 | 1st Prize Rs.50000/- 968131 | 1st Prize Rs.50000/- 237522 |
| 2nd Prize Rs.7000/- 30004 | 2nd Prize Rs.7000/- 95656 | 2nd Prize Rs.7000/- 62211 | 2nd Prize Rs.7000/- 97127 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 08495 14564 25141 37967 66571 | 03581 16892 43238 55363 57956 | 01829 36577 44325 45425 46016 | 14252 19622 29060 58966 63647 |
| 77462 79507 85259 86173 93843 | 60129 61116 63355 69448 75203 | 59142 69241 86686 94666 98744 | 78059 83474 88969 95251 97571 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0348 1341 2249 5092 6466 7194 7659 | 0516 0773 1922 3338 5403 5974 6536 | 0551 0803 1159 6294 6646 7302 8021 | 0460 1030 1288 1882 3199 3986 5213 |
| 7779 8722 9633 | 8758 8875 9138 | 9231 9393 9659 | 6049 7049 8424 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 2107 2637 2699 3130 3598 4292 5750 | 0680 1671 4885 4996 6041 6615 7535 | 2501 3391 3573 3998 6022 6358 8210 | 1065 2238 2757 3118 4262 5208 5404 |
| 5921 7156 9356 | 8119 8147 9964 | 8478 9546 9683 | 7568 7978 8177 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0093 1101 2274 3917 5171 6795 8779 | 0027 1514 2940 4737 6709 8306 9560 | 0005 1041 2770 4495 5715 7659 9101 | 0002 1286 2647 4755 5943 7057 8940 |
| 0120 1120 2617 4109 5261 7137 8874 | 0092 1585 3107 4919 6930 8389 9611 | 0028 1047 2824 4762 6127 7703 9281 | 0151 1290 2870 4803 6038 7243 9011 |
| 0215 1230 2886 4127 5455 7332 8992 | 0359 1599 3439 5048 6947 8398 9648 | 0116 1056 3100 4769 6161 7733 9321 | 0156 1404 3087 5041 6162 7457 9260 |
| 0282 1231 2961 4224 5556 7396 9149 | 0364 1648 3630 5244 7035 8438 9703 | 0300 1095 3173 4993 6322 7759 9419 | 0445 1543 3268 5104 6190 7464 9267 |
| 0367 1255 3127 4247 5571 7474 9242 | 0384 1666 3638 5397 7070 8483 9720 | 0334 1284 3474 5087 6690 7820 9426 | 0537 1599 3282 5218 6215 7827 9492 |
| 0375 1322 3312 4302 5654 7591 9378 | 0407 1831 3748 5939 7102 8549 9753 | 0351 1584 3543 5104 6718 7824 9488 | 0590 1632 3318 5248 6232 7906 9521 |
| 0630 1342 3331 4309 5746 7652 9696 | 0453 1861 3883 6036 7120 8588 9787 | 0355 1909 3554 5126 6755 8119 9597 | 0597 1738 3324 5326 6369 7942 9570 |
| 0690 1485 3333 4361 5940 7660 9748 | 0491 1892 3958 6101 7157 8656 9901 | 0374 1944 3616 5363 6787 8136 9601 | 0728 1825 3356 5352 6402 7956 9616 |
| 0770 1570 3357 4417 6169 8050 9948 | 0755 1957 4188 6137 7368 8898 9905 | 0588 2016 3625 5411 6983 8232 9684 | 0747 1833 3458 5392 6468 8024 9821 |
| 0780 1695 3443 4491 6205 8099 9989 | 0781 2077 4228 6181 7508 8950 9926 | 0674 2176 3872 5416 7192 8307 9938 | 0905 2122 3498 5398 6533 8303 9846 |
| 0814 1698 3463 4594 6262 8146 | 0789 2114 4360 6199 7511 8983 | 0746 2435 3955 5441 7215 8398 | 0983 2403 3602 5563 6558 8334 |
| 0843 1863 3526 4693 6452 8262 | 1079 2228 4390 6271 7809 9059 | 0778 2437 4165 5448 7360 8406 | 0995 2439 3838 5597 6755 8391 |
| 0894 1865 3728 4872 6475 8390 | 1090 2411 4454 6336 7886 9154 | 0902 2536 4232 5458 7563 8408 | 1047 2442 4056 5603 6781 8511 |
| 0916 1946 3853 4991 6476 8585 | 1320 2647 4466 6469 7950 9165 | 0966 2625 4363 5557 7650 8550 | 1186 2576 4173 5697 6816 8890 |
| 0917 1954 3855 5073 6747 8639 | 1451 2904 4482 6598 8104 9342 | 1017 2731 4386 5576 7655 8871 | 1213 2597 4286 5863 7048 8933 |

| KUMARAN VISHNU STAR WEDNESDAY DrawDate on:29/11/23 | | SWARNALAXMI LION EMERALD WEDNESDAY DrawDate on:29/11/23 | |
|---|---|---|---|
| DAY - KUMARAN SERIES Dr No:215 | DAY - VISHNU SERIES Dr No:215 | SWARNALAXMI SERIES Dr No:215 | DAY - LION SERIES Dr No:74 |
| 1st Prize Rs.50000/- 748467 | 1st Prize Rs.50000/- 237376 | 1st Prize Rs.50000/- 449496 | 1st Prize Rs.50000/- 672808 |
| 2nd Prize Rs.7000/- 42238 | 2nd Prize Rs.7000/- 64869 | 2nd Prize Rs.7000/- 62678 | 2nd Prize Rs.7000/- 94493 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 12524 14718 41468 53475 60483 | 11985 21632 24071 27195 37443 | 16443 27487 38653 49890 51503 | 15456 26826 37968 48452 48910 |
| 64881 78792 84256 93222 98987 | 39021 51839 63007 66201 66794 | 51870 73451 84239 84797 95312 | 59203 59861 61799 72564 83864 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 2500 4446 4581 4703 5335 5625 5906 | 2278 4020 4290 5606 6162 7889 7992 | 0452 1317 1906 2201 2719 2889 5282 | 1848 2046 2061 2573 2593 3015 4915 |
| 6465 7222 7753 | 8070 8247 8257 | 6851 8156 9357 | 4977 7363 7731 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1527 3003 4560 5092 5929 6152 7712 | 0732 3360 3790 3939 5156 7179 7547 | 1358 1419 1549 3232 4837 5209 6097 | 0753 3860 4226 4752 5876 6204 6701 |
| 7824 9752 9800 | 7688 7899 8456 | 7851 8169 8888 | 6753 8118 8476 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0009 2150 3570 5653 7032 8220 9368 | 0004 1868 3287 4790 6708 8242 9215 | 0097 0977 2223 3398 5756 6795 8659 | 0132 1407 3076 4970 6051 7452 9278 |
| 0012 2179 3805 5700 7104 8333 9392 | 0080 1913 3423 5531 6789 8267 9245 | 0125 1081 2285 3570 5817 7006 8952 | 0141 1485 3081 5115 6064 7661 9326 |
| 0247 2234 3872 6163 7213 8454 9410 | 0302 1971 3429 5660 6908 8316 9317 | 0153 1185 2355 3638 5915 7214 9102 | 0225 1524 3617 5143 6119 7686 9412 |
| 0582 2312 3973 6189 7268 8557 9436 | 0439 2002 3573 5669 6963 8422 9325 | 0265 1207 2508 3672 5986 7236 9121 | 0352 1635 3868 5145 6124 7995 9426 |
| 0942 2509 4131 6190 7411 8570 9482 | 0452 2016 3633 5730 6969 8540 9466 | 0390 1396 2580 3709 5989 7354 9253 | 0556 1639 4027 5449 6166 7999 9461 |
| 0944 2541 4179 6243 7421 8629 9520 | 0574 2302 3806 5839 7067 8640 9623 | 0501 1489 2597 3804 6087 7608 9400 | 0658 1714 4068 5629 6239 8361 9532 |
| 1072 2556 4694 6331 7447 8668 9591 | 0702 2444 3830 5853 7187 8652 9751 | 0526 1547 2616 3920 6103 7616 9453 | 0747 1863 4166 5685 6272 8374 9546 |
| 1272 2666 4812 6501 7551 8739 9966 | 0840 2462 3875 5864 7436 8704 9769 | 0608 1626 2717 4220 6145 7965 9470 | 0942 1894 4254 5761 6505 8443 9627 |
| 1467 2698 4920 6587 7628 8799 9979 | 1174 2562 3935 5912 7528 8778 9908 | 0671 1704 2948 4243 6283 7982 9478 | 1060 1949 4431 5808 6517 8518 9685 |
| 1736 2823 4984 6627 7726 8872 9998 | 1209 2669 4050 6173 7869 8806 9984 | 0693 1777 3030 4265 6288 8067 9525 | 1133 2015 4529 5881 6546 8535 9700 |
| 1860 3130 5012 6649 7915 9070 | 1219 2688 4302 6272 8020 8867 | 0753 1887 3037 4484 6333 8095 | 1168 2116 4577 5887 6553 8718 |
| 1931 3250 5050 6677 7926 9123 | 1579 2773 4331 6333 8082 8966 | 0870 1954 3242 4698 6381 8126 | 1213 2326 4697 5917 6766 8739 |
| 1965 3284 5132 6720 7930 9149 | 1595 2808 4364 6361 8105 8985 | 0910 2018 3372 5028 6453 8161 | 1240 2453 4935 5931 6905 8842 |
| 1970 3334 5170 6722 7996 9194 | 1667 2975 4483 6393 8114 9128 | 0958 2020 3376 5193 6459 8227 | 1262 2602 4958 5981 7234 9018 |
| 2065 3399 5435 6846 8071 9367 | 1718 3034 4498 6517 8203 9207 | 0964 2035 3395 5594 6780 8602 | 1390 2730 4965 6032 7436 9238 |

# అంబాసిడర్‌గా పివి సింధు

≫ వేదికగా చేసుకోవాలన్నారు..ఇప్పుడే ఆడుదాం ఆంధ్రా వెబ్‌లో పేరు నమోదు చేసుకోవాలన్నారు. డిసెంబరు 13తో రిజిస్ట్రేషన్ గడువుముగుస్తున్నందున తొందరపడాలన్నారు.."ఆడుదాం ఆంధ్ర" పేరుతో రాష్ట్ర ప్రభుత్వం క్రికెట్, వాలీబాల్, బ్యాడ్మింటన్, కబడ్డీ, ఖో-ఖో అనే అయిదు క్రీడాంశాలకు ప్రాధాన్యతను ఇస్తూ పోటీలు నిర్వహిస్తుంది. గ్రామ, మండల, నియోజకవర్గం. జిల్లా, రాష్ట్రస్థాయిల్లో ఇవి ఉంటాయి, యోగా, టెన్నికాయిట్, మారథాన్ వంటి వాటిని కుడా స్పూర్తిదాయకంగా నిర్వహిస్తుంది. డిసెంబర్ 15 నుంచి ఫిబ్రవరి 3వ తేది వరకు మొత్తం 51రోజులపాటు 15,004 గ్రామ సచివాలయాల్లో 1,5లక్షల మ్యాచ్‌లు, 680 మండలాల్లో 1,42 లక్షల మ్యాచ్‌లు, 175నియోజకవర్గాల్లో 5,250, జిల్లా స్థాయిలో 26 చోట్ల 312, చివరిగా రాష్ట్ర స్థాయిలో 250, మొత్తంగా అన్ని స్థాయిల్లో 2.99లక్షల మ్యాచ్‌లు నిర్వహించనుంది. ఈ రోజు సోమవారం నుంచి ఆటలకు రిజిస్ట్రేషన్లు ప్రక్రియ ప్రారంభమవుతుంది. ఈ పోటీల ముగింపు విశాఖ పట్టణంలో జరుగుతుంది. 15 ఏళ్ళకుపైబడిన వారు సచివాలయాలతో పాటు, నిర్దేశిత నెంబరు, 1902 నంబరు ద్వారా పేరు నమోదు చేసుకోవచ్చు. ఆడుదాం ఆంధ్ర కార్యక్రమానికి తాజా ప్రభుత్వం రూ.12కోట్లు కేటాయించింది. టోర్నమెంట్‌లో విజేతలకు భారీ నగదు బహమతులుంటాయి. ఈ టోర్నమెంటులో పాల్గొనే ఆటగాళ్ళకు ఉచిత బేసిక్ స్పోర్ట్స్ కిట్‌లను అందిస్తున్నారు.

# అమలు చేశాం

≫ స్వామ్యాన్ని కల్పించారన్నారు. మంత్రివర్గంలో 72 శాతానికిపైగా అట్టడుగు వర్గాల ప్రజాప్రతినిధులున్నారన్నారు. రాష్ట్రంలో 32 లక్షలమంది పేదలకు ఇళ్ళ స్థలాలను ఇచ్చిన ఘనత సిఎం జగన్‌దన్నారు. రూ.12,800కోట్లు ఖర్చు చేసి పేదలకు ఇంటి స్థలాలు అందించారన్నానరు. ఊళ్ళకు ఊళ్ళు నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు. చంద్రబాబు తాను అధికారంలో ఉండగా పేదల కోసం ఒక్క సెంటు స్థలమైనా కొన్నాడా? అని ప్రశ్నించారు. పథకాలను ఓట్లుతో ముడిపెట్టడం చంద్రబాబుకి అలవాటన్నారు. ఈ రాష్ట్రంలో ప్రైవేటు విద్యను తీసుకుని వచ్చిందెవ్వరు చంద్రబాబు కాదా అన్నారు. పేదవారికి నాణ్యమైన విద్య అందకుండా అడ్డంకులు సృష్టించేదవ్వరని ప్రశ్నించారు. నాడు, నేడు ద్వారా పాఠశాలలు ఎంతో అభివృద్ది చెందాయన్నారు. ప్రజలకు ఏం చేసాడని చంద్రబాబు ఓటు వేయాలన్నారు. ప్రజలు న్యాయం చేసే నాయకుడు జగన్ అన్నారు. ఏ రాష్ట్ర చరిత్రలో లేని విదంగా రూ.2.30లక్షల కోట్లు పేదలకు నేరుగా అందించారన్నారు. ఎక్కడా అవినీతి లేకుండా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసారన్నారు. 3600కుపైగా ప్రొసీజర్లుతో ఆరోగ్యశ్రీని అమలు చేస్తూ, రూ.వేల కోట్లును వ్యయం చేస్తూ పేదలకు ఆరోగ్యశ్రీ సేవలు అందిస్తున్నారు. ఇప్పుడు ఎంత ప్రమాదకరమైన జబ్బు వచ్చినా జగనన్న నయం చేయిస్తాడన్న నమ్మకం ప్రజల్లో వచ్చిందన్నారు. మాజీ మంత్రి అనిల్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ సామాజిక సాధికార యాత్ర ఎందుకో రాష్ట్రమంతటా పర్యటించి తెలియజేస్తున్నామన్నారు. బిసిలను గుండెల్లో పెట్టుకుని చూస్తానని సిఎం జగన్ చెప్పారు. చెప్పిన మాట ప్రకారం ప్రతి పదవుల్లో 50శాతం బిసిలకు అవకాశం కల్పించారన్నాచరు. 40 ఏళ్లుగా టిడిపి నేతల గుండెల్లో బిసిలమైన మేము సున్నాలమే అన్నట్లు ఉండేదన్నారు. అయితే వారి దృష్టిలో సున్నాలమైన మమ్మల్ని సీఎం జగన్ నాయకులను, మం త్రులను చేసారన్నారు. మన తరాలు తలరాతలు మారాలని, ఆలోచన చేసిన వ్యక్తి సిఎం జగన్ అన్నారు. చంద్రబాబు గతంలో ఎంతమందికి కత్తెరులు, ఇస్త్రీ పెట్టెలు ఇచ్చాడు. ఓఓ పది వేల మందికి కత్తెరులు, ఇస్త్రీ పెట్టెలతో మసిపూసి మారెడు కాయచేసాడన్నారు. నేనే మీకు మంచి చేస్తేనే ఓటేయండని చెప్పే ధైర్యం జగనన్నకు తప్ప ఎవ్వరికైనా ఉందా? అన్నారు. ప్రజలను ముంచేందుకు మళ్లీ తండ్రీ కొడుకులు రెడీ అవుతున్నారు. చంద్రబాబు మత్స్యకారుడిని తోలు తీస్తానన్నాడు, సిఎం జగన్ అదే మత్స్యకారుడిని మంత్రిని చేసాడు. రాజ్యసభకు పంపించారన్నారు. రాష్ట్రంలో 9 పిషింగ్ హార్బర్లు ఏర్పాటు చేస్తున్నారన్నారు విశాఖలో బోట్లు తగలబెడితే కేవలం నాలుగు రోజుల్లో వారికి సాయం అందించిన వ్యక్తి సిఎం జగన్ అన్నారు. 2024 ఎన్నికల్లోను తిరిగి జగన్‌ను సిఎంగా గెలిపించుకుందా మన్నారు. కులం పేరుతో ఒకాయన పార్టీ పెట్టారు, చం ద్రబాబును సీఎం చేయడానికి పనిచేస్తానంటున్నాడు. కాపులు ఆలోచన చేయాలి. రాబోయే ఎన్నికలు బక్కవాడికి, బలిసినోడికి మధ్య యుద్దంమన్నారు. తండ్రిని అరెస్ట్ చేస్తే లోకేష్ ఢిల్లీ పారిపోయాడన్నారు. మచిలీపట్టణం నుంచి 2024 ఎన్నికల్లో పేర్ని కిట్టును మీరంతా ఆశీర్వదించాలన్నారు. స్వాతంత్రం వచ్చిన తరువాత నెల్లూరు నుంచి ఒక్క బిసి మంత్రి చేయలేదన్నారు. జగన్ మాత్రం తనకు అవకాశం కల్పించారన్నారు. ఎంఎల్‌ఏ హాఫీజ్‌ఖాన్ మాట్లాడుతూ మచిలీపట్టణంలో వైద్య కళాశాలను ఏర్పాటు చేసిన ఘనత సిఎం జగన్‌దన్నారు,. పేదల ఆకలి తీరుస్తున్న ఆత్మబంధువు జగన్ అన్నారు. మైనార్టీల సంక్షేమాన్ని అమలు చేస్తున్నారన్నారు. ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ మాట్లాడుతూ మచిలీ పట్టణం బిసి, ఎస్సీ, ఎస్టీ మైనార్టీ వర్గాలకు డిబిటి ద్వారా రూ.615కోట్లు అందాయన్నారు. ఎంపీ అయోధ్య రామిరెడ్డి మాట్లాడుతూ మంత్రి వర్గం బీసీ. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు చెందిన 17 మందికి సీఎం జగన్ అవకాశం కల్పించారన్నారు. 9మందిని జెడ్పీ చైర్మన్లును చేసారన్నారు. ఎమ్మెల్యేలు కైలే అనిల్‌కుమార్, ఎంఎల్‌సీ పోతుల సునీత, కృష్ణాజిల్లా జెడ్పీ చైర్‌పర్శన్ ఉప్పాల హారిక తదితర నాయకులు ఈ సభలో పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 30-11-2023, గురువారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, బహుళపక్షం
తదియ మ.2.25, ఆరుద్ర మ.3.01,
వ.మ.3.50-5.33, దు.ఉ.10.03-10.45,
2) మ.2.32-3.17, అనురాధ కార్తె
శుభసమయం ఉ.7.45-8.15
రాహుకాలం మ.1.30-3.00 వరకు

## వార్తాఫలం

**మేషం:** బ్యాంకింగ్ వ్యవహారాలపైన దృష్టిని సారిస్తారు. సంఘ కార్యక్రమాలలో పాల్గొంటారు.

**వృషభం:** నూతన కార్యక్రమాలను చేపట్టడానికి కావలసిన వనరులు సమకూరుతాయి. స్వల్ప ధనలాభం

**మిథునం:** క్రమశిక్షణకు అధిక ప్రాముఖ్యతనిస్తారు. స్వల్పధనలాభ సూచన. సభలలో పాల్గొంటారు.

**కర్కాటకం:** రాజకీయ, కళా పారిశ్రామిక రంగాలలోని వారికి అనుకూలం. ఋణాలు తీరుస్తారు.

**సింహం:** మీ అంచనాలకన్నా మీ ఇంటిలోని వారి ఊహే నిజమవుతుంది. సభలు, సన్మానాలు.

**కన్య:** నిజం చెప్పి చెడ్డవారవడం కన్నా.... అబద్ధం చెప్పి మంచివారు అనిపించుకోవడం ఉత్తమం.

**తుల:** వైఖరిలో స్వల్పమైన మార్పులు చోటు చేసుకుంటాయి. ప్రజాసంబంధాలు బాగుంటాయి.

**వృశ్చికం:** అరుదైన ఆహ్వానాలను అందుకుంటారు. ఆనందోత్సాహాలను కలిగి ఉంటారు. వాహన యోగం.

**ధనుస్సు:** సకుటుంబంగా బంధువర్గంతో మాటపట్టింపులు ఏర్పడతాయి. వస్తు కొనుగోలు.

**మకరం:** ఆర్థిక విషయాలలో ఒడిదుడుకులు తొలగుతాయి. పోటీపరీక్షలలో పాల్గొంటారు.

**కుంభం:** ఎదురుచూడని అవకాశాలు కలిసి వస్తాయి. వీటిని నేర్పుగా ఉపయోగించుకోండి.

**మీనం:** సెల్ఫ్‌డ్రైవింగ్ పట్ల అప్రమత్తత అవసరం. ఆర్థికపరిస్థితి సంతృప్తికరంగా ఉంటుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

సమీక్ష
గత వారంలోని పుస్తకాలపై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ fb.com/vaartha
PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
30-11-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 300, పేజీలు : 12 వెల : 6.50


చైనాలో శ్వాసకోశ ఇన్‌ఫెక్షన్ల కలకలం

పాక్ హైకోర్టులో నవాజ్ షరీఫ్‌కు ఊరట

9లో

# ప్రజారోగ్యంపై ప్రత్యేక కార్యాచరణ

## ప్రతి పారిశుధ్య కార్మికునికి తగిన భద్రత

### 100 మురుగు శుద్ధి యంత్రాలు ప్రారంభించిన ముఖ్యమంత్రి

### పరిశుభ్రత, స్వచ్ఛ వాతావరణానికి ప్రాధాన్యం: సిఎం జగన్

**విజయవాడ,నవంబరు29,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజారోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక కార్యచరణ అమలు చేస్తోందని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.పరిసరాల, పరిశుభ్రత,స్వచ్ఛమైన వాతావరణ ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అందులో భాగంగా ప్రతి పారిశుద్ధ్య కార్మికునికి చక్కటి భద్రతను,వారి శ్రమకు తగిన గుర్తింపును ఇస్తున్నామన్నారు.ఈ అంశాలను పరిగణనలోకి తీసుకుని పట్టణ,నగర ప్రాంతాల నుంచి క్రమంగా గ్రామీణ ప్రాంతాల వరకు సఫాయి కార్మికుల సంరక్షణను దృష్టిలో ఉంచుకుని పారిశుద్ధ్యరంగంలో మార్పులు తెచ్చామన్నారు.స్వచ్ఛత ఉద్యమి యోజన పథకం కింద స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్పోరేషన్ ద్వారా ఎంపిక చేయబడిన లబ్దిదారులకు 100 మురుగుశుద్ధి యంత్రాలతో కూడిన వాహనాలను బుధవారం సిఎం జగన్ తన క్యాంపు కార్యాలయ సమీపంలో అందజేసారు. వారందరికి భారీ మురుగుశుద్ధి(క్లీనింగ్‌యంత్రాలు)తో కూడిన వాహనాల అతిపెద్ద నకలు తాళంచెవి అందించారు. అనంతరం ఆ వాహనాలను పచ్చజెండానుఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొత్తంగా పరిసరాల పరిశుభ్రంగా ఉండాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని సఫాయికర్మచారీలకోసం రూపొందించామన్నారు. గ్రామీణ, పట్టణ, నగర ≫2

# పారిశ్రామిక వృద్ధికి ప్రాధాన్యం



బుధవారం విజయవాడలో పలు పరిశ్రమలను వర్చువల్‌గా ప్రారంభిస్తున్న సిఎం జగన్

### రూ. 1,072 కోట్లతో పరిశ్రమలకు వర్చువల్‌గా శంకుస్థాపన

### నాలుగున్నరేళ్లలో 130 భారీ, అతిభారీ పరిశ్రమల ఏర్పాటు

### పత్తికొండలో టమోటా ప్రాసెసింగ్ యూనిట్: సిఎం జగన్

**విజయవాడ,నవంబరు29,ప్రభాతవార్తప్రతినిధి:** పారిశ్రామికరంగాభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెడుతోందని, ఇండస్ట్రీయలిస్టులకు అవసరమైన సహాయ సహకారాలను అందిస్తామని ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు.వారికి అన్ని విధాలుగా కావాల్సిన సదుపాయాలు కల్పించే విషయంలో అధికారులు, ముఖ్యంగా జిల్లా కలెక్టర్లు బాధ్యతగా వ్యవహరించాలన్నారు. పరిశ్రమలు, సూక్ష్మ,చిన్న,మధ్యతరహా పరిశ్రమలతో పాటుగా, ఆహారశుద్ధి కేంద్రాలు భారీగా ఏర్పాటు చేస్తామన్నారు. పరిశ్రమల పెట్టుబడుదారులకు చిన్న ఫోన్‌కాల్ చేసినా అధికారులు అందుబాటులోకి వస్తారన్నారు.ఆ విధంగా రాష్ట్రం ఒక కార్యచరణతో ముందుకు వెళ్తుందన్నారు.

రూ.1,072 కోట్ల విలువైన పరిశ్రమలకు, ఫుడ్ ప్రాసెసింగ్ కేంద్రాలకు సిఎం జగన్ తాడేపల్లిలోని తన మజిలీకార్యాలయంనుంచి వర్చువల్‌గా 9 ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, భూమి పూజ ప్రారంబోత్సవాలు చేసారు.ఈ పరిశ్రమల ఏర్పాటుతో 21,079 మందికి ఉపాధి కలుగుతుందన్నారు. మనం రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామన్నారు. ఇందులో విద్యా,వైద్యం, వ్యవసాయంతో పాటు పరిశ్రమలకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నామన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో నైపుణ్యాభివృద్ధి రంగంలో విద్యార్థులను తీర్చిదిద్దుతున్నారు. విశాఖలో జరిగిన గ్లోబల్ ఇన్వెస్టర్ల సమ్మిట్‌లో 386 ఎంవోయూలు చేసుకున్నామన్నారు. రూ.13 లక్షల కోట్లు పెట్టుబడులు వచ్చేలా ప్రణాళికలు వేసుకున్నట్లు తెలిపారు.దీని వలన ఆరు లక్షల మందికి ఉద్యోగాల కల్పన దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. ఒప్పందాలు చేసుకున్న వాటిలో ఇప్పటికే 33 యూనిట్లు ఏర్పాటై ఉత్పత్తులు ప్రారంభించాయన్నారు. 94 ప్రాజెక్టులు జరుగుతున్నాయి. మరి కొన్ని ప్రారంభదశలో ఉన్నాయన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ విభాగంలో రూ.402 కోట్లతో నెల్లూరు జిల్లాలో ఎడిబుల్ ఆయిల్ రిఫైనరీ ప్లాంట్, విజయనగరంలో నువ్వుల ప్రాసెసింగ్ యూనిట్లును సిఎం జగన్ ప్రారం ≫2

# డ్వాక్రా మహిళలకు డ్రోన్లు

### దేశంలో మరో ఐదేళ్లు ఉచిత రేషన్

### కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు



**న్యూఢిల్లీ,నవంబరు 29 :** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. డ్వాక్రా మహిళలకు డ్రోన్లను ఇచ్చే పథకంతో పాటు.. ఉచిత రేషన్ పొడిగింపునకు కేబినెట్ ఆమోదం తెలిపింది. గ్రామీణ ప్రాంతాల్లో శాస్త్ర సాంకేతిక విజ్ఞాన ప్రయోజనాలను విస్తరించడమే లక్ష్యంగా కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. దేశవ్యాప్తంగా 15వేల మహిళ 'స్వయం సహాయక బృందాలకు డ్రోన్లను అందించాలని నిర్ణయించింది. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన మంగళవారం జరిగిన కేబినెట్ సమావేశం ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు కేంద్ర సమాచార, ప్రసారశాఖ మంత్రి అనురాగ్ ఠాకూర్ బుధవారం మీడియాకు వెల్లడించారు. 2024-25 ఆర్థిక సంవత్సరంతో మొదలుకొని 2025-26 వరకు డ్రోన్ల అందజేతను కొనసాగించనున్నట్లు అనురాగ్ ఠాకూర్ తెలిపారు. దీనికోసం రూ.1,261 కోట్లు కేటాయించనున్నట్లు వెల్లడించారు. ఈ డ్రోన్ల ద్వారా 'స్వయం సహాయక బృందాలు' గ్రామీణ ప్రాంతాల్లో రైతులకు అద్దె ప్రాతిపదికన వ్యవసాయ ఆధారిత సేవలు అందించాల్సి ఉంటుందని తెలిపారు. ఫలితంగా ఒక్కో బృందం ఏటా రూ.లక్ష వరకు ఆదాయం పొందే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. స్వయం సహాయక బృందాలకు డ్రోన్ టెక్నాలజీని అందించనున్నట్లు ఆగస్టు 15న ఎర్రకోటపై చేసిన ప్రసంగంలో మోడీ ప్రకటించిన విషయం తెలిసిందే.కోవిడ్ మహమ్మారితో నెలకొన్న సంక్షోభ పరిస్థితుల్లో పేద ప్రజల కోసం కేంద్ర ప్రభుత్వం మొదలు పెట్టిన ఉచిత రేషన్ పథకం మరికొన్నేళ్లు కొనసాగనుంది. జాతీయ ఆహార భద్రతా చట్టం పరిధిలోకి వచ్చే దాదాపు 80 కోట్ల మంది ప్రజలకు మరో ఐదేళ్లపాటు ఉచిత రేషన్ అందించాలని కేబినెట్ నిర్ణయించింది. ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ అన్నయోజన(పీఎంజీకేఏవై) పథకాన్ని 2024 జనవరి 1నుంచి మరో ఐదేళ్లు పొడిగిస్తున్నట్లు అనురాగ్ ఠాకూర్ వెల్లడించారు. ఈ ఏడాది డిసెంబరు 31తో ఈ పథకం ముగియనుండగా.. దీన్ని మరో ఐదేళ్లపాటు పొడిగిస్తామని ఇటీవల ఛత్తీస్‌గఢ్ ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడీ స్వయంగా ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే తాజాగా కేంద్ర కేబినెట్ దీనికి ఆమోదం తెలిపింది. కరోనా మహమ్మారి కారణంగా లాక్‌డౌన్ విధించడంతో అనేకమంది ఉపాధి కోల్పోవాల్సి వచ్చింది. దీంతో పేద, మధ్యతరగతి ప్రజలను ఆదుకోవడం కోసం కేంద్రం 2020 ఏప్రిల్‌లో ఈ పథకాన్ని తీసుకొచ్చింది. అప్పటి నుంచి దీన్ని పలుమార్లు పొడిగిస్తూ వస్తున్నారు. ఈ పథకం కింద దేశవ్యాప్తంగా 80 కోట్లమందికి నెలకు 5 కిలోల చొప్పున ప్రతినెలా ఉచిత రేషన్ అందిస్తోన్న విషయం తెలిసిందే.



## 'ఆడుదాం.. ఆంధ్ర'కు బ్రాండ్ అంబాసిడర్‌గా పివి సింధు

**విజయవాడ,నవంబరు29,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగానిర్వహిస్తున్న ఆడుదాం, ఆంధ్రా కార్యక్రమానికి అంతర్జాతీయస్థాయి షటిల్ టోర్నమెంట్‌లో అద్భుతాలు సృష్టించిన క్రీడాకారిణి, రాష్ట్ర గవర్నర్‌మెంట్ ఉద్యోగిని పివి సింధు బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరించనున్నారు. సిఎం జగన్ ఈ కార్యక్రమాన్ని దేశంలోనే అతిపెద్ద టోర్నమెంట్‌గా నిర్వహిస్తున్నట్లు ఇప్పటికే ప్రకటించారు. ఈ పోటీలకు రిజిస్ట్రేషన్లు ప్రారంభమయ్యాయి. తాజాగా ఈ కార్యక్రమానికి బ్రాండ్ అంబాసిడర్‌గా నియమితులయ్యారు.

ఈ సందర్భంగా ఆమె వీడియో సందేశం విడుదల చేసారు.అందులో ఆటలకు వయస్సుతో పరిమితం లేదన్నారు.పిల్లలకైనా,పెద్దలకైనా దేశంలో జరుగుతున్న పెద్ద క్రీడా టోర్నమెంట్ ≫2

## ఐఆర్ఆర్ కేసు:

## బాబు ముందస్తు బెయిలుపై హైకోర్టు విచారణ రేపటికి వాయిదా

**విజయవాడ,నవంబరు29,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని ప్రాంతంలో ఇన్నర్ రింగ్‌రోడ్డు(ఐఆర్ఆర్) కేసులో రాష్ట్ర శాసనసభలో విపక్షనేత చంద్రబాబు నాయుడు దాఖలు చేసిన ముందస్తు బయిల్ పిటిషన్‌పై హైకోర్టు బుధవారం విచారణ జరిపింది. ఐఆర్ఆర్‌లో మాస్టర్ ప్లాన్‌లో అవకతవకలు జరిగాయంటూ సిఐడి ఆరోపిస్తుంది.ఇందులో చంద్రబాబును నిందితునిగా చేర్చింది.ఈ కేసులో ముందస్తు బెయిల్‌ను కోరుతూ చంద్రబాబు హైకోర్టును ఆశ్రయించారు.ఆయన తరపున ఈ కేసులో చంద్రబాబు తరపున సీనియర్ న్యాయవాది నాగముత్తు వాదనలు వినిపించారు.సిఐడి న్యాయవాదులు పూర్తి వాదనలు విన్పించాల్సి ఉంది. డిసెంబర్ 1కి హైకోర్టు ఈ కేసులో తదుపరి విచారణను వాయిదా వేసింది.ఇక అసైన్డ్ భూముల వ్యవహారంలో మాజీ మంత్రి పి,నారాయణ దాఖలు చేసిన ముందస్తు బెయిల్,క్వాష్ పిటిసన్లపై విచారణను హైకోర్టు డిసెంబరు11కి విచారణను వాయిదా వేసింది.



**రుషికొండ తవ్వకాలపై విచారణ డిసెంబరు 27కి వాయిదా**

విశాఖపట్టణంలోని రుషికొండపైఅక్రమ తవ్వకాలు, భవన నిర్మాణాలు జరుగుతున్నాయంటూ దాఖలైన పిటిషన్‌పై బుధవారం హైకోర్టు విచారణ జరిపింది. డిసెంబరు మొదటి వారంలో ఈ అభియోగాలపై కేంద్ర పర్యావరణ, అటవీశాఖ పంపిన బృందం పరిశీలిస్తుందని కేంద్ర ప్రభుత్వం తరపు న్యాయ వాది కోర్టుకు తెలిపారు. దాంతో ≫2



బుధవారం మచిలీపట్టణంలో సామాజిక సాధికార బస్సు యాత్ర సభలో మాట్లాడుతున్న మంత్రి ధర్మాన, హాజరైన జనసందోహం

# ఇచ్చిన వాగ్దానాలన్నీ అమలు చేశాం

- బందరులో సామాజిక, సాధికార బస్సుయాత్ర సభలో మంత్రి ధర్మాన
- బస్సు యాత్రకు పోటెత్తిన జనం
- రాష్ట్రంలో 9 ఫిషింగ్ హార్బర్ల ఏర్పాటు: మాజీ మంత్రి అనిల్ కుమార్

**విజయవాడ,నవంబరు 29,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజలు,ఆకాంక్షలు ఆశలు నేరవేర్చాలన్నదే సిఎం జగన్ ఆకాంక్ష తపన అని రాష్ట్ర రెవెన్యూ శాఖా మంత్రి ధర్మాన ప్రసాదరావు వ్యాఖ్యానించారు. ప్రజలకు ఇచ్చిన మాట కోసం నిరంతరం తపించే వ్యక్తిత్వం ఆయనదన్నారు.రాష్ట్రంలో గతంలో ఎన్నికల వచ్చినప్పుడు తప్ప ప్రజల ఎదుటకు వచ్చి వాగ్దానాలు చేసే వారిని చూసామన్నారు.ఆ తరువాత వారంతా కన్పించకుండా పోయారన్నారు. చంద్రబాబు ఎన్ని వాగ్దానాలు చేసాడో,ఎన్నింటిని అమలు చేసాడో గమనిస్తే ఏమీ కన్పించవన్నారు. చం ద్రబాబు పేదలకు విద్యా,వైద్యం అందుబాటులో లేకుండా చేస్తే సిఎం జగన్ ఆ రంగాలను ప్రజలకు అందుబాటులోకి తీసుకుని వచ్చారన్నారు. జగన్ సిఎం అయ్యాకే ప్రభుత్వ బడులకు, ఆస్పత్రుల ప్రాధాన్యత పెరిగిందన్నారు. మచిలీపట్టణంలో పోర్టు, హార్బరు, వైద్యకళాశాల సీఎం జగన్ ఏర్పాటు చేసారన్నారు. సిఎం జగన్ గత ఎన్నికల్లో నవరత్నాలు సంక్షేమ పథకాలుతో సహా పలు వాగ్దానాలు అమలు చేసారన్నారు.జనంకు మంచి చేసాం కాబట్టి నేరుగా జనంలోకి వెళ్ళాలని ఆయన ఆదేశం ఆశయం అన్నారు.మచిలీపట్టణంలో సామాజిక, సాధికారిక బస్సు యాత్ర బుధవారం జరిగింది.

నగరంలో అనుహ్యంగా ఈ కార్యక్రమానికి భారీగా జనం తరలివచ్చారు.వీధులన్ని జనంతో కిక్కిరిసిన పరిస్థితి.భారీగా తరలివచ్చిన జనం జై జగన్ అంటూ నినాదాలతో హోరెత్తించారు.ఈ సందర్భంగా నగరపాలక సంస్థ సమీపంలో ఎంఎల్ఏ పేర్నినాని అధ్యక్షతన నిర్వహించిన గతంలో అధికారంలో ఉన్న నాయకుల కంటే భిన్నమైనది సీఎం జగన్ పరిపాలన్నారు.ఈ దేశంలో రాజ్యాధికారంలో అవకాశాలు కల్పించాలనే ఉద్యమాలు అట్టడుగు వర్గాలు చేసాయన్నారు.సీఎం జగన్ మాత్రం స్వచ్ఛంధంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, మహిళలకు అధికారంలో భాగ ≫2

# ఓట్ల తొలగింపుపై ఇసికి టిడిపి ఫిర్యాదు



బుధవారం రాష్ట్ర ఎన్నికల కమిషన్‌ను కలిసిన అనంతరం మీడియాతో మాట్లాడుతున్న అచ్చెన్నాయుడు

**అమరావతి, నవంబరు 29, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో వైఎస్సార్సీ ప్రభుత్వం కుట్రపూరితంగా, పథకం ప్రకారం తొలగిస్తున్న అర్హుల ఓట్లు, నకిలీ ఓట్ల నమోదు జరుగుతోందని, ఈ మేరకు చర్చలు తీసుకోవాలని రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు.. ఓటర్ల జాబితా అక్రమాలపై టిడిపి ఇచ్చిన ఫిర్యాదులపై రాష్ట్ర ఎన్నికల సంఘం చర్యలు తీసుకోకుంటే, త్వరలో ఎపికి రానున్న కేంద్ర ఎన్నికల బృందానికి షిర్యాదు చేస్తామని ఆయన తెలిపారు.. ఈమేరకు బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు.. వైఎస్సార్సీ పథకం ప్రకారం కుట్రపూరితంగా తొలగిస్తున్న అర్హుల ఓట్లు, నకిలీ ఓటర్ల నమోదుపై చర్యలు తీసుకోవాలన్నారు. అధికార పార్టీ ఆదేశాలే పరమావధిగా ఎన్నికల నింబంధలను తుంగలో తొక్కి ఓటర్ల జాబితా అక్రమాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకుంటామని ఎన్నికమిషనర్ చెప్పారని అచ్చెన్నాయుడు తెలిపారు. ప్రతి అధికారి బిఎల్ఓ, జిల్లా కలెక్టర్ సహాఎవరిని వదలకుండా అందరికీ మెమోలు ఇస్తామని కమీషనర్ స్పష్టమైన హామీనిచ్చారన్నారు. రాష్ట్రంలో ఎపుడు ఎన్నికలుజరిగినా జగన్‌రెడ్డి, ఆయన పార్టీ చిత్తుచిత్తుగా ఓడిపోవటం ఖాయమని వారికి అర్థమైందన్నారు.

అందుకే బరితెగించి మరీ రాష్ట్రవ్యాప్తంగా టిడిపి సానుభూతిపరుల ఓట్లతోపాటు, అర్హుల ఓటర్లను కూడ తొలగిస్తున్నారని దుయ్యబట్టారు. ప్రభుత్వ కుట్రలను కొందరు అధికారులు వత్తాసు పలుకుతున్నారని అన్నారు. 9 జిల్లాల కలెక్టర్లు అయితే వైకాపా కార్యకర్తలకంటే దారుణంగా పనిచేస్తూ పాలకుల కుట్రలు, కుయుక్తులకు సహకరిస్తున్నారని అచ్చెన్నాయుడు ధ్వజమెత్తారు. వారందరూ తప్పకుండా శిక్షింపబడతారని హెచ్చరిస్తున్నామని అన్నారు. శ్రీకాకుళం, కోనసీమ, గుంటూరు, బాపట, నెల్లూరు,. అనంతపురం, అన్నమయ్య, తిరుపతి జిల్లాల కలెక్టర్లు పూర్తిగా సరెండర్ అయ్యారనాననరు. వారి పనితీరుపై జరుగుతున్న పరిణామాలపై రాష్ట్ర ఎన్నికల ≫2

# పార్లమెంటుతోనే రాష్ట్రానికీ ఎన్నికలు

### బిసిలకు అధికారంలో కీలకస్థానం : సజ్జల



**విజయవాడ,నవంబరు29,ప్రభాతవార్తప్రతినిధి:** బిసిలకు అన్ని రంగాల్లోను,కీలకంగా అధికారంలో ప్రాధాన్యతను సీఎం జగన్ ఇచ్చారని ఏపీ ప్రభుత్వ సలహదారులు సజ్జల రామకృష్ణారెడ్డి వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో ఈ ఏడాది శాసనసభ ఎన్నికలు జరగవన్నారు.వచ్చే ఏడాది నిర్దేశిత షేడ్యూల్‌ను అనుసరించి పార్లమెంటు ఎన్నికలతో పాటు జరుగుతాయన్నారు.పార్లమెంట్ ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయో తెలియదన్నారు.విజయవాడ ఐలాపురంలో బిసి ఐక్యతా సమగ్రాభివృద్ధి కోసం సమావేశం జరిగింది. మంత్రి మెరుగు నాగార్జున, ఎమ్మెల్సీ అప్పిరెడ్డి, బిసి సంఘాల నేతలు హాజరయిన ఈ సమావేశంలో సజ్జల మాట్లాడుతూ తమ ప్రభుత్వం ప్రజల విశ్వా ≫2

# తెలంగాణలో నేడే పోలింగ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,నవంబరు 29:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు కీలక ఘట్టానికి చేరుకున్నాయి. గురువారం పోలింగ్ జరగనున్న నేపథ్యంలో ఎన్నికల అధికారులు ఏర్పాట్లలో నిమగ్నం అయ్యారు. దీంతో హైదరాబాద్‌తో పాటు అన్ని జిల్లాలో పోలింగ్ సామాగ్రి పంపిణీ బుధవారం ఉదయం నుంచే ప్రారంభమైంది. రాష్ట్ర వ్యాప్తంగా సిబ్బంది డిఆర్సీ కేంద్రాలను చేరుకోగా, వారికి అధికారులు ఈవీఎంలు,ఇతర సామాగ్రిని అందజేశారు. సామాగ్రిని తీసుకుని సాయంత్రంలోగా సిబ్బంది తమ తమ పోలింగ్ కేంద్రాలను చేరుకున్నారు. గురువారం ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రక్రియ ప్రారంభమవుతుంది. రాష్ట్ర సరిహద్దులో ఉన్న మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలుగా ఉన్న 13 నియోజకవర్గాలలైన సమస్యాత్మక ప్రాంతాల్లో ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభమవుతున్నప్పటికీ సాయంత్రం 4 గంటలకే పోలింగ్ ముగియనుంది. సిర్పూర్, చెన్నూర్, బెల్లంపల్లి, మంచిర్యాల, అసిఫాబాద్, మంథని, భూపాలపల్లి, ములుగు, పినపాక, ఇల్లందు, కొత్తగూడెం,అశ్వరావుపేట,భద్రాచలం నియోజకవర్గాలు ఈ జాబితాలో ఉన్నాయి. మిగతా 106 నియోజకవర్గాల్లో సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ కొనసాగుతుంది. పోలింగ్ ప్రారంభానికి 90 నిమిషాలు ముందు అంటే ఉదయం 5 గంటలా 30 నిమిషాలకు మాక్ పోలింగ్ చేపట్టాల్సి ఉంటుంది. ఇందుకోసం రాష్ట్ర వ్యాప్తంగా 35,655 పోలింగ్ కేంద్రాలను ఈసీ ఏర్పాటు చేసింది. 27,094 పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్‌కు ఏర్పాటు కొనసాగుతున్నాయి. ఎన్నికల పరిశీలన కోసం 22వేల మంది మైక్రో అబ్జర్వర్లు,స్క్వాడ్లను ఎన్నికల కమిషన్ నియమించుకుంది. దీంతో ఈ ఎన్నికల్లో దాదాపు 1.85 లక్షల మంది సిబ్బంది విధుల్లో పాల్గొనున్నట్లు సమాచారం. అసెంబ్లీ ఎన్నికల్లో మొత్తం 2290 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. ఇందులో 2068 మంది పురుషులు, 221 మంది మహిళలు కాగా ఒకరు ట్రాన్స్ జెండర్ ఉన్నారు. బిఆర్ఎస్ మొత్తం 119 స్థానాల్లో పోటీ ఉండగా... కాంగ్రెస్ అభ్యర్థులు 118 చోట్ల బరిలో ఉన్నారు. బిజెపి అభ్యర్థులు 111 స్థానాల్లో పోటీలో నిలవగా.. మిత్రపక్షం జనసేన 8 స్థానాల్లో పోటీ చేస్తోంది.

న్యాయాన్ని, సుఖసంతోషాల్ని, మనిషిలోని దైవత్వాన్ని అన్నింటినీ యుద్ధం నాశనం చేస్తుంది.

- ఛార్లెస్ సయ్‌సర్

# ఎట్టకేలకు కార్మికులంతా క్షేమం

దేశ ప్రజలందరి ఆకాంక్ష,ఆశలు, ప్రార్థనలు, వీటితోపాటు దృఢసంకల్పంతో చేపట్టిన సహాయ కార్యక్రమాలు ఎట్టకేలకు ఫలించాయి. పదిహేడు రోజులుగా సొరంగంలో ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బిక్కుబిక్కుమంటూ గడిపిన నలభైఒక్క మంది కార్మికులు భద్రంగా బయటకువచ్చారు. ఏ రోజుకు ఆరోజు ఎప్పటికప్పుడు బయటకు వస్తారని ఆశాభావం వ్యక్తమవుతున్నా గత పదిహేడు రోజులుగా లక్ష్యాన్ని సాధించలేకపోవడంతో అందరిలోనూ ఆందోళనలు మొదలయ్యాయి. అవాంతరాల మీద అవాంతరాలు తోసుకువస్తుండడంతో ఒకదశలో భారీ యంత్రాలు,సాంకేతిక నిపుణుల వ్యూహాలు, ప్రయత్నాలు ఫలించకపోవడంతో అనుమానాలు వ్యక్తమయ్యాయి. దీనికితోడు అంతర్జాతీయ నిపుణులు క్రిస్మస్ పండుగ వరకు కార్మికులను బయటకు తీసుకువచ్చే అవకాశాలు కన్పించడం లేదని చెప్పడంతో అందరిలోనూ నైరాశ్యం, ఆందోళనలు నెలకొన్నాయి. ఈదశలో రంగంలోకి దిగిన నిపుణులైన కూలీలు, పెద్ద సాంకేతిక పరికరాలు ఏమీ లేకుండానే చిన్నచిన్న పనిముట్లతో విజయవంతంగా పూర్తి చేయడం అందరిని ఆనందోత్సవాలలో ముంచడమేకాదు ఆశ్చర్యానికి గురి చేసింది. ప్రపంచంలోనే గుర్తింపు పొందిన నిపుణులు, సాంకేతిక పరికరాలు చేయలేని ఈ పనిని కార్మికులు చేతులతో చిన్న చిన్న పనిముట్లతో పూర్తిచేశారు. ఉత్తరాఖండ్ చార్‌ధామ్ రహదారి నిర్మాణం పనిలో భాగంగా సిల్ క్యారా వద్ద ఒక సొరంగం తవ్వే పనిలో నిమగ్నమై ఉన్న నలభైఒక్క మంది కార్మికులు ఈ నెల 12న దీపావళి పండుగ రోజే అందులో చిక్కుకుపోయారు. ఈ సంఘటన యావత్ దేశాన్ని కదిలించిందనే చెప్పొచ్చు. ఆ కార్మికులను ఆదుకునేందుకు భారీ యంత్రాలతో విదేశీ నిపుణుల పర్యవేక్షణలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విభాగాలు రాత్రనకుండా, పగలనకుండా అవిశ్రాంతంగా పనిచేసినా ఫలితం కన్పించకుండా పోయింది. ముఖ్యంగా సొరంగానికి ఒకపక్క పని పూర్తికాకపోవడం, రెండోవైపు నుంచి రావాలంటే అరవై మీటర్ల పొడవున శిథిలాలు అడ్డంగా పడిపోవడంతో పరిస్థితి క్లిష్టంగా మారింది. దీనిని అధిగమించి లోపలికి వెళ్లేందుకు నిపుణులు చేస్తున్న ప్రయత్నాలు ఎంతకూ ఫలించలేదు. అడ్డంకుల మీద అడ్డంకులు ఏర్పడడంతో వారిని బయటకు తీసుకురావడం పెనుసవాల్‌గా మారింది. ఎన్‌డిఆర్ఎఫ్, బిఆర్ఓ, సైన్యంలోని ఇంజినీరింగ్ విభాగం జాతీయ రహదారుల మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ వంటివి ఎన్నో రంగంలోకి దిగి రకరకాల ప్రయత్నాలు, పరిశీలనలు జరిపారు. భూమికి సమాంతరంగా సొరంగంలో గొట్టపు మార్గం ఏర్పరచాలని నిర్ణయించి యుద్ధప్రాతిపదికపై పనులు చేపట్టారు. దాదాపు 45 మీటర్లకుపైగా ఈ సొరంగ మార్గాన్ని పూర్తి చేసి మరో నాలుగైదు రోజుల్లో కార్మికులు ఉన్న ప్రదేశానికి మార్గం ఏర్పడుతుందనే అనుకుంటున్న దశలో మరో అడ్డంకి ఏర్పడింది. పన్నెండు మీటర్ల మేర ఇంకా తవ్వాల్సి ఉండగా పెద్దపెద్ద డ్రిల్లింగ్ యంత్రాలు కూడా ముందుకు వెళ్లలేని పరిస్థితి ఏర్పడింది. చివరకు సకల అవస్థలు పడి సాంకేతిక పరికరాల విభాగాలను తొలగించినా ఎదురుగా ఉన్న అడ్డంకిని అధిగమించే మార్గాలు కన్పించక మరో నెల రోజులు పడుతుందని అంచనా వేశారు. అన్ని రోజుల పాటు లోపల ఉన్న కార్మికులు మనోధైర్యం కోల్పోకుండా ఆరోగ్యపరిస్థితులు దిగజారకుండా ఎలా ఉండగలుగుతారు అనే ప్రశ్నలు ఉదయించాయి. ఈ దశలో సన్నని మార్గం ద్వారా బొగ్గును బయటకు తీసుకువచ్చే నైపుణ్యం ఉన్న కార్మికులు రంగంలోకి దిగడంతో పరిస్థితి ఆశాజనకంగా మారింది. చిక్కుకుపోయిన కూలీలను బయటకు తెచ్చే గొట్టపుమార్గం నిర్మాణానికి అడ్డంగా ఉన్న వాటిని తొలగించేందుకు కొన్ని చిన్నచిన్న పనిముట్లతో అత్యంత నైపుణ్యంతో ప్రారంభించారు. సోమవారం ఉదయం ప్రారంభమైన ఈ తవ్వక కార్యక్రమం మంగళవారం సాయంత్రం ఏడు గంటలకు పూర్తయింది. అయితే ఎలుకలుగా కలుగును తవ్వే ర్యాట్–హోల్ మైనింగ్ విధానం చట్టవిరుద్ధమే. కానీ అదే ప్రక్రియ నలభైఒక్క మంది కార్మికుల ప్రాణాలు కాపాడిందని నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ ఆథారిటీ సభ్యుడు లెఫ్టినెంట్ జర్నల్ (రిటైర్డ్) ఒకరు మంగళవారం వెల్లడించారు. ఈ సొరంగంలో ర్యాట్‌హోల్ మైనింగ్ నిపుణులు పన్నెండు మీటర్ల శిథిలాలను కేవలం ముప్పైఆరు గంటలవ్యవధిలో తవ్వేశారు. వారి కృషివల్లనే కార్మికులు త్వరగా బయటకు వచ్చారు. బొగ్గుగనుల్లో మూడు నుంచి నాలుగుఅడుగుల ఎత్తైన సొరంగాలను అడ్డంగా తవ్వడానికి ర్యాట్‌హోల్ మైనింగ్ టెక్నాలజీ సాధారణంగా వాడుతుంటారు. కేవలం ఒక్కమనిషి పట్టేంత వీలుగా ఈ సొరంగాలు ఉంటాయి. మేఘాలయ బొగ్గుగనుల్లో ఈ సాంకేతికతను ఉపయోగించడాన్ని 2014లో జాతీయ హరిత ట్రిబ్యునల్ నిషేధించింది. దేశవ్యాప్తంగా బొగ్గుగనుల్లో అప్పటి నుంచి ఈ నిషేధం అమలు అవుతూనే ఉన్నది. కానీ ఇప్పుడు ఆ నిషేధించిన విధానమే సొరంగంలో చిక్కుకున్న కార్మికులకు ప్రాణదానం చేసిందనే చెప్పొచ్చు. ఏదిఏమైనాఅత్యంత, ఆధునిక సాంకేతికపరికరాలు, నిపుణులు చేయలేని పనిని కేవలం ర్యాట్‌హోల్ మైనింగ్ సిబ్బంది పూర్తి చేశారు. మొత్తం మీదతవ్వుకుంటూ లోపలికి వెళ్లిన ఈ ర్యాట్–హోల్ సిబ్బందినిచూసి లోపల చిక్కుకుపోయిన కార్మికులు చూసి ఆనందోత్సవంలో మునిగిపోయారు. దేశంలో ఎన్నో బొగ్గు గనుల్లోనూ, సొరంగమార్గాల్లో ఇలాంటి ప్రమాదాలు తరచుగా జరుగుతూనే ఉన్నాయి. నివారించేందుకు చర్యలు తీసుకుంటున్నా కొన్ని ప్రాంతాల్లో తప్పడంలేదు. అయితే సొరంగంలో చిక్కుకుపోయిన కార్మికుల ప్రాణాలు కాపాడేందుకు మరింత సాంకేతికపరమైన, పటిష్టమైన విధానాన్ని రూపొందించాల్సిన అవసరం ఉంది.

దేశం కోసం తమ జీవితాలను అర్పించగల, సర్వత్యాగాలు చేయగల, సర్వసన్నద్ధులైన యువకులు నేడు కావాలి.



స్వామి వివేకానంద

చాలా మంది యువకులు యుద్ధం గురించి చాలా గొప్పగా ఆలోచిస్తారు కాని, నిజానికి అదొక నరకం.



జనరల్ విలియం షెర్మన్

# ఎన్నికల్లో గెలిచేది ఓటర్లా! నాయకులా?

**రాజకీయ పార్టీలు ఎన్ని ఎత్తుగడలు వేసినప్పటికీ ప్రజాస్వామ్యవ్యవస్థలో మెజారిటీ ఓటర్ల నిర్ణయమే శిరోధార్యం. చైతన్యవంతులైన ఓటర్లే ప్రజాస్వామ్యానికి ఆయువుపట్టు. భారత రాజ్యాంగం ద్వారా వర్గ, లింగ, విభేదాలు లేకుండా దేశంలోని పౌరులందరికీ ప్రాథమిక హక్కుల లో భాగంగా సంక్రమించిన ఓటు హక్కును తమ పూర్తి విచక్షణను ఉపయోగిస్తూ రాజకీయపార్టీలు స్వార్థపూరిత స్వప్రయోజనాల కోసంవెదజల్లే ప్రలోభాలకు ఏమాత్రం లొంగకుండా నిర్భీతితో విని యోగించుకుని దేశంలో ప్రజాస్వామ్యం పరిఢవిల్లేలా తమ బాధ్య తను నిర్వర్తించాలి. పరిణతి లేనిఓటరు ఐదుసెకన్లలో చేసేపొరపా టు ఐదేళ్లపాటుగా మారుతుందన్న విషయాన్ని దృష్టిలో పెట్టుకుని పూర్తివిజ్ఞతను ప్రదర్శించి ప్రజాస్వామ్యస్ఫూర్తికి పట్టంకట్టాలి.**



యేచన్ చంద్రశేఖర్

తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి, రాష్ట్ర శాసనసభ ఎన్నికలకు సంబంధించి నవంబర్ 3, 2023 గెజిట్ నోటిఫికేషన్ విడుదలచేయడంతో ప్రారంభమైన నామినేషన్ల పర్వం చివరి తేదీయైన 10 నవంబర్ 2023 వరకు కొనసాగింది. నామినేషన్ల ఉపసంహరణ తేదీ నాటికి 4,798 మంది అభ్యర్థులు, 5176నామినేషన్లు దాఖలు చేయగా అందులో 606నామినేషన్లు తిరస్కరించబడి మొత్తం 119 నియోజకవర్గాలకు గాను 2,898 నామినేషన్లు ఆమోదించబడ్డాయి. అందులో 608 నామినేషన్ల ఉపసంహరణ అనంతరం 2290 అభ్యర్థులు బరిలో మిగలగా ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించడం కోసం 36,655 పోలింగ్ స్టేషన్లలో 59,779 బాలెట్ యూనిట్లతో ఎన్నికల సంఘం సమాయత్తమవుతోంది. కాగా ఈసారి శాసన సభ ఎన్నికలలో 1,58,71,493 పురుషులు, 1,58,43,339 స్త్రీలు, 2,557 ట్రాన్స్‌జెండర్స్ తమ ఓటుహక్కును వినియోగించుకుని 2,290 అభ్యర్థుల భవితవ్యాన్ని తేల్చనున్నారు. నవంబర్ 30వ తేదీన పోలింగ్, డిసెంబర్ 3వ తేదీన ఓట్లలెక్కింపు జరుగుతుంది. రాష్ట్రంలోని మొత్తం 119 నియోజకవర్గాలకు గాను 18 నియోజకవర్గాలు ఎస్సీలకు, 9 నియోజకవర్గాలు ఎస్టీలకు కేటాయించబడినవి. రాష్ట్రంలో అధికారంలో ఉన్న భారతరాష్ట్ర సమితి మొత్తం 119 నియోజకవర్గాల్లో తన అభ్యర్థులను బరిలోనిలపగా, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ప్రస్తుతం ప్రాతినిధ్యం వహిస్తున్న గజ్వేల్‌తోపాటు కామారెడ్డి నియోజకవర్గం నుండి తన అదృష్టాన్ని పరీక్షించుకుని విజయబావుటా ఎగరేసి 'హ్యాట్రిక్' సాధించి ముచ్చటగా మూడోసారి ముఖ్యమంత్రి పీఠం అధిరోహించాలని ఉవ్విళ్లూరుతున్నారు. ఇదిలావుండగా జాతీయపార్టీలైన ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ (ఒక కమ్యూనిస్ట్‌పార్టీ ఆఫ్ ఇండియా అభ్యర్థితోసహా) భారతీయ జనతా పార్టీ (8 మంది జనసేన అభ్యర్థులతోసహా) మొత్తం 119 నియోజకవర్గాల్లో తమ అభ్యర్థులను నిలపగా స్వర్గీయ కాన్షీరాం ద్వారా స్థాపితమైన మరో జాతీయ పార్టీ బహుజన సమాజ్ పార్టీ 106మంది అభ్యర్థులను, కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా 19 మంది అభ్యర్థులను హైదరాబాద్ పాతబస్తీలో పట్టున్న ఆల్‌ఇండియా మజ్లిస్ ఇత్తెహాదుల్ ముస్లిమీన్ 9 మంది అభ్యర్థులను బరిలో నిలిపాయి. అన్ని రాజకీయ పార్టీలు కూడా ఒకరిపై ఒకరు పైచేయి సాధించేలా ఎప్పటికప్పుడు ఎత్తుగడలను రచిస్తూ ఎన్నికల ప్రచారంతో హోరెత్తిస్తున్నారు. మరోవైపు ఓటర్లను ప్రభావితం చేసేందుకు అభ్యర్థులు భారీగా నగదు, మద్యపానం, ఇతర వస్తువుల రూపేణా ప్రయత్నించారు. కాగా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన దాడులలో ఎన్నికల సంఘం రూ. 659.20 కోట్ల విలువగల నగదు, ఇతర వస్తువులను జప్తు చేసింది. 2023 శాసనసభ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ పథకాల్ని ప్రకటించింది. కాగా బిజెపి 'సబ్ కా సాత్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్' నినాదంతో పాటు దశాబ్దాల పోరాట ఫలితంగా స్వరాష్ట్రం ఏర్పడిన తర్వాత ఒక దళితుడిని తెలంగాణ తొలి ముఖ్యమంత్రిని చేస్తామని వాగ్దానం చేసి వంచించిన బిఆర్ఎస్ ఐదు దశాబ్దాలపాటు అధికారంలో కొనసాగి ఒక పర్యాయం కూడా బిసి వ్యక్తిని పూర్తికాలం పాటు ముఖ్యమంత్రిగా కొనసాగనివ్వని కాంగ్రెస్ పార్టీలకు ధీటుగా ఎన్నికలకు ముందే, తాము అధికారంలోకి వస్తే బిసి వ్యక్తిని ముఖ్యమంత్రిని చేస్తామని ప్రకటించడంతోపాటు ఎంతోకాలంగా అపరిష్కృతంగా ఉన్న ఎస్సీ వర్గీకరణకు తమ ప్రభుత్వం సానుకూలమని అందుకు తగు నిర్ణయం తీసుకుంటామని స్వాక్షాత్తూ ప్రధానమంత్రి ద్వారా ప్రకటింపచేసింది. మరోవైపు అధికారంలో ఉన్న బిఆర్ఎస్‌ప్రభుత్వం మాత్రం ఈ రెండు జాతీయ పార్టీలు ఒకే నాణేనికి ఉండే బొమ్మ, బొరుసు లాంటివని, వీటిని నమ్ముకుంటే మిగిలేది శుష్కప్రియత్వాలు శూన్య హస్తాలేనని ఎద్దేవా చేస్తోంది. అన్ని రాజకీయ పార్టీలు విజయం తమదంటే తమదని భుజాలు చరుచుకుంటూ హేమాహేమీ




నాయకులతో సుడిగాలి ప్రచారం నిర్వహించారు. 2018 ఎన్నికలలో ఆదిలాబాద్ జిల్లాలో అత్యధికంగా 76.50 శాతం ఓటింగ్ నమోదుకాగా హైదరాబాద్‌లో అత్యల్పంగా 50 శాతం మాత్రమే ఓటింగ్ నమోదయింది. నియోజకవర్గం పరంగా వరంగల్ జిల్లాలోని నర్సంపేట్‌లో 84 శాతం ఓటింగ్ నమోదు కాగా హైదరాబాద్‌లోని యాఖత్‌పుర నియోజకవర్గంలో కేవలం 45 శాతం ఓటింగ్ నమోదయింది. ప్రత్యేకించి గ్రేటర్ హైదరాబాద్‌లోని 24 అర్బన్ స్థానాల్లో చాలావరకు గత మూడు అసెంబ్లీ ఎన్నికల్లో కేవలం 40 నుండి 55 శాతం ఓటింగ్ మాత్రమే నమోదైంది. తక్కువ పోలింగ్ శాతానికి ప్రధానంగా పట్టణ ప్రాంత విద్యాధికుల నిర్లిప్తతే కారణం. కార్పొరేట్, ఐటి, ఇతర రంగాలలో పనిచేసేలా చాలా మంది ఉద్యోగస్తులు పోలింగ్ రోజును కేవలం ఒక సెలవు దినంగాపరిగణించి సరదాగా సమయం గడిపేందుకు మొగ్గుచూపుతారు తప్ప బాధ్యతాయుతమైన పౌరులుగా భారత రాజ్యాంగం ద్వారా తమకు సంక్రమించిన ఓటు హక్కును వినియోగించుకుని తమ బాధ్యతను నిర్వర్తించడంలో అలసత్వం ప్రదర్శిస్తారు. కొందరు చదువుకున్న వారు వ్యవస్థలోని లోపాలను ఎత్తిచూపుతూ ప్రభుత్వాలను నిందిస్తూ కాలం వెళ్లబుచ్చారుతప్ప వ్యవస్థ బాగు కోసం తమలాంటి వారి సహకారం అవసరమన్న విషయాన్ని గుర్తించకపోవడం విడ్డూరం. విద్యావంతులు, సమాజాన్ని ప్రభావితం చేయగలిగే వ్యక్తులు ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చి వ్యవస్థ ప్రక్షాళనకు నడుంబిగిస్తే పరిస్థితి తప్పకుండా ఆశాజనకంగా మారుతుంది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని పరిగణనలోకి తీసుకోకుండా ఏ మాత్రం దూరదృష్టి లేకుండా కేవలం అధికార పగ్గాలు చేజిక్కించుకోవడమే లక్ష్యంగా కొందరు రాజకీయ నాయకులు తమకు తోచినవిధంగా వాగ్దానాలు గుప్పిస్తూ ఉచితాలు ప్రకటించడాన్ని దేశ,రాష్ట్ర అభివృద్ధిని కాంక్షించే ప్రతి పౌరుడే నిర్ద్వందంగా ఖండించాలి. సామాజికంగా వంచనకు గురైన అట్టడుగు వర్గాలను, అర్హులైన పేదలను వివిధ సంక్షేమ పథకాల ద్వారా ఆదుకోవడం ప్రభుత్వ బాధ్యత. అయితే అట్టి పథకాలు లబ్ధిదారులను స్వావలంబన దిశగా పయనింపచేసి, వారిలో ఆత్మవిశ్వాసం పాదుకొల్పి, దేశ, రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములను చేసేలా, ఉండేలా తప్ప తరతరాలు సోమరిపోతులుగానో లేదా జీవితాంతం పరాన్నజీవులుగానో మిగిలిపోయేలా చేయకూడదు. కాంగ్రెస్ చెప్పిన హామీలు అమలు కావాలంటే యేటా యాభై లక్షల కోట్ల బడ్జెట్ కావాలని, ఇప్పుడున్న తెలంగాణ బడ్జెట్ కేవలం మూడు లక్షల కోట్లేనని, ఆ పార్టీ ప్రకటించిన వాగ్దానాలు అమలు కావాలంటే 30యేళ్లు పట్టవచ్చు. అని మాజీ ఐఎఎస్ అధికారం, లోక్‌సత్తా వ్యవస్థాపకులు ఎన్నికల వాగ్దానాలపై స్పందిస్తూ చేసిన వ్యాఖ్యను విజ్ఞులైన ఓటర్లు గమనించాలి. 2023 తెలంగాణ శాసనసభ ఎన్నికల బరిలో నిలిచిన మొత్తం 2290 అభ్యర్థులలో 521 (23 శాతం) మంది తమపై క్రిమినల్ కేసులు నమోదైనట్లు పేర్కొనగా, 2018 లో 1777అభ్యర్థులకు గాను 368 (21శాతం)మంది తమపై క్రిమినల్ కేసులు నమోదైనట్లు తమ నామినేషన్ పత్రాలలో పేర్కొన్నారు. పైన పేర్కొన్నవి సాధారణ క్రిమినల్ కేసులు కాగా 2023లో 15 శాతం మంది, 2018లో 13 శాతంమంది తమపై తీవ్రమైన క్రిమినల్ కేసులు వివిధ న్యాయస్థానాలలో విచారణలో ఉన్నట్లు పేర్కొన్నారు. ఫిబ్రవరి 13, 2020న దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు నేరచరిత గల వ్యక్తులను తమ అభ్యర్థులుగా దేశంలోని అన్ని రాజకీయ పార్టీలు ఎంచుకోవడానికి గల ఆంతర్యాన్ని ప్రశ్నిస్తూనే సచ్ఛీలురైన వ్యక్తులను ఎంపిక చేయడానికి వారికి గల అవశ్యకతను కూడా ప్రశ్నించింది. నాటి తన ఆదేశాలలో, అటువంటి ఎంపికకు కారణాలను తెలియచేయాలని నేరచరిత్ర లేని ఇతర వ్యక్తులను అభ్యర్థులుగా ఎంపిక చేయాలని సుప్రీంకోర్టు ప్రత్యేకంగా ఆదేశించింది. అయినప్పటికీ 2023 తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో కూడా రాజకీయపార్టీలు తమపాత పద్ధతులను అనుసరిస్తూ అంగ,అర్థబలం గల 23శాతం మంది నేరచరితులను తమ అభ్యర్థులుగా ప్రకటించడం సుప్రీంకోర్టు సూచనలను బేఖాతరు చేసినట్లయింది. రాజకీయ పార్టీల ఈవైఖరి మనదేశంలో ప్రజాస్వామ్య మనుగడకు దర్పణం పడుతోంది. రాజకీయ పార్టీలు ఎన్ని ఎత్తుగడలు వేసినప్పటికీ ప్రజాస్వామ్యవ్యవస్థలో మెజారిటీ ఓటర్ల నిర్ణయమే శిరోధార్యం. చైతన్యవంతులైన ఓటర్లే ప్రజాస్వామ్యానికి ఆయువుపట్టు. భారత రాజ్యాంగం ద్వారా వర్గ, లింగ, విభేదాలు లేకుండా దేశంలోని పౌరులందరికీ ప్రాథమిక హక్కుల లో భాగంగా సంక్రమించిన ఓటు హక్కును తమ పూర్తి విచక్షణను ఉపయోగిస్తూ రాజకీయపార్టీలు స్వార్థపూరిత స్వప్రయోజనాల కోసంవెదజల్లే ప్రలోభాలకు ఏమాత్రం లొంగకుండా నిర్భీతితో వినియోగించుకుని దేశంలో ప్రజాస్వామ్యం పరిఢవిల్లేలా తమ బాధ్యతను నిర్వర్తించాలి. పరిణతి లేనిఓటరు ఐదుసెకన్లలో చేసేపొరపాటు ఐదేళ్లపాటుగా మారుతుందన్న విషయాన్ని దృష్టిలో పెట్టుకుని పూర్తివిజ్ఞతను ప్రదర్శించి ప్రజాస్వామ్యస్ఫూర్తికి పట్టంకట్టాలి. ●

# వైమానిక రక్షణరంగంలో స్వదేశీ విధానానికి వీడ్కోలు?

డాక్టర్ కోలాహలం రామ్‌కిశోర్

అమెరికా నుంచి 31 ఎంక్యూ 9బీ ప్రిడేటర్ సాయుధ డ్రోన్ల కొనుగోలుకు ఉద్దేశించిన కీలక ఒప్పందాన్ని వచ్చే యేడాదిమార్చి నాటికి ఖరారు చేసుకోవాలని భారత ప్రభుత్వం భావిస్తుంది. భారత్ తన సైనికబాలగాల నిఘా సామర్థ్యాన్ని బలోపేతం చేసుకోవడానికి ఈ హంటర్ కిల్లర్ డ్రోన్లను కొనుగోలు చేయాలని భారతప్రభుత్వం నిర్ణయించింది. ముఖ్యంగా చైనావెంబడి ఉన్న వాస్తవాధీన రేఖ వెంబడి భారత నిఘా అవసరాలకు ఇవి అత్యవసరమని భావిస్తుంది. ఈ డ్రోన్ల ధరను తదుపరి చర్చల్లో ఖరారు చేస్తారు. అయితే ఈ కాంట్రాక్టు విలువ దాదాపు 300 కోట్ల డలర్ల మేరకు ఉండవచ్చునని అంచనా వేస్తున్నారు. చాలా ఎక్కువ ఎత్తులో ఎగరగలిగే ఈ డ్రోన్లు ఏకబిగిన 35 గంటలకుపైగా గాల్లో విహరిస్తూ ఉంటాయి. ఇవి నాలుగు హెల్‌ఫైర్ క్షిపణులను, 450కిలోల బాంబులను మోసుకెళ్లగలిగిన సామర్థ్యాన్ని కలిగి ఉంటాయని వైమానిక సైనిక నిపుణులు చెబుతున్నారు. అయితే అమెరికా నుంచి అధిక ధరకు ప్రిడేటర్ డ్రోన్ల కొనుగోలుపై తీవ్ర విమర్శలు పలు వర్గాల నుండి వస్తున్నాయి. అయినా కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ముందుగా తీసుకున్న నిర్ణయం ప్రకారం ఈ విషయంలో వెనక్కి తగ్గడం లేదు. అమెరికా రక్షణ రంగఉత్పత్తుల సంస్థ జనరల్ అటామిక్స్ (జిఎ) నుంచి ఎంక్యూ–9బి రకానికి చెందిన 31 ప్రిడేటకర్ డ్రోన్లను కొనుగోలు చేసేందుకు కేంద్రప్రభుత్వం గట్టిగా నిర్ణయించుకొని ఏ విమర్శనైనా ఎదుర్కోవడానికి సిద్ధమైంది. అందుకు సంబంధించి వచ్చే యేడాది మార్చిలో 2024 ఒక ఒప్పందాన్ని ఖరారు చేసుకునే యోచనలో ఉంది. ముఖ్యంగా భారతదేశానికి అమెరికాలోతయారైన డ్రోన్లసరఫరాకు సంబంధించి కొద్దివారాల్లో అమెరికా కాంగ్రెస్ ఆమోదం తెలుపుతుందని, తర్వాత మార్చి నాటికి రెండు ప్రభుత్వాలు మధ్య టర్మ్స్ అండ్ ఖండీషన్లపై ఒప్పందం ఖరారు అవుతుందని తెలిపాయి. డ్రోన్ల కొనుగోలుకు సంబంధించి భారత ప్రభుత్వం లెటర్ ఆఫ్ రిక్వెస్ట్‌పై అమెరికా స్పందించిన తర్వాతనే భారత్‌అమెరికా ప్రభుత్వాలు తుదిదశ చర్చలు జరుపుతాయని పేర్కొన్నాయి. ఈ చర్చల్లో కొనుగోలు ధరనుఖరారు చేస్తారని చెబుతూ ఉన్నప్పటికీ ఈ పాటికే ఒక చూచాయి అంచనాకు అంగీకారం కుదిరినట్లు వార్తలు మీడియాలో వెలువడుతున్నాయి. ఈ డ్రోన్ల డీల్ దాదాపు 25వేల కోట్లు ఉండే అవకాశంఉన్నది. ఈనెల మొదట్లో ఢిల్లీలో జరిగిన భారత్ అమెరికా రక్షణశాఖ మంత్రులు సమావేశంలో ప్రతిపాదిత ప్రిడేటర్ కొనుగోలుపై చర్చ జరిగినట్టు సమాచారం. అమెరికా పర్యటనలో భాగంగా ప్రధానమంత్రి మోడీస్వయంగా గత జూన్‌నెలలో డ్రోన్ల కొనుగోలు ఒప్పందంచర్చల్లో భాగమయ్యారు. దాదాపు మూడు బిలియన్ డాలర్లు జీఏకు భారత్ చెల్లించనున్నట్లు ప్రాథమిక మెమొరెండమ్ ఆఫ్ అండర్ స్టాండింగ్స్‌లో ఇరు వర్గాలు వెల్లడించాయి. అయితే అంతర్జాతీయ మార్కెట్లో ఇదే మోడల్ ప్రిడేటర్ ఒక్కోడ్రోన్ ఖరీదు రూ.150 కోట్లు మాత్రమే ఉంది. అయితే ఒక్కోడ్రోన్ కొనుగోలుకు రూ.813కోట్లు చెల్లించేందుకు భారత ప్రభుత్వం సిద్ధపడటంపై ప్రతిపక్షాలు, ఇతరవర్గాలనుంచి తీవ్ర ఆశ్చర్యంతోపాటు విమర్శలు కూడా వచ్చాయి. ఈ అధిక చెల్లింపులు చేయడానికి కారణాలేమిటో ప్రభుత్వం నుండి ఇప్పటి వరకు వివరణలు ఏమీరాలేదు. ముఖ్యంగా దేశరక్షణకు సంబంధించిన విషయాల్లో పారదర్శకంగా ఉండాల్సినప్రభుత్వం మౌనంగా ఉండటంతో విపక్షాలలో అనేకసందేహాలు తలెత్తుతున్నాయి. దీంతో ఇంకా డీల్‌ఫైనల్ కాలేదని కేంద్రప్రభుత్వం చెప్పుతుంది. జి–20 శిఖరాగ్ర సమావేశాల సందర్భంలో భారత్‌కు వచ్చిన అమెరికా అధ్యక్షుడు జోబైడెన్‌తో ప్రధాని మోడీజరిపిన సమావేశంలో ఈ డీల్‌పై చర్చజరిగిందని రూ.25వేల కోట్లమేరకే ప్రిడేటర్ డ్రోన్ డీల్‌ను ఖరారు చేసినట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. దీంతోడ్రోన్లకొనుగోలులో ఏదో గోల్‌మాల్ జరుగుతున్నదన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ప్రిడేటర్ డ్రోన్ల కొనుగోలుపై ఆర్మీవిభాగంకూడా అసంతృప్తితోనే ఉన్నట్టు తెలుస్తుంది. 31డ్రోన్లు ప్రస్తుతం తమకు అవసరం లేదని, ప్రస్తుతం 18డ్రోన్లను కొనుగోలు చేస్తేచాలునని గత ఏప్రిల్‌నెలలో కేంద్రానికి విజ్ఞప్తి చేసింది. డ్రోన్ల కొనుగోలుపై పునరాలోచించాలని కూడా ఓసారి ప్రభుత్వానికి సూచించింది. అయి నప్పటికీ ఇవన్నీ పట్టించుకోని కేంద్రప్రభుత్వం దీనిపై ఏకపక్షంగానే ముందుకు వెళుతుంది. కాగా ఒక్కో దేశానికి ఒక్కో రేటుకు డ్రోన్‌లను సరఫరా చేసేట్రాక్ రికార్డు జిఎ సంస్థకు అలవాటుగా ఉన్నట్లు తెలుస్తుంది. ●

# ప్రజావాక్కు



## పేదల బతుకులకు ధరలసెగ

రూపాయికే కిలోబియ్యం ఇస్తున్నారు. ఇక పేదలైన వృద్ధులకు, వితంతువులకు పెన్షన్ నెలనెలా అందిస్తున్నారు. ఈ రెండు పథకాలతో అరకొరగా పేదల బతుకుల్లో కొంత ఊరట కలుగుతున్నా నిత్యం అదుపులేకుండా పెరుగుతున్న అన్ని నిత్యావసరాల ధరలతో పేదవర్గాల కుటుంబ పోషణ భారమై అల్లాడిపోతున్నారు. దీనికి తోడు రోజురోజుకు పెట్రో, డీజిల్ ధరలు చూస్తే పేట్రేగిపోతున్నాయి. ఇంక పేద, మధ్యతరగతి వర్గాల బతుకులకు పెరుగుతున్న ధరలు చూస్తే సెగ పుట్టిస్తున్నాయి. ఏం కొనేటట్టు లేదు. ఇక ఏం తినేటట్లు లేదు అన్న చందంగా మారిన అధిక ధరలు దిగిరాకపోతే తాత్కాలిక ప్రయోజనం కలిగించే సంక్షేమ పథకాల వల్ల ప్రజలకు జరిగే మేలు సున్నా. పెరుగుతున్న ధరలను తక్షణమే నిలువరించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చిత్తశుద్ధితో కృషి చేస్తేనే సమాజంలో పేద, మధ్యతరగతి వర్గాల జీవనం మెరుగుపడుతుంది. రెండుపూటలా తినే భాగ్యం కలుగుతుంది.

-తాతినేని తులసీమోహన్, గుంటూరుజిల్లా

## పుస్తక పఠనంపై ఆసక్తి పెంచాలి

పాఠశాలలంటే కేవలం పాఠ్యపుస్తకాలు చదవడం,పరీక్షలు రాసి మార్కులు తెచ్చుకోవడమే కాదు ఇతరగ్రంథాలు చదవాల్సిందే. ప్రతిపాఠశాలకు లర్నింగ్ పీరియడ్ ప్రతిరోజూ ఉండాలి. విద్యార్థులు తమకు నచ్చిన పుస్తకాలు చదువుకోవాలి. పుస్తకపఠనం వల్ల కలిగే లాభాలు పిల్లలకు చెప్పాలి. పుస్తక పఠనం చిన్నప్పటి నుంచే అలవాటు చేస్తే, పుస్తక పఠనం మీద విరక్తి ఉండదు. పుస్తక పఠనంపై ఎప్పుడూ శ్రద్ధ ఉంటేనే కొత్త విషయాలు తెలుస్తాయి. సమయం ఇట్టే గడిచిపోతుంది. ప్రతి జిల్లాలో ఓపెన్ లైబ్రరీలు ఉండాలి.

-వి.వివేక్, దొండపర్తి, విశాఖపట్నం

## బిజెపి ఎత్తుగడలు

తమపార్టీ అధికారంలోకి వస్తే బిసిని ముఖ్యమంత్రి చేస్తామని బిజెపివారు అంటున్నారు. బిజెపి వాళ్లేకాదు ఏ పార్టీ వారు అధికారంలోకి వచ్చినా గుణగణాలు, నీతినిజాయితీ, సమర్థత, అనుభవం వీటిని చూసి ముఖ్యమంత్రి అభ్యర్థిని ఎంపిక చేయాలి. ఇలాంటి వారు ముఖ్యమంత్రి అయితే నిస్వార్థంగా పనిచేయగలుగుతారు. ప్రజలకు మంచి చేయగలుగుతారు. అన్నివర్గాలను సమభావంతో చూడగలుగుతారు. ముఖ్యమంత్రి కాబోయే వారికి ముఖ్యంగా ఉండాల్సిన అర్హత కులం కాదు.

- ఎమ్.ఎస్.శర్మ, హైదరాబాద్

## ఓటు వజ్రాయుధం

భారత రాజ్యాంగం ప్రకారం 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరునికి కుల,మత, వర్గ భేదం లేకుండా ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించడం జరిగింది. భారతదేశం ప్రపంచంలో పెద్ద ప్రజాస్వామ్య దేశం. అమెరికా మాజీఅధ్యక్షులు అబ్రహం లింకన్ బుల్లెట్ కంటే బ్యాలెట్ గొప్పది అని తెలియచేయడం జరిగింది. భారతదేశాన్నిపూర్వకాలంలో రాజులు. ఆంగ్లేయులు పరిపాలించడం జరిగింది. 1947ఆగస్టు 15వ తేదీన స్వాతంత్ర్యం లభించిన తర్వాత ప్రజాస్వామ్యబద్ధంగా మనదేశాన్ని మనమే పరిపాలించుకోవడం జరుగుతుంది. తెలంగాణ రాష్ట్రంలో నవంబర్ 30వ తేదీన రాష్ట్రంలోని 119 నియోజకవర్గాలకు ఎన్నికలు జరగనున్నాయి. భారతదేశంలో 1952వ సం॥నుండి పంచాయతీనుండి పార్లమెంటు వరకు ఎన్నికలు జరుగుతున్నాయి.

-డాక్టర్ ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

## పెరుగుతున్న నిరుద్యోగం

నేడు నిరుద్యోగం విపరీతంగా ఉంది. చదివేందుకు ఏ కొరత లేదు. కానిఉద్యోగాల దగ్గరే చాలాఇబ్బంది. పరీక్షలు నిర్వహించడం, కొందరు కోర్టులకు వెళ్లడం, స్టే తెచ్చుకోవడం షరా మామూలే. ఉద్యోగాలు భర్తీ చేసే రాష్ట్రాలు చాలా తక్కువ. విదేశాలకు వెళ్లేవారు ఎక్కువగా ఉన్నారు. అయితే అందరూ విదేశాల కెళ్లలేరు కదా. కనుక ప్రతీయేడాదికి కనీసం లక్ష ఉద్యోగాలు భర్తీ చేయాలి. ఉన్నతచదువులు,మంచిమార్కులు వచ్చినవారికే ఉద్యోగాలు ఇవ్వాలి. కులం, మతం,ప్రాంతం ఇలాంటివి పక్కన పెట్టి ప్రతిభకేపట్టంకట్టాలి. ప్రతీ ఉద్యోగానికి రాతపరీక్ష పెట్టాలి. రాత పరీక్ష,మౌలిక పరీక్ష ఆధారంగా అభ్యర్థులనుఎంపిక చేయాలి.

-కె.వి కిశోర్‌కుమార్, విశాఖపట్నం

## సేవా సంస్థలను ఆదుకోవాలి

ప్రభుత్వం సమాజ సేవ చేయడం కోసం ఏర్పడిన సేవా సంస్థలను పూర్తిస్థాయిలో ఆదుకోవాలి. ప్రభుత్వం నుంచి వారికి కావలసిన రాయితీలు,సౌకర్యాలు తప్పకుండా అందించాలి. ప్రభుత్వం వివిధ ప్రభుత్వ కార్యక్రమాల్లో సమాజ సేవ చేసేవారిని సముచితస్థాయిలో వారిని గుర్తించి, వారి సేవలను కొనియాడి, తగురీతిలో వారిని సన్మానించాలి. కనీసం నెలలో ఒకరోజైనా ఇలా సేవ కార్యక్రమాలు చేసే వారిని పాఠశాలలో చదువుకునే విద్యార్థిని, విద్యార్థులకు పరిచయం చేయాలి. వారి నుంచి ప్రేరణ పొందిన వారిని సమాజ సేవకులుగా తయారు చేయాలి. సమాజానికి సేవ చేయాలనే భావన ఉన్నప్పుడే సమాజం బాగుపడుతుంది.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

# అనారోగ్య అనాథలుగా భవిష్యత్‌తరం



ఐ.ప్రసాదరావు

నేటిబాలలే రేపటిపౌరులుఅనే మాట వింటుంటాం కానీ నేడు 'నేటి పిల్లలే రేపటి అనారోగ్యవంతులు' అనే మాటతలచుకుంటేనే ఎంత బాధాకరమైన విషయం. తస్మాత్ జాగ్రత్త. నేటి పిల్లలు ఆరోగ్యపరంగా ఎంత బలహీనంగా ఉంటున్నారో ఇటీవల కాలంలో పలు నివేదికలు బహిర్గతం చేస్తున్నాయి. ఇటీవల చైనాలో చిన్నారుల్లో తలెత్తిన ఊపిరితిత్తులకు సంబంధించిన ఇన్ఫెక్షన్‌లతో వేల కొలది ఆస్పత్రి పాలయ్యారు. ప్రపంచమంతా ఉలిక్కిపడుతుంది. మనదేశంలో కూడా ఐదు సంవత్సరాలలోపు పిల్లలు ప్రతి సంవత్సరం లక్షల సంఖ్యలో వివిధ అనారోగ్యాలతో మృతి చెందుతున్నారు అని వైద్య, ఆరోగ్య కుటుంబ సర్వేలు చెబుతున్నాయి. గర్భిణీ స్త్రీలకు సరైన పోషకాహారం లభించడం లేదు. దీంతో పుట్టిన పిల్లలు ఎన్నో లోపాలతో జన్మిస్తున్నారు. ఎదిగిన పిల్లల్లో కూడా పోషకాహారం లోపం, పేదరికం, అనారోగ్య వాతావరణం, అంటురోగాలతో ప్రతి సంవత్సరం లక్షల సంఖ్యలో ప్రాణాలు కోల్పోవడం జరుగుతుంది. ఎంత బాధాకరం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక రంగాల్లో అభివృద్ధి సాధిస్తున్నాం అని, అంకెలు, ర్యాంకులు,సంఖ్యల రూపంలో ముందు వరుసలో నిలబడుతున్నాం అని జబ్బలు చరుచుకుంటూ కాలం వెలిబుచ్చుతున్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద 5వ ఆర్థిక వ్యవస్థగా ఆవిర్భవించాం అని సంబరం జరుపుకుంటున్నాం. కానీ అనారోగ్యాలకు కారణం ఉపాధి కల్పించకపోవడమే కారణమని గ్రహించకపోవడం బాధాకరం. ఉచిత పథకాలు బియ్యం, గోధుమలు పంచుతూ, అరకొరగా పెన్షన్‌లు ఇస్తూ అందరినీ అభివృద్ధిపరుస్తున్నాం అని చెబుతూ ఎన్నికలవేళ ఓట్లు దండుకుంటూ గద్దె ఎక్కుతున్నారు. కానీ ప్రజల నిజజీవితంలో వాస్తవ అభివృద్ధి ఎంత? ఎలా ఉన్నది అని అందరూ ప్రశ్నించుకోవాలి. కేవలం ఐదు కేజీల బియ్యం, మూడు వేల రూపాయలు పెన్షన్‌ఇస్తే పేదల జీవితాల్లో వెలుగులు పూస్తాయా? ఉపాధి లేని అభివృద్ధి శూన్యం అని గ్రహించాలి. చదువుకున్న యువతకు ఉద్యోగఉపాధి అవకాశాలు కల్పించకుండా, కొద్ది మొత్తంలో నిరుద్యోగ భృతి కల్పించడం ద్వారా రాజకీయ పార్టీలు ఓట్లు రాబట్టుకోవచ్చు. కానీ సరైన జీవన ప్రమాణాలు



నెలకొల్పలేరు అనే విషయం గుర్తెరగాలి. ముఖ్యంగా మనదేశంలో అనారోగ్యాలకు ప్రధాన కారణం 'యాంటీ బయోటిక్స్' విపరీతంగా వాడుట. మనదేశ జనాభాకు అనుగుణంగా డాక్టర్లు, వైద్యసదుపాయాలు అందుబాటులో లేకపోవడం వల్ల ప్రైవేట్ వైద్యులను, చిన్న చిన్న వైద్య నిపుణులను, మందుషాపుల వారిని ఆశ్రయించడం ద్వారా వారి వారి సలహాల మేరకు విపరీతంగా ప్రతి చిన్న రోగానికి యాంటీ బయోటిక్స్ వాడటంతో రోగనిరోధక శక్తి తగ్గి ప్రతి సంవత్సరం లక్షల సంఖ్యలో మరణిస్తున్నారు. కేవలం ఈ కారణంగా 2019లో 1.27 మిలియన్ల మంది మరణించారు అని వైద్య సర్వే తెలిపింది. యాంటీ బయోటిక్స్ బ్యాక్టీరియాపై ప్రభావం చూపుతాయి. కానీ వైరస్‌లపై పనిచేయవు అనే విషయం చాలా మందికి తెలియదు. దీంతో ప్రతిచిన్న అనారోగ్యాలకు యాంటీ బయోటిక్స్ వాడటం వల్ల రోగనిరోధక శక్తి కోల్పోవడం జరుగుతుంది. ఇక అపరిశుభ్రమైన వాతావరణం, అంటురోగాలకు కారణం అవుతుంది. పోషకాహార లోపం వెంటాడుతూనే ఉంది. ముఖ్యంగా ఇటీవల కాలంలో 'న్యూమోనియా' పిల్లలకు శాపంగా మారుతోంది. క్షయవ్యాధి మరల దేశంలో పడగవిప్పుతుంది. శారీరక శ్రమ లేకపోవడం,మానసిక ఒత్తిడి పెరగడంవల్ల అనేక వ్యాధులు అందరిలో వ్యాప్తి చెందుతున్నాయి. దాదాపు అందరిలో ముఖ్యంగా ఊబకాయం, డయాబెటిస్, అధిక రక్తపోటు, అధిక కొలెస్ట్రాల్, బరువు,థైరాయిడ్ హార్మోన్ డెఫిషియన్సీ, చర్మవ్యాధులు రోజురోజుకు పెరిగి భవిష్యత్తు తరాలకుశాపంగా మారుతోంది. ముఖ్యంగా కంప్యూటర్ జాబ్స్ వల్ల కూడా అనేక రుగ్మతలు పెరుగుతున్నాయి. ఫాస్ట్‌ఫుడ్, పానీపూరీ, జంక్‌ఫుడ్స్, ఆయిల్ ఫుడ్స్ కూడా అకాల మరణాలకు కారణమవుతున్నవేళ అందరూ జాగ్రత్తలు తీసుకోవాలి. ఎయిర్ పొల్యూషన్ వల్ల అనేక అనారోగ్యాలకు కారణమవుతున్నాయి. తాజాగా దేశ రాజధాని ఢిల్లీలో వాయు నాణ్యత దిగజారడం జరుగుతుంది. మహానగరాలు, పట్టణాలు, మెగా సిటీల్లో ప్రజలు ముఖ్యంగా చిన్నపిల్లలు అనారోగ్యాలకు గురి అవుతున్నారు. సెల్‌ఫోన్లు, టీవీలు, సామాజిక మాధ్యమాలు కూడా అనారోగ్యాలకు కారణమవుతున్నాయి. అలాగే పిల్లలను గారాబంగా పెంచుట ముఖ్యంగా ఎసి గదుల్లో పెరగడం, శారీరక శ్రమలేకపోవడం వల్ల కూడా శారీరక మానసికరుగ్మతలకు కారణం అవుతుంది. ఇకనైనా తల్లిదండ్రులు తమ పిల్లలపెంపకంలో మెళకువలు పాటించాలి. ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దాలి. పిల్లలకు ఆస్తి, సంపదలతోపాటు అనారోగ్యాలకు కూడా వారసులం చేస్తున్నాం. అనే వాస్తవాన్ని గ్రహించాలి. ముఖ్యంగా శారీరక శ్రమ ఉండాలి. ఆటలు, క్రీడలకుప్రాధాన్యత ఇవ్వాలి. యోగ, ధ్యానం, మెడిటేషన్ వంటివి ఆచరించాలి. మంచి ఆహారం తీసుకోవాలి. ●

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

అమరావతి వార్త

# సమాజ సేవతోనే మరింత గుర్తింపు

గుంటూరు విద్య,నవంబర్ 29,ప్రభాతవార్త : స్థానిక బ్రాడీపేటలోని శ్రీవర్ధిని జూనియర్ కాలేజీలో బుధవారం షేక్ గాలిబ్ సాహెబ్,రిటైర్డు ఫారెస్టు ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్కోప్ డైరెక్టర్ కొండలరావుకు అభినందన సభ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఫారెస్టు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ విజయ్‌కుమార్ విచ్చేసి మాటా ్లడుతూ స్కోప్ ఫౌండేషన్ డైరెక్టర్ కొండలరావు సమాజ స్ఫూర్తితో చేస్తున్న కార్యక్రమాలను చూసి ముగ్ధుడనయ్యానని



తెలిపారు.సమాజ సేవతోనే సంఘంలో ప్రతిఒక్కరూ మరింతి గుర్తింపును పొందుతారని పేర్కొన్నారు.ఈ సందర్భంగా శ్రీ వర్ధిని కాలేజి కరస్పాండెంట్ గుప్తా మాట్లాడుతూ విద్యార్థులందరూ సామాజిక స్రుహ కలిగి ఉండాలని సూచించారు.ప్రయోజకులైన తర్వాత సంపాదనే ధ్యేయంగా కాకుండా ఎదుటివారికి కొంత సహాయం చేసే విధంగా కొండలరావుని చూసిన తర్వాతనైనా మారాలని ఆయన వివరించారు.విద్యార్థి దశ నుండే కొండలరావు సమాజ సేవకు కొంత సమయాన్ని,తనకు ఉన్నంతలోనే కొంత డబ్బు కేటాయించడం గర్వించదగ్గ విషయమని ఆయన కొనియాడారు.కార్యక్రమంలో షేక్ గాలిబ్ రత్నారెడ్డి, పూర్ణచంద్రరావు,విద్యార్థులు పాల్గొన్నారు. 62

# ఏపి ఐక్యవేదిక గ్రామీణ వైద్య మిత్రులతో డాక్టర్ షేక్‌కు సత్కారం

గుంటూరు విద్య,నవంబర్ 29,ప్రభాతవార్త : డాక్టర్స్ ఒలింపియాడ్ టెబుల్ టెన్నీస్‌లో డాక్టర్ వై.షేక్ సిల్వర్ మెడల్ కైవశం చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ ఐక్యవేదిక గ్రామీణ వైద్య మిత్రులు డాక్టర్ షేక్‌కు ఘన సత్కారం గావించారు.విజయవాడలో జరిగిన ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నేషనల్ డాక్టర్స్ ఒలింపియాడ్ 2023 టెబుల్ టెన్నిస్ డబుల్స్‌లో గుంటూరు నగరానికి చెందిన ప్రముఖ గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ నేషనల్ గ్యాస్ట్రో హాస్పటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ వై.షేక్ అత్యంత ప్రతిభ కనబరిచి రన్నర్స్‌గా నిలిచి సిల్వర్ మెడల్ సాధించారు.ఈ సందర భంగా డాక్టర్



వై.షేక్ మాట్లాడుతూ క్రీడల వలన శారీరక,మానసిక ఆరోగ్యం కలుగుతుందని క్రీడల ద్వారా పోటీతత్వం పెంపొంది ఒక స్నేహ పూర్వక వాతావరణం ఏర్పడుతుందన్నారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కూడా క్రీడలపై ప్రత్యేకశ్రద్ధ తీసుకొని ప్రతి స్కూల్లో చిన్నతనం నుండి పిల్లలకు తప్పనిసరిగా క్రీడలపై ఆసక్తిని పెంపొందించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా డాక్టర్ వై.షేక్‌ను నగరంలోని పలువురు డాక్టర్లు,ప్రముఖులు ప్రత్యేకంగా అభినందించారు.

# అబ్దుల్ జలీల్‌కు ఘన సత్కారం

గుంటూరు సో ్పర్ట్ ్స,నవంబర్ 29,ప్రభాతవార్త : ఎల్‌విఆర్ అండ్ సన్స్ క్లబ్‌లో ఎల్‌విఆర్ అండ్ సన్స్ క్లబ్ సర ్వసభ్య సమావేశం జరిగింది.ఇటీవల ఆంధ్రరాష్ట్ర కార్యవర్గ సంఘానికి ప్రధాన




కార్యదర్శిగా ఎన్నుకోబడిన ఎల్‌విఆర్ క్లబ్ సభ్యులు షేక్ అబ్దుల్ జలీల్ ను తగు రీతిలో ఎల్‌విఆర్ క్లబ్ అధ్యక్షులు పాములపాటి శ్రీనివాసరావు,కార్యదర్శి యాగంటి దుర్గారావు,మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ రాయపాటి శ్రీనివాసరావు కలసి తగు రీతిలో జలీల్‌ను సత్కరించారు.

# యార్డుకు 38వేలకు పైగా మిర్చిబస్తాల రాక

గుంటూరు,నవంబర్ 29, ప్రభాతవార్త : గుంటూరు మిర్చియార్డుకు వివిధ ప్రదేశాల నుంచి 38,607 బస్తాల మిర్చి బుధవారం అమ్మకానికి యార్డుకు వచ్చాయి.వీటిలో 39,888 బస్తాల మిర్చి అమ్మకాలు జరిగాయి.ఇంకా 11,078 బస్తాల మిర్చి నిల్వఉంది.కామన్ వెరైటీ 334 రకం రూ.10,000నుంచి 23,000వరకు,ఐదవ నంబర్ రకం రూ.12,000నుంచి 21,000 వరకు, 273 నంబర్ రకం రూ.15,500 నుంచి రూ.19,000 వరకు, 341 నంబర్ రకం రూ.9,000 నుంచి 20,500 వరకు, తేజ రకం రూ.8,500నుంచి రూ.23,300వరకు, బాడిగి రూ.9,000 నుంచి 24,500వరకు,తాలురకం రూ.5,000 నుంచి రూ.13,500 వరకు ధరపలికింది.

# ఏఓఐలో మూడేళ్ళ చిన్నారికి చికిత్స విజయవంతం



విజయవాడ, నవంబర్ 29, ప్రభాత'వార్త' : గ్రేడ్ 3 సిఎన్ఎస్ ట్యూమర్ బాధితురాలైన 3 ఏళ్ళ చిన్నారికి అమెరికన్ అంకాలజి ఇన్‌స్టిట్యూట్ విజయవంతంగా చికిత్స నందించినట్లు సంస్థ అధినేతలు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ చిన్నారికి మెదడులో వున్న కణితి కేంద్ర నాడీ వ్యవస్థను అనాప్లాస్టిక్ ఎపెండిమో ప్రభావితం చేస్తుందని, మెదడు, వెన్నుపామును ప్రభావితం చేస్తుందన్నారు. డా కె సుధాకర్ డా సాయిబాబులు ఈ చికిత్సను విజయవంతంగా పూర్తి చేశారన్నారు.

# అర్హులైన ఓటర్ల తొలగింపుపై చర్యలు

## - రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు తెదేపా వినతి

అమరావతి, నవంబర్ 29, ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం కుట్రపూరితంగా, పథకం ప్రకారం తొలగిస్తున్న అర్హుల ఓట్లు, నకిలీ ఓట్ల నమోదు జరుగుతోందని, ఈ మేరకు చర్చలు తీసుకోవాలని రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు.. ఓటర్ల జాబితా అక్రమాలపై టిడిపి ఇచ్చిన ఫిర్యాదులపై రాష్ట్ర ఎన్నికల సంఘం చర్యలు తీసుకోకుంటే, త్వరలో ఎపికి రానున్న కేంద్ర ఎన్నికల బృందానికి షిర్యాదు చేస్తామని ఆయన తెలిపారు.. ఈమేరకు బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు.. వైకాపా పథకం ప్రకారం కుట్రపూరితంగా తొలగిస్తున్న అర్హుల ఓట్లు, నకిలీ ఓటర్ల నమోదుపై చర్యలు తీసుకోవాలన్నారు. అధికార పార్టీ ఆదేశాలే పరమావధిగా ఎన్నికల నింబంధలను తుంగలో తొక్కి ఓటర్ల జాబితా అక్రమాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకుంటామని ఎన్నికమిషనర్ చెప్పారని అచ్చెన్నాయుడు తెలిపారు. ప్రతి అధికారి బిఎల్ఓ, జిల్లా కలెక్టర్ సహా ఎవరిని వదలకుండా అందరికీ మెమోలు ఇస్తామని కమీషనర్ స్పష్టమైన హామీనిచ్చారన్నారు. రాష్ట్రంలో ఎపుడు ఎన్నికలుజరిగినా జగన్‌రెడ్డి, ఆయన పార్టీ చిత్తుచిత్తుగా ఓడిపోవటం ఖాయమని వారికి అర్థమైందన్నారు. అందుకే బరితెగించి మరీ రాష్ట్రవ్యాప్తంగా టిడిపి సానుభూతిపరుల ఓట్లతోపాటు, అర్హుల ఓటర్లను కూడ తొలగిస్తున్నారని దుయ్యబట్టారు. ప్రభుత్వ కుట్రలను కొందరు అధికారులు వత్తాసు పలుకుతున్నారని అనాననరు. 9 జిల్లాల కలెక్టర్లు అయితే వైకాపా కార్యకర్తలకంటే దారుణంగా పనిచేస్తూ పాలకుల కుట్రలు, కుయుక్తులకు సహకరిస్తున్నారని అచ్చెన్నాయుడు ధ్వజమెత్తారు. వారందరూ తప్పకుండా శిక్షింపబడతారని హెచ్చరిస్తున్నామని అన్నారు. శ్రీకాకుళం, కోనసీమ, గుంటూరు, బాపట, నెల్లూరు,. అనంతపురం, అన్నమయ్య, తిరుపతి జిల్లాల కలెక్టర్లు పూర్తిగా సరెండర్ అయ్యారనాననరు. వారి పనితీరుపై జరుగుతున్న పరిణామాలపై రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌కు ఆధారాలతోసహా ఫిర్యాదు చేశామనాననరు. వారిపనితీరుపై జరుగుతున్న పరిణామాలపై రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌కు ఆధారాలతోసహా ఫిర్యాదుచేశామని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

# పోలింగ్ శాతం తగ్గటానికి తప్పులతడకల ఓటర్ల జాబితాలే

గుంటూరు కల్చరల్,నవంబర్ 29,ప్రభాతవార్త : ఏ ఎన్నికల్లోనైనా పోలింగ్ శాతం తగ్గటానికి అస్తవ్యస్త ఓటర్ల జాబితాలే కారణమని ప్రతిపోలింగ్ బూత్ పరిధిలో 25శాతం వరకు స్థానికంగా ఉండనివార్ల పేర్లు,ఇతర దేశాలకు,రాష్ట్రాలకు వెళ్ళినవారి పేర్లు,చనిపోయినవారి పేర్లు తదితరాలతో 80శాతం నగరాలు,పట్టణాల్లో 75శాతం మించడం లేదని అవగాహన సంస్థ ఆరోపిస్తుంది.మొత ్తంమీద ఓటర్ల జాబితాలు నూటికి నూరుశాతం సక్రమంగా ఉంటేనే 95శాతం పోలింగ్ జరుగుతుందని అవగాహన సంస్థ ప్రకటిస్తుంది.

## సిల్ క్యారా సొరంగంనుండి బయటపడ్డారు.

గుంటూరు కల్చరల్,నవంబర్ 29,ప్రభాతవార్త : ఉత్తరాఖండ్‌లోని సిల్‌క్యారా సొరంగంలో చిక్కుకునన 41మంది కార్మికులు భద్రంగా బయటకు రావడం పట్ల అవగాహన సంస్థ హర్షం ప్రకటిస్తుంది.17రోజులపాటు వారిని రక్షించేందుకు జరిగిన ప్రయత్నాలు ఎట్టకేలకు ఫలించటం పట్ల అవగాహన సంస్థ సంతోషం వెలిబుచ్చింది.దేశచరిత్రలోనే కాదు ప్రపంచస్థాయిలో నిలిచిపోయే అత్యంత సాహసోపేతమైన రెస్క్యూ ఆపరేషన్ నిర్వహించిన భద్రతా సిబ్బందిని ప్రాణాలు ఉగ్గబట్టుకున్న స్థితిలో కూడా ఆశను,మానసిక స్థైర్యాన్ని కోలో ్పని కార్మికులను అవగాహన సంస్థ అభినందిస్తుంది.

# వైఫల్యం నుంచి విజయాల వైపు నడిచేదే జీవితం

## - కులం గోడలు బద్దలు కొట్టాల్సిన బాధ్యత యువతపై ఉంది
## - రాజకీయరంగం అభివృద్ధికి దిక్సూచీ
## - ఇండియన్ మాజీ క్రికెటర్ అంబటి తిరుపతి రాయుడు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,నవంబరు29, ప్రభాతవార్త: సమాజంలో వేళ్ళూనికొని ఉన్న కుల మతాల ప్రభావాలను అధిగమించేందుకు యువత దృష్టి సారించాలని ఇండియన్ మాజీ క్రికెటర్ అంబటి రాయుడు అన్నారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని జాతీయ సేవా పథకం (ఎన్.ఎస్.ఎస్) ఆధ్వర్యంలో బుధవారం మొక్కలు నాటే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా పాల్గొన్న అంబటి రాయుడు వీసి ప్రొఫెసర్ రాజశేఖర్‌తో కలిసి ఆర్ట్స్ బ్లాక్ ఎదురుగా మొక్కలు నాటారు. అనంతరం విద్యార్థులతో ముఖాముఖి జరిగింది. ఈ సభకు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ డి.రవిశంకర్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి అంబటి రాయుడు మాట్లాడుతూ భారతదేశం భిన్నత్వంలో ఏకత్వం గల దేశమని ఇక్కడ అందరు సమానమే అన్నారు. అందుకు తగినట్లుగానే దేశంలో అసమానతలు తొలగించాలన్నారు. తాను క్రికెటర్‌గా మిగతా క్రికెటర్‌లతో కలిసి ఉన్నానని అక్కడ దేశం కోసం క్రీడలు ఆడేవారమని, తమకు ఎటువంటి తారతమ్యాలు లేవన్నారు. ప్రతీ ఒక్కరు జీవితంలో వైఫల్యాలు పొందే ఉంటారని వాటి నుంచి విజయాలు పొందడమే జీవితమన్నారు.విద్యార్థులు విద్యా సమయంలో సరదాలు, సంతోషాలతో గడిపినా అనుకున్న లక్ష్యాలను సాధించేందుకు గట్టి పునాదులు వేసుకోవాలనిసూచించారు. ప్రతీ ఒక్కరి జీవితంలో మార్పు సహజమని మార్పులేనిదే జీవితానికి అర్థం లేదన్నారు. సమాజం ముందుకు పోవాలంటే మార్పు అవసరం అన్నారు. దీనికి మనమందరం తమ వంతు తోడ్పాటును అందించాలని సూచించారు. తద్వారా భావితరాల భవిష్యత్‌కు గట్టి పునాదులు వేయాలన్నారు. సమాజాభివృద్ధిని ఆశించే వారిలో తాను ముందుటానన్నారు. అందుకు సేవ చేద్దామనే ఆలోచనలతో ఉన్నానన్నారు. ఇక్కడి పౌరులు అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులుగా రూపొందాలన్నారు. అందుకు తన వంతు సహకారం అందిస్తానని పేర్కొన్నారు. తాను సొంతంగా ఒక ఫౌండేషన్ ప్రారంభించానని దాని ద్వారాఅనేక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఉత్సాహం ఉండి ఆర్థిక స్థోమత లేని వారికి క్రికెట్ వంటి క్రీడల్లో అత్యున్నత స్థాయి శిక్షణ అందించేందుకు తమ ఫౌండేషన్ సిద్దంగా ఉందన్నారు. సమాజం అభివృద్ధి చెందాలంటే సేవల రంగంతో పాటు రాజకీయ రంగం కూడా ప్రధాన భూమిక పోషిస్తుందన్నారు. రాష్ట్ర విభజన జరిగిన తీరు బాధాకరమని పేర్కొంటూ ప్రస్తుతం రాష్ట్రం అభివృద్ధిపథంలో నడుస్తుందని దానిని




ఆహ్వానించాలన్నారు. ప్రతీ ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని అభిప్రాయం వ్యక్తం చేశారు. దేశంలో రా ష్ట్రం సర్వతోముఖాభివృద్ధి సాధించాలంటే ప్రతీ ఒక్కరు తోడ్పాటు అందించాలన్నారు. అందరి సహకారంతో అన్ని రంగాలలో రాష్ట్రాన్ని అగ్రపథంలో నిలపాలన్నారు. ఈ ప్రాంతంలో అంతర్జాతీయ స్టేడియంల రావాలని ఇక్కడ అంతర్జాతీయ క్రికెట్ మ్యాచ్‌లతో పాటు అత్యంత ప్రజాదరణ పొందిన ఐపిఎల్ మ్యాచ్‌లు కూడా జరగాలని ఆకాంక్షించారు. వీసి ప్రొఫెసర్ పి.రాజశేఖర్ మాట్లాడుతూ సమాజంలోకి సేవ చేయాలని దృక్పదంతో చాలా మంది సెలబ్రిటీలు వస్తారని వారిని నేటి యువత ఆరాధిస్తు ్తంటారని పేర్కొన్నారు. క్రీడల ద్వారా ప్రతీ ఒక్కరికి చేరువ కావచ్చునన్నారు. అలాగే దేశభక్తి పెరగటంతో పాటు, ఆయా దేశాల మధ్య సాన్నిహిత్యం పెరుగుతుందన్నారు. అంబటి రాయుడుని ఆదర్శంగా చేసుకుని సమాజ సేవ కోరుకుని దానిని ముందుకు తీసుకెళ్ళేందుకు ప్రణాళిక ఉండాలన్నారు. అనంతరం అంబటి రాయుడును వీసి రాజశేఖర్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ ప్రొఫెసర్ పి.వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి.కరుణ, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.సిద్దయ్య, ఎన్ఎస్ఎస్ అధికారులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

# డిసెంబర్ 1,2,3 తేదీల్లో అమరావతి బోన్సాయ్ సొసైటీ ప్రదర్శనలు

విజయవాడ, నవంబరు 29, ప్రభాతవార్త : డిసెంబర్ 1,2,3 తేదీల్లో పండిట్ నెహ్రూ బస్‌స్టేషన్ సమీపంలోని రాజీవ్‌గాంధీ మున్సిపల్ పార్కులో గత సంవత్సరం ఏర్పాటు చేసిన అమరావతి గార్డెన్స్‌లో ఈ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేస్తున్నట్లు అమరావతి బోన్సాయ్ అధ్యక్షురాలు అమృత కుమార్ తెలిపారు. బుధవారం జరిగిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ మొక్కలు ప్రకృతి ప్రసాదించిన వరమని స్వచ్ఛత కలిగిన మొక్కలు వల్ల ఆక్సిజన్ స్వచ్ఛమైన పర్యావరణం లభిస్తుందని




అన్నారు. 2018లో ప్రారంభమైన అమరావతి బోన్సాయ్ సొసైటీ మొక్కల పెంపకంపై ఇప్పటివరకు అనేక అవగాహన సదస్సులు శిక్షణా తరగతులు ఏర్పాటు చేసి బోన్సాయ్ మొక్కలను అందుబాటులోకి తెచ్చామన్నారు. డిసెంబర్ 1న 75రకాల బోన్సాయ్ మొక్కల ప్రదర్శన సాయంత్రం 4 గంటలకు ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్ ఢిల్లీరావు లాంఛనంగా ప్రారంభించే ఈ ఎగ్జిబిషన్‌కు గౌరవ అతిధిగా మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమానికి సొసైటీ ఉపాధ్యక్షురాలు ఎర్నేని పద్మజ, ఇన్‌చార్జ్ సెక్రటరీ కె.నాగేశ్వరరావు, సంయుక్త కార్యదర్శి గమిని సునీత తదితరులు పాల్గొన్నారు.

# 'ఇన్జోన్ హెచ్5 వైర్‌లెస్ హెడ్‌సెట్'

విజయవాడ, నవంబరు 29, ప్రభాత'వార్త' : సోనీ ఇండియా ఇన్జోన్ హెచ్5 వైర్‌లెస్ హెడ్‌సెట్‌ను విడుదల చేసింది. ఇది 28 గంటల నిరంతరాయ గేమ్‌ప్లేను అందిస్తుంది. ప్రఖ్యాత ఈ-స్పోర్ట్స్ టీమ్ ఫెనాటిక్‌తో సన్నిహిత సహకారంతో అభివృద్ధి చేయబడిన ఇన్జోన్ హెచ్5 వైర్‌లెస్ గేమింగ్ హెడ్‌సెట్ 3డి సౌండ్ పొజిషనింగ్‌తో పోటీ ప్రయోజనాన్ని అందిస్తుందని మేకర్స్ తెలిపారు

# సిపిడబ్ల్యుఎస్ రాధ్యక్షునిగా రాయుడు శ్రీనివాస్ ఎన్నిక

విజయవాడ, నవంబర్ 29, ప్రభాత'వార్త' :ఆర్‌డబ్లు ్యఎస్ అండ్ సిపిడబ్ల్యుఎస్ స్కీం వర్కర్ల యూనియన్ రాష్ట్రాధ్యక్షుడిగా రాయుడు శ్రీనివాస్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో బుధవారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్రాధ్యక్షులు ఆర్‌డబ్ల్యుఎస్ మరియు సిపిడబ్ల్యుఎస్ యూనియన్ గౌరవాధ్యక్షులు వినుకొండ రాజారావు ఆధ్వర్యంలో యూనియన్ కార్యవర్గ ఎన్నికల్లో ఏకగ్రీవంగా రాయుడు శ్రీనివాస్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా గ్రామీణ ప్రాంతాల్లో రూరల్ వాటర్ సప్లైకింద విధులు నిర్వహిస్తున్న తమకు భరోసా కల్పించాలని, ఆప్కాస్‌లో చేర్చి ఉద్యోగ భద్రత ఇవ్వాఆలని, ప్రజలకు మంచినీరందించే పదిహేనువేలమంది కాంట్రాక్స్ వర్కర్స్ కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. డిసెంబర్ 6న విజయవాడలో భారీ బహిరంగ సభ నిర్వహించి తమ డిమాండ్ల సాధనకు పోరాడతామన్నారు. యూనియన్ రాష్ట్ర జనరల్ సెక్రటరిగా ప్రసాద్‌బాబు తో పాటుగా చెంచు నాగ గోపాల్, దియ్య చినకొండయ్య, కొర్నాల నీలాచలం, సూరెబోయిన మల్లికార్జున్, ఘంటసాల శ్యామ్‌కృష్ణ, కుడాల శ్రీనివాస్, ఇప్పిలి కృష్ణ లతో రాష్ట్ర కమిటీని ఏర్పాటు చేశారు.

# మైలవరం బ్రాంచ్ కెనాల్ మొక్కుబడిగా సాగర్ జలాలు విడుదల

ఎ కొండూరు, నవంబరు 29, ప్రభాతవార్త : నాగార్జునసాగర్ మైలవరం బ్రాంచ్ కెనాల్‌కు ఎన్‌టిఆర్ జిల్లా విస్సన్నపేట 0 నుండి ఎ కొండూరు మండలం కృష్ణారావుపాలెం 14వ కి.మీ రెగ్యులేటర్ వద్దకు మంగళవారం మొక్కుబడిగా విడుదల చేశారు. ఈ సాగర్ జలాలు కేవలం చెరువులకు మాత్రమే విడుదల చేసినట్లు 14వ కి.మీ రెగ్యులేటర్ వద్ద విధుల్లో ఉన్న లస్కర్ అంబడిపూడి అబ్రహ్మం బుధవారం మీడియాకు తెలిపారు. ఈ సాగర్ జలాలు చెవుటూరు ఇబ్రహీంపట్నం, కంచికచర్ల, మొర్సుమల్లి, మూలపాడు మేజర్ కాల్వల పరిధిలోని చెరువులకు సరఫరా చేస్తున్నట్లు లస్కర్ తెలిపారు. ఈ మైలవరం బ్రాంచ్ కెనాల్‌కు 1100 క్యూసెక్కులు నీటి సరఫరా చేయాల్సి ఉండగా,



కేవలం 300 క్యూసెక్కుల నీటిని అధికారుల మొక్కుబడిగా విడుదల చేయడంతో అధికారుల తీరువల్ల కాల్వ చివరి భూమల వరకు నీటిసరఫరా జరగదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా ఈ మైలవరం బ్రాంచ్ కెనాల్‌కు వారబందీ ప్రకారం కనీసం 15రోజులు నీటిని పుష్కలంగా సరఫరా చేసి పూర్తిస్థాయిలో చెరువులు నింపి, పశువులకు, ప్రజలకు తాగు నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకొని ఆదుకోవాలని కృష్ణారావుపాలెం ఎంపిటిసి మెంబర్ భరోతు వెంకటేష్ నాయక్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# మాజీ మంత్రి దేవినేని ఉమా అరెస్ట్‌పై ఫైజాన్ ఖండన

ఎ కొండూరు, నవంబరు 29, ప్రభాత'వార్త' : రాష్ట్ర మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ప్రధాన కార్యదర్శి దేవినేని ఉమా మహేశ్వరరావును వైసిపి నేతల పడవల రేవు ఇసుక అక్రమ రవాణాపై ఆందోళన చస్తున్న సందర్భంగా పడవల రేవు వద్ద అక్రమ అరెస్ట్ చేయడం ప్రభుత్వ దమన కాండను టిడిపి రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎస్ఎం ఫైజాన్ తీవ్రంగా ఖండించారు. ఈ పడవల రేవు వద్ద అధికార



వైసిపి నేతలను అరెస్ట్ చేయకుండా పోలీసులు మండల రెవెన్యూ పోలీసులు, మండల రెవెన్యూ అధికారులు ఇసుక రేవు అక్రమ రవాణా దొంగలకు కొమ్ముకాయడం అప్రజాస్వామికమని ఈ చర్యతో మైలవరం నియోజకవర్గంలో శాంతిభద్రతలకు విఘాతం కలుగుతుందని వెంటనే పడవల రేవు ఇసుక అక్రమ రవాణా దొంగలను అరెస్ట్ చేసి అక్రమంగా అరెస్ట్ చేసిన మాజీ మంత్రి ఉమా మహేశ్వరరావును బేషరతుగా విడుదల చేయాలని ఎస్ఎం ఫైజాన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేవారు.

## భవిష్యత్‌పై బెంగతో వైకాపా నాయకులు : 'ప్రత్తిపాటి'

చిలకలూరిపేట,నవంబర్29,ప్రభాతవార్త: జగన్ అరాచకపాలన దెబ్బకు తమ రాజకీయ భవిష్యత్తే ప్రమాదంలో పడిందనే బెంగలో వైసిపి నాయకులు నిద్రలేని రాత్రులు గడుపుతున్నారని మాజీమంత్రి, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, జోన్2 ఇన్‌చార్జి ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. పగ, ప్రతీకారాలతో పాలన పూర్తిగా గాలికి వదిలేసి జగన్ సాగిస్తున్న అక్రమ కేసులు, అరాచకాలు, అవినీతి, అవకతవకలకు ప్రజల దృష్టిలో తాము దోషిగా నిలబడాల్సి వస్తుందని ఎవరికివారు వాపోతున్నారని ప్రత్తిపాటి తెలిపారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 3వరోజు ఉత్సాహంగా సాగుతున్న యువగళం



పాదయాత్రలో లోకేష్‌తో కలసి ప్రత్తిపాటి పాల్గొన్నారు. ముమ్మిడివరం నియోజకవర్గంలో యువగళం పాదయాత్ర ఏర్పాట్లను ప్రత్తిపాటి దగ్గరుండి పర్యవేక్షించారు. రూట్‌మ్యాప్ ఏర్పాట్లపై సమన్వయ భాధ్యతలు నిర్వహిస్తున్న నేపద్యంలో ముమ్మిడివరం సెంటర్‌లో లోకేష్ బహిరంగ సభ ఏర్పాట్లను దగ్గరుండి పరిశీలించి స్దానిక నాయకులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్బంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ జగన్ చేసిన ప్రతి తప్పుకి శిక్షను ఎదుర్కొనే రోజు దగ్గరలోనే ఉందన్నారు. ఈ విషయం తెలిసే వైసిపి నాయకులు కూడా వేరే పార్టీలలో తమ భవిష్యత్‌ను ఎదుర్కొనే పనిలో ఉన్నారని ఎద్దేవా చేశారు. వారు ఎక్కడికి వెళ్లి దాక్కోవాలి అనుకున్నా, ప్రభుత్వం మారినతరువాత ఇంతకు ఇంత మూల్యం చెల్లించక తప్పదని అన్నారు. ఇంతకాలంగా తెలుగుదేశం పార్టీ, జనసేన నాయకులను వేదించిన వారిని, అక్రమకేసులు పెట్టినవారిని, పెట్టించినవారిని, ప్రజల సొమ్మును, ప్రకృతి వనరులను దోచుకుతిన్న ఏ ఒక్కరిని వదలిపెట్టే ప్రసక్తే ఉండదని ప్రత్తిపాటి హెచ్చరించారు.

## ఉపాధ్యాయులు శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి: ఎంఇఓ

చిలకలూరిపేట,నవంబర్29,ప్రభాతవార్త: ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులందరూ కాంప్లెక్స్‌లో నేర్చుకున్న అంశాలను పాఠశాల స్దాయిలో అమలు చేయాలని అందరూ శిక్షణలోని అంశాలను చర్చించాలని మండల విద్యాశాఖాధికారి కె లక్ష్మి అన్నారు. బుధవారం పట్టణంలోని బిఆర్‌ఐజి మున్సిపల్ హైస్కూల్‌లో జరిగిన కాంప్లెక్స్ స్దాయి శిక్షణా తరగతులలో ఆమె ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. నెలవారీగా సిలబస్ పూర్తిచేయడం తప్పనిసరి అన్నారు. వర్క్‌బుక్స్ వర్డ్‌టు వర్డ్ కరెక్షన్ పూర్తి చేయాలని ఆమె



తెలిపారు. మండల విద్యాశాఖాధికారి2 వివిఎస్ రత్నకళ మాట్లాడుతూ ఉపాధ్యాయులంతా సమయపాలన పాటించడంతో పాటు సమయస్పూర్తి కలిగి ఉండాలన్నారు. గ్రోత్ మైండ్ సెట్ కలిగి ఉండాలన్నారు. అదేవిధంగా పాజిటివ్ థింకింగ్ కలిగి ఉండాలని, ప్రతిరోజు అంశాలలో భాగంగా నిర్మాణాత్మకు మూల్యాంకణం నిర్వహణ, సంగ్రహణాత్మక మూల్యాంకనం, నూతన విద్యావిధానం సమర్ద వంతంగా అమలు చేయాలన్నారు. ఆటపాటలతో నాణ్యమైన ఇంగ్లీష్ మీడియం విద్యను విద్యార్దులకు అందించాలని అన్నారు. ఆటవస్తువల ఉపయోగం, ఉపాధ్యాయులందరికి సహిత విద్య అమలుగురించి అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో కాంప్లెక్స్ చైర్మన్ జివి రమణరావు, రిసోర్స్ పర్సన్లుగా చిలకా వీరయ్య, టి కుమారిలతో పాటు సమావేశంలో కాంప్లెక్స్ పరిధిలోని అన్ని పాఠశాలల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న 'ప్రత్తిపాటి' అన్నాక్యాంటీన్లు

చిలకలూరిపేట,నవంబర్29,ప్రభాతవార్త: పేదల ఆకలి తీర్చటమే లక్ష్యంగా పట్టణంలో ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నక్యాంటిన్ సేవలు ప్రజల మన్ననలు పొందుతున్నాయి. రెండు అన్నక్యాంటిన్ల ద్వారా నిత్యం ఎంతోమంది నిరుపేదలు, కార్మికులు, యాచకులు తమ ఆకలి తీర్చుకుంటున్నారు. కాగా బుధవారం కళ్యాణీ సెంటర్‌లో ఏర్పాటుచేసిన అన్నక్యాంటిన్ వద్ద 624 మందికి భోజన సదుపాయం కల్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు స్వచ్చందంగా ముందుకు వచ్చి సేవలు అందిస్తున్నారు. కాగా బుధవారం పార్టీ కార్యకర్తలు షేక్ కరీం, షేక్ ఉమర్, జవ్వాజి బుచ్చిబాబు, తిరుమలశెట్టి శ్రీనివాసరావు తదితరులు తమ సేవలను అందించారు.

## 'రాష్ట్రానికి జగనే ఎందుకు కావాలి' కార్యక్రమం


చిలకలూరిపేట,నవంబర్29,ప్రభాతవార్త: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమాన్ని నియోజకవర్గంలో పలు గ్రామాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్‌ఆర్ సిపి



నాయకులు, మార్కెట్ యార్డ్ చైర్మన్, డైరక్టర్లు, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, జడ్‌పిటిసిలు, ఎంపి పిలు, జెసిఎస్ కన్వీనర్లు, సచివాలయ కన్వీ నర్లు , గృహసారధులు, పట్టణ, మండల సొసైటీ అధ్యక్షులు, స్దానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. చిలకలూరిపేట మండంలోని పోతవరం, మద్దిరాల, గ్రామ సచివాలయ పరిధిలో నాలుగున్నర సంవత్సరాల కాలంలో 18.13 కోట్ల రూపాయిలను ప్రత్యక్షంగా, పరోక్షంగా అందచేసినట్లు వారు తెలిపారు. నాదెండ్ల మండలం సాతులూరు2 గ్రామ సచివాలయ పరిధిలోని ప్రజలకు 21.48 కోట్ల రూపాయిలను ప్రత్యక్షంగా, పరోక్షంగా అందచేసినట్లు తెలిపారు. అదేవిధంగా పట్టణ పరిధిలోని పసుమర్రు1 సచివాలయ పరిధిలో 19.92 కోట్ల రూపాయిలు ప్రత్యక్షంగాను, పరోక్షంగాను ప్రజలకు అందచేసినట్లు వారు తెలిపారు.

## అగ్రీగోల్డ్ బాధితులకు న్యాయం చేయాలి : మంత్రునాయక్

చిలకలూరిపేట,నవంబర్29,ప్రభాతవార్త: అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయాలని, ఆర్ధిక మానసిన వత్తిడికి గురిఅవుతున్న వారికి సత్వరమే డిపాజిట్లను ఇప్పించి ముఖ్యమంత్రి జగన్ ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని అగ్రిగోల్డ్ కష్టమర్స్ అండ్ ఎజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ పల్నాడుజిల్లా అధ్యక్షుడు కె మంత్రు నాయక్ అన్నారు. బుధవారం సిపిఐ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో



ఆయనమాట్లాడుతూ ముఖ్యమంత్రి పాదయాత్రలో బాగంగా తాను అధికారంలోకి వచ్చిన 6 నెలల లోపే వడ్డీతో సహ డిపాజిట్లను చెల్లించి పూర్తి హామీ ఇచ్చారని, కేవలం మూడున్నర లక్షలమందికి 96 కోట్లు మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఏరియా కార్యదర్శి నాగబైరు సుబ్బాయమ్మ, మహిళా సమాఖ్య ఏరియా కార్యదర్శి చెరుకుపల్లి నిర్మల, ఏఐటియుసి ఏరియా అధ్యక్షుడు పేలూరి రామారావు, బొంతా భగత్‌సింగ్, అసోసియేషన్ నాయకుడు ఎస్‌కె కరిముల్లా, టి ఆదిశేషమ్మ, సొలస శ్రీనివాస్, సుధాకర్ తదితరులు పాల్గొని ప్రసంగించారు.

## ఇర్లపాడులో 'జగనే ఎందుకు కావాలి' కార్యక్రమం

నాదెండ్ల,నవంబర్29,ప్రభాతవార్త: మండలంలోని ఇర్లపాడు గ్రామంలో బుధవారం రాష్ట్రానికి జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన అభివృద్ధి పధకాల బోర్డ్‌ను నాదెండ్ల మండల జడ్‌పిటిసి కాట్రగడ్డ మస్తాన్‌రావు ఆవిష్కరించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఇర్లపాడు గ్రామంలో 32.21 కోట్ల రూపాయిలతో ప్రజలకు ప్రత్యక్షంగా,



పరోక్షంగా సహకారం అందించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పార్టీ నాయకులు, వివిధ హోదాలలో ఉన్న నాయకులు, నాదెండ్ల మండల యంపిడిఓ జాకీర్‌హుస్సేన్, గ్రామ సర్పంచులు, ఎంపిటిసిలు, సొసైటీ చైర్మన్లు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



## ప్రజలకు మంచి చేసే వైకాపా ప్రభుత్వానికి అండగా నిలవాలి : ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి

రొంపిచర్ల, నవంబర్ 29 ప్రభాతవార్త : ప్రజలకు మంచి చేసే సియం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి నాయకత్వంలోని వైకాపా ప్రభుత్వానికి అన్ని వర్గాల ప్రజలు అండగా నిలవాలని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం రొంపిచర్ల మండలంలోని సంత గుడిపాడు గ్రామంలో 24గంటల త్రీఫేస్ విద్యుత్ సరఫరా కొరకు నూతనంగా మంజూరైన పనులకు



ఆయన శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడారు. ప్రజలకు మంచి చేస్తూ అన్ని వర్గాల వారికి అండగా నిలిచే సిఎం వైఎస్‌జగన్ మోహన్‌రెడ్డిని తిరిగి ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని తెలిపారు. సంతగు డిపాడు గ్రామంలో వైఏపి నీడ్స్ జగన్ కార్యక్రమానికి రావటం సంతోషంగా ఉందని తెలిపారు. గ్రామం లో వెటర్నరీ పాలిటెక్నిక్ కళాశాల మంజూరు చేయటం జరిగిందన్నారు.గడిచిన నాలుగున్న రేళ్ల కాలంలో గ్రామంలో రూ.30కోట్ల సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు చేసామని తెలిపారు. రూ.90లక్షలతో 11కెవినూతన లైన్ 4కి.మీ.లతో పాటు 50కి.మీ మేరకు ఎల్.టిలైన్, 300 నూతన విద్యుత్ స్తంభాలు, 24గంటల త్రీఫేస్ విద్యుత్ సరఫరా పనులు నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే వివరించారు. సియం వైఎస్ జగన్ రాష్ట్రంలో విద్య, వైద్య, వ్యవసాయ, విద్యుత్ రంగాల్లో దేశాన్ని అగ్రగామిగా నిలిపారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డితో పాటు విద్యుత్ శాఖధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు

## నేషనల్ బాస్కెట్ బాల్‌కు వాగ్దేవి విద్యార్థులు

నరసరావుపేట, నవంబర్ 29 ప్రభాతవార్త : నేషనల్ బాస్కెట్ బాల్ పోటీలకు రాష్ట్ర జట్టుకు వాగ్దేవి విద్యార్థులు ఎంపికయ్యారు. తూర్పు గోదావరి జిల్లా రాయవరంలో జరిగిన రాష్ట్రస్థాయి బాస్కెట్ బాల్




పోటీలలో గుంటూరు జిల్లా జట్టు తరపున వాగ్దేవి జూనియర్ కళాశాల విద్యార్థినులు పాల్గొన్నారని తెలిపారు. అండర్-19 విభాగంలో చిలకా సింధూర, అండర్-17 విభాగంలో షేక్.దిల్ అఫ్రోజ్, కుంచాల నందిని మంచి ప్రతిభ చూపారు. ఆంధ్రప్రదేశ్ టీమ్‌కు ఎంపికయ్యారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ రాయల శ్రీనివాస రావు, కపలవాయి రాజేంద్రప్రసాద్, పాశం కృష్ణారావు, పి.వి.అచ్యుతరావు, ఆంజనేయులు పాల్గొన్నారు.

## మైనార్టీలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి : ఎంఐఎం

నరసరావుపేట, నవంబర్ 29 ప్రభాతవార్త : ఎన్నికల మేనిఫెస్టోలో ముస్లిం మైనార్టీలకు ప్రకటించిన హామీలను అమలు చేయాలని ఎంఐఎం నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక కార్యాలయంలో బుధవారం నాయకులు షేక్.మౌలాలి, షేక్.కరిముల్లా, షేక్.మస్తాన్‌వలి, పఠాన్ నాసర్‌వలి పాల్గొని మాట్లాడారు. 2019 ఎన్నికల్లో పార్టీ అధినేత అసదుద్దీన్ ఒవైసి ఆదేశాల మేరకు వైకాపా గెలుపుకు ఎంఐఎం పార్టీ కృషి చేసిందని తెలిపారు. గత నాలుగున్నర సంవత్సర కాలంలో ఎటువంటి హామీలు మైనార్టీలకు అమలు చేయలేదన్నారు. వ్యక్తిగత కక్ష్యసాధింపు చర్యలకు పాల్పడటం శోచనీయమన్నారు. ఇప్పటికైనా మైనార్టీ కార్పొరేషన్, ఇస్లామిక్ బ్యాంక్, మౌజాన్‌ల ఇళ్ళ స్థలాలు, మైనార్టీ బాలుర పాఠశాల, వసతి గృహాలు, మసీదులు నిర్మించాలన్నారు. కులగణన కార్యక్రమాన్ని సక్రమంగా నిర్వహించాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో షేక్.దరియావలి, ఆరీఫ్, మసూద్ తదితరులు పాల్గొన్నారు.

## బెస్ట్ ఎన్‌సిసి ఆఫీసర్ అవార్డును అందుకున్న అంజిరెడ్డి

నరసరావుపేట టౌన్, నవంబర్ 29 ప్రభాతవార్త : బెస్ట్ ఎన్‌సిసి ఆఫీసర్ అవార్డును స్థానిక రెడ్డి కళాశాలకు చెందిన మేజర్ వై.అంజిరెడ్డి అందుకున్నారు. ఆయనకు చీరాలలో కల్నల్ ఎస్.ఎం.చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కల్నల్ సునీల్‌గౌతమ్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ఎన్‌సిసి మేజర్‌గా వై.అంజిరెడ్డి



అందిస్తున్న సేవలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. అదే విధంగా క్రమశిక్షణ, టీమ్ వర్క్ స్పూర్తినిచ్చే విధంగా ఎన్‌సిసి క్యాడెట్స్‌ను తయారు చేస్తున్నారని తెలిపారు. వ్యక్తిగతంగా ఉన్నతమైన జీవితాన్ని విద్యార్థులు అందుకునేందుకు ఎన్‌సిసిలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. మేనేజర్ వై.అంజిరెడ్డి నాయకత్వంలో గొప్పగా విద్యార్థులు తయారవుతున్నారని తెలిపారు. భవిష్యత్తులో ప్రభుత్వ విభాగాలలో మంచి ఉద్యోగాలను సాధించేందుకు మేజర్ వై.అంజిరెడ్డి అందిస్తున్న సేవలు వారికి ఎంతో దోహదపడతాయని ఈ సందర్భంగా కల్నల్ చంద్రశేఖర్, కల్నల్ సునీల్‌గౌతమ్‌లు తెలియజేశారు.

## ముఖ్యమంత్రిని కలిసిన ఎస్.సి.కార్పోరేషన్ డైరెక్టర్ ఎజ్రా

నరసరావుపేట, నవంబర్ 29 ప్రభాతవార్త : ఎస్.సి.కార్పొరేషన్ డైరెక్టర్ కందుల ఎజ్రా బుధవారం ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. తాడేపల్లిలోని ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎజ్రా ఆయనను కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. సఫాయి కర్మచార్యులకు సెప్టిక్ ట్యాంక్ వాహనాలను ఈ సందర్భంగా ముఖ్యమంత్రి పంపిణీ చేశారని ఆయన తెలియజేశారు. అదే విధంగా తాను ఆప్యాయంగా పలకరించడంతో పాటు కార్పోరేషన్‌కు సంబంధించిన వివిధ కార్యక్రమాలను అడిగి తెలుసుకున్నట్లు కార్పొరేషన్ డైరెక్టర్ ఎజ్రా తెలియజేశారు.

## త్రికోటేశ్వరస్వామిని దర్శించుకున్న రవాణాశాఖామంత్రి

నకరికల్లు, నవంబర్ 29 ప్రభాతవార్త : మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన కోటప్పకొండపై వేంచేసియున్న శ్రీ త్రికోటేశ్వరస్వామిని రాష్ట్ర రవాణాశాఖామంత్రి విశ్వరూప్ బుధవారం దర్శించుకున్నారు. మంత్రి విశ్వరూప్‌తో పాటు వారి కుటుంబసభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఆలయ అర్చకులు, అధికారులు వారికి ఆలయ సాంప్రదాయాలతో స్వాగతం పలికారు. పూజా కార్యక్రమాల అనంతరం తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. స్వామివారి శేషవస్త్రం, త్రికోటేశ్వరస్వామి ఫోటోను వారికి ఆలయ ఈవో గోలమారి శ్రీనివాసరెడ్డి, మేనేజర్ సి.హెచ్. నాగిరెడ్డిలు అందజేశారు. కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు, అర్చకులు పాల్గొన్నారు.

## గుంటూరులో అగ్రిటెక్ వ్యవసాయ సదస్సు

నరసరావుపేట టౌన్, నవంబర్ 29 ప్రభాతవార్త : ఆచార్య ఎన్‌జి రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయంలో డిసెంబర్ 3,4,5 తేదీలలో అగ్రిటెక్ - 2023 వ్యవసాయ సదస్సును నిర్వహిస్తున్నట్లు ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ సి.హెచ్.వరప్రసాదరావు బుధవారం తెలిపారు. రాష్ట్రస్థాయి వ్యవసాయ ప్రదర్శనలో రైతులకు అవసరమైన వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానం, ఆధునిక పద్ధతులు, నూతన వంగడాలు, చీడపీడల యాజమాన్య పద్ధతులు, వ్యవసాయ ప్రదర్శన, నిపుణుల ప్రసంగాలు ఉంటాయన్నారు. రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోఆర్డినేటర్ వరప్రసాద్‌రావు కోరారు.

## ఎస్‌బిఐ కస్టమర్ పాయింట్‌లో అగ్నిప్రమాదం

చిలకలూరిపేటటౌన్,నవంబర్29,ప్రభాతవార్త: పట్టణంలోని రామకృష్ణ దియేటర్ వెనుకున్న ఎస్‌బిఐ కస్టమర్ పాయింట్‌లో బుధవారం తెల్లవారు ఝామున కరెంట్ షార్ట్ సర్క్యూట్ కారణంగా కస్టమర్ పాయింట్‌లో ఉన్న కంప్యూటర్లు, ప్రింటర్లు అగ్నికి ఆహుతి అయ్యాయి. బొప్పూడి గ్రామానికి చెందిన నాగూర్‌వలి అనే వ్యక్తి కస్టమర్ పాయింట్‌ను నడుపుతున్నారు. ప్రమాద విషయం తెలిసిన వెంటనే కౌంటర్‌లో ఉన్న డబ్బును వెంటనే తీసివేశారు. లేనిపక్షంలో బారీ నష్టమే జరిగిఉండేది. ఈ అగ్ని ప్రమాదంలో రూ 2లక్షల వరకు ఆస్తి నష్టం జరిగిఉండవచ్చునని అంచనా వేస్తున్నారు.

## అన్నదాన ప్రభువే శరణం అయ్యప్ప.

గురజాల క్రైమ్, నవంబర్ 29, ప్రభాతవార్త : పట్టణంలోని శ్రీముక్కంటేశ్వరస్వామి ఆలయంలో రాష్ట్రంలో ఎక్కడా చేయనివిధంగా సూరి గురుస్వామి ఆధ్వర్యంలో 90రోజులపాటు అయప్పమాలదారులకు మరియు భవాణి, శివమాలదారులు, ఆంజనేయస్వామి మాలదారులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయటం జరిగింది. 90రోజుల పాటు ముక్కంటేశ్వరస్వామి ఆలయంలో జరిగే అన్నదాన కార్యక్రమంలో సుమారుగా 350 నుండి 400 మంది మాలదారులు హాజరవ్వటం జరుగుతుంది. మాలదారణ చేసిన అయ్యప్పభక్తులు కఠిన నియమాలతో దీక్ష చేస్తారు. ఉదయాస్తన సంధ్యలతో స్వామికి పూజలు చేస్తూ ఏకభుక్తం తింటూ 41 రోజుల పాటు దీక్షను



కొనసాగిస్తారు. కఠిన నియమాలతో బిక్షకు అధిక ప్రాధాన్యం ఉంటుంది. దీనిని ఎక్కడబడితే అక్కడ చేయరాదు. దీనిని దృష్టిలో ఉంచుకొని సూరి గురుస్వామి స్వామి ముక్కంటేశ్వరస్వామి ఆలయంలో స్వాములకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయటం జరిగింది.

**90 రోజుల పాటు స్వాములకు అన్నదానం : సూరి గురుస్వామి**

గత 8 సంవత్సరాలుగా అయ్యప్ప మాలదారులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించటం జరుగుతుంది. ప్రతి సంవత్సరం 90రోజుల పాటు అన్నదాన కార్యక్రమం కొనసాగుతుంది. అక్టోబర్ 5వ తేదీ నుండి ప్రారంభమై జనవరి 1వ తేదీ వరకు కొనసాగుతుంది. ప్రతిరోజు 350 నుంచి 400 మంది వరకు స్వామిమాలదారులు హాజరవుతారు. ఒక్కరోజు అన్నదానానికే సుమారుగా రూ.8వేల ఖర్చు అవుతుంది. ముక్కంటేశ్వరస్వామి, అయ్యప్పస్వామి ఆశీస్సులు దాతల సహకారంతోనే ఈ కార్యక్రమాన్ని ద్విగిజయంగా నిర్వహించటం జరుగుతుందని తెలిపారు.

హిందూ ధర్మంలో అన్నదానం వలన కలిగే ప్రయోజనాలను సూరి గురుస్వామి ఈ విధంగా వివరించారు.

## రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే సామాజిక పెన్షన్లు పెంచాలి


కారంపూడి, నవంబరు 29 ప్రభాతవార్త: మండలంలో 2022-23 ఆర్థిక సంవత్సరంలో 15 గ్రామాల్లో 7 కోట్ల 25 లక్షల రూపాయలతో జరిగిన పనులపై బుధవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో సామాజిక తనిఖీ ప్రజావేదిక జరిగింది. సామాజిక తనిఖీ బృందం గత 15 రోజుల నుంచి గ్రామాల్లో జరిగిన పనులను పరిశీలించారు. నివేదికను సామాజిక బృందం ప్రజావేదికలో తెలిపారు. పనులపై ప్రాజెక్టు అధికారి జోసఫ్‌కుమార్ సంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామాల నుండి ఫీల్డు అసిస్టెంట్ల వద్ద రూ.42 వేలు రికవరీ విధించారు. పనుల్లో చిన్నచిన్న సమస్యలు తలెత్తుతాయని ఫీల్డ అసిస్టెంట్లు జాగ్రత్తలు పాటించాలని అన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ జి.శ్రీనివాసరెడ్డి, ఏపీడీఓ సురేంద్రకుమార్, ఏపీఓ ఏడుకొండలు, ఎస్‌ఆర్‌పీ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. పెదకూరపాడు, నవంబర్ 29 ప్రభాతవార్త : మండల పరిధిలోని ముస్సాపురం గ్రామంలో జగనన్నే ఆంధ్రప్రదేశ్‌కు ఎందుకు కావాలి కార్యక్రమాన్ని మండల వైకాపా కన్వీనర్ షరీఫ్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమం అమలుపరచడంలో, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడంలో దేశంలోనే నెంబర్-1గా ఉందని ఆయన అన్నారు. ఇంతటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన జగనే మనకు మళ్ళీ మళ్ళీ కావాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## కాకతీయ డిగ్రీ కాలేజ్ ఆధ్వర్యంలో స్వీప్ ప్రోగ్రాం

పెదకూరపాడు, నవంబర్ 29 ప్రభాతవార్త : శ్రీ కాకతీయ డిగ్రీ కాలేజ్ నందు బుధవారం స్వీప్ ప్రోగ్రాం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గ నోడల్ అధికారి జిల్లా అగ్రికల్చరల్ ఆఫీసర్ మురళీ, నియోజకవర్గ ఓటర్ల నమోదు అధికారి డి.నాగజ్యోతి, పెదకూరపాడు మండల సహాయ ఓటర్ నమోదు అధికారి జియా ఉల్ హక్కు, కార్యాలయ సిబ్బంది, పెదకూరపాడు గ్రామంలోని బిఎల్‌ఓలు, కాకతీయ విద్యాసంస్థల కరస్పాండెంట్ లలితబాబు, విద్యార్థులు, లెక్చరర్స్ పాల్గొన్నారు. వినుకొండ,నవంబర్29,ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం సామాజిక పెన్షన్లదారులకు ప్రస్తుతం ఇస్తున్న రూ. 2750ను రూ. 6వేలుకు పెంచాలని, వికలాంగులకు రూ. 7వేలుగా పెంచి ఇవ్వాలని సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శి ఏ. మారుతీ వరప్రసాద్ డిమాండ్ చేశారు. ఆ మేరకు పట్టణంలోని 30వ వార్డు పరిధిలోని పింఛనుదారుల నుంచి సంతకాల సేకరణ కార్యక్రమం సామాజిక పెన్షన్‌దారుల సంక్షేమ సంఘం సిపిఐ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న మారుతీ వరప్రసాద్ మాట్లాడుతూ పెరిగిన ధరల భారం మూలంగా ప్రస్తుతం అందిస్తున్న పెన్షన్లు వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు ఏ మాత్రం సరిపోవడం లేదన్నారు. పెన్షన్లు పెంచే వరకు సామాజిక పెన్షన్‌దారుల సంక్షేమ సంఘం సిపిఐ పోరాడుతుందని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు బూదాల శ్రీను, ఉలవలపూడి రాము, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## 'హామీ' పనులపై ప్రజావేదిక

కారంపూడి, నవంబరు 29 ప్రభాతవార్త: మండలంలో 2022-23 ఆర్థిక సంవత్సరంలో 15 గ్రామాల్లో 7 కోట్ల 25 లక్షల రూపాయలతో జరిగిన పనులపై బుధవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో సామాజిక తనిఖీ ప్రజావేదిక జరిగింది. సామాజిక తనిఖీ బృందం గత 15 రోజుల నుంచి గ్రామాల్లో జరిగిన పనులను పరిశీలించారు. నివేదికను సామాజిక బృందం ప్రజావేదికలో తెలిపారు.




పనులపై ప్రాజెక్టు అధికారి జోసఫ్‌కుమార్ సంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామాల నుండి ఫీల్డు అసిస్టెంట్ల వద్ద రూ.42 వేలు రికవరీ విధించారు. పనుల్లో చిన్నచిన్న సమస్యలు తలెత్తుతాయని ఫీల్డ అసిస్టెంట్లు జాగ్రత్తలు పాటించాలని అన్నారు.

## 'అర్హులందరికీ ఓటుహక్కు కల్పించాలి'

కారంపూడి, నవంబరు 29 ప్రభాతవార్త: ప్రజాస్వామ్య దేశంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు వేసే హక్కు ఉంటుందని తహశీల్దారు శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. బుధవారం ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు సిస్టమేటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్ట్రాల్ పార్టిసిపేషన్ (ఎస్‌వీఈఈపీ) కార్యక్రమం జరిగింది. తహశీల్దార్ కార్యాలయం వద్ద నుండి బీఎల్‌ఓలు, రెవెన్యూ సిబ్బంది, ఓటర్లు బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దారు శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరికీ ఓటుహక్కును కల్పించడం జరిగిందని అన్నారు. అర్హులైన పౌరులందరికీ ఓటు వేయమని




ప్రోత్సహిస్తూ ఎన్నికల సమయంలో సమాచారంతో కూడిన నిర్ణయం తీసుకోవడం ఎస్‌వీఈఈపీ యొక్క ప్రాథమిక లక్ష్యమని అన్నారు. డిసెంబరు 2, 3 తేదీల్లో బూత్‌స్థాయి అధికారులకు స్పెషల్ క్యాంప్‌డే నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. బూత్‌స్థాయి అధికారులు పోలింగ్ కేంద్రాలకు అందుబాటులో ఉండాలని, నూతన ఓటరఖ్లు నమోదు చేసుకోవాలన్నా, చేర్పులు, మార్పులు, తొలగింపులు ఏమైనా ఉన్నా డిసెంబరు 2, 3 తేదీలలో సంబంధిత బీఎల్‌ఓను సంప్రదించి అర్జీలు దాఖలు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి జోసఫ్‌కుమార్, ఈఓపీఆర్‌డీ సత్యప్రసాద్, డీటీ కీర్తి సుధాస్రవంతి, బాలయోగి గురుకుల విద్యార్థులు, పాల్గొన్నారు.

# ముగిసిన మహా కుంభాభిషేక ఉత్సవాలు

పొన్నూరు, నవంబరు 29,ప్రభాతవార్త: టెంపుల్ సిటీగా ప్రసిద్ధిగాంచిన స్వర్ణపురి పట్టణంలో వేంచేసియున్న శ్రీ సుందరవల్లీ రాజ్యలక్ష్మీ సమేత సాక్షి శ్రీభావనారాయణస్వామివారి దేవాలయంలో గత మూడు రోజులుగా జరుగుతున్న అష్టబంధన, మహాకుంభాభిషేక మహోత్సవాలు బుధవారంతో ముగిశాయి. గత రెండు రోజుల నుంచి అందుకు సంబంధించిన స్నపన తిరువంజనము, హోమాలు, శయ్యాధివాసము తదితర కార్యక్రమాలను అత్యంత భక్తిశ్రద్ధలతో, శాస్త్రోక్తంగా నిర్వహించారు.




బుధవారం ఉదయం సరిగ్గా ఉదయం 9.05నిముషములకు కళావాహనము, దేను దర్శనము, కుంభ దర్శనము, బ్రహ్మగోష్టి, మహాపూర్ణాహుతి కార్యక్రమాలు నిర్వహించారు. తొలుత హోమశాలలో ఉంచబడిన కలశాలను ఋత్విక్కులు పరివట్టములు ధరించి వేడుకగా దేవాలయంలోకి తీసుకొని ఇచ్చారు. ధ్వజస్థంభం వద్ద, తదితర ప్రదేశాలలో పూజాధికార్యక్రమాలు నిర్వహించారు. యాజ్ఞీకస్వామి దీవి ఫణికుమార్ యాజ్ఞీకత్వంలో, దేవాలయం అర్చకస్వాములు గోవర్ధనం రామకృష్ణ, పరాశరం రఘునాథబాబుల పర్యవేక్షణలో కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య, లక్ష్మీ సరస్వతి దంపతులు మహా కుంభాభిషేక కార్యక్రమాల్లో పాల్గొని తమ వంతు పాత్ర వహించారు. మహాకుంభాభిషేకం అనంతరం పూర్ణాహుతి కార్యక్రమం జరిగింది. ఉభదాతలుగా పేర్లు నమోదు చేయించుకొన్న దంపతులు పూర్ణాహుతి కార్యక్రమంలో పాల్గొని అగ్నిదేవునికి హోమద్రవ్యాలను సమర్పించి భక్తి ప్రపత్తులు చాటుకొన్నారు. ఉత్సవాలను తిలకించేందుకు వచ్చిన భక్తులు పెద్ద ఎత్తున అన్నసంతర్పణ కార్యక్రమం జరిగింది. వ్యవసాయ మార్కెట్‌యార్డు ఛైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు, ఎంపిపి భవనం పద్మలీల, వట్టిప్రోలు రంగారావు, అమిరినేని సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అసిస్టెంట్ కమిషనర్ ఆర్.రవణమ్మ, కార్యనిర్వహణాధికారులు తుల్లిమిల్లి శ్రీనివాస్, నిడమానూరి శ్రీనివాసరావు, బాపట్ల వెంకటేశ్వరరావుల నేతృత్వంలో ధర్మకర్తల మండలి సభ్యులు, భావదేవ మహాకుంభాభిషేక కమిటి సభ్యులు పులిపాక వెంకట సత్యసాయి వరప్రసాద్, సిహెచ్ఎల్ఎన్ ప్రభాకర్, గోపాలం రామనారాయణ్, కొల్లిపర శ్రీనివాస్, నాగసూరి ప్రతాప్‌కుమార్‌లు ఏర్పాట్లు చేశారు.

## రూరల్ స్టేషన్‌ను సందర్శించిన డిఎస్పీ జనార్ధనరావు



పొన్నూరు, నవంబరు 29,ప్రభాతవార్త: పొన్నూరు రూరల్ పోలీస్ స్టేషన్‌ను వార్షిక తనిఖీలలో భాగంగా బుధవారం తెనాలి డియస్పీ బి.జనార్ధనరావు సందర్శించారు. డియస్పీకి రూరల్ సీఐ మీసాల రాంబాబు, ఎస్సై బండ్ల భార్గవ్ ఘన స్వాగతం పలికారు. డియస్పీ బి.జనార్ధనరావు స్టేషన్‌లోని రికార్డులను పరిశీలించారు. స్టేషన్ ఆవరణను పరిశీలించారు. పెండింగ్ కేసుల గురించి ఎస్సైని అడిగి తెలుసుకొన్నారు. ప్రజలకు సత్వర సేవలు అందించాలని, ఫ్రెండ్లీ పోలీసింగ్‌గా ఉండాలన్నారు. రికార్డులను సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు.

## ఓటు హక్కుపై చైతన్యం కావాలి

పొన్నూరు, నవంబరు 29,ప్రభాతవార్త: ప్రతి ఒక్కరూ ఓటు నమోదు, నమోదైన ఓటును సద్వినియోగం చేసే విషయంలో చైతన్యం కావాల్సి అవసరం ఎంతైనా ఉందని తహశీల్దార్ ఎస్.శ్రీకాంత్ కేదార్‌నాథ్ అన్నారు. మండల పరిధిలోని వెల్లలూరు గ్రామంలో ఓటర్ల నమోదు, వినియోగంపై గ్రామంలో విద్యార్థులతో ప్లకార్డులు ధరించి ర్యాలీ నిర్వహించారు. అర్హులందరూ ఓటు హక్కు పొందాలని, పొందిన ఓటును సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఓటరుగా నమోదైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని, తద్వారా సమాజానికి మేలు చేసే నాయకుడిని ఎన్నుకోవాలని సూచించారు. ఎన్నికల కమీషన్ కూడా ఓటర్లలో చైతన్యం తెచ్చేందుకు అనేక



అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ మీషన్లపై కూడా ఓటర్లుకు అవగాహన కల్పిస్తుందన్నారు. డిసెంబర్ 2,3తేదీలలో ప్రత్యేక ఓటర్ల నమోదు కార్యక్రమం జరుగుతందని చెప్పారు. ప్రతి పోలింగ్ స్టేషన్‌లో ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు బూత్‌లెవల్ అధికారులు ఉండి ఓటర్ల నమోదు, చేర్పులు, మార్పులు, సవరణలకు సంబంధించి అర్జీలను స్వీకరిస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ఫీజు చెల్లింపు

పొన్నూరు, నవంబరు 29,ప్రభాతవార్త: మండల పరిధిలోని నండూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి పదోతరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు పరీక్ష ఫీజును గేరాడ్స్ ఫౌండేషన్ నిర్వాహకులు చెల్లించినట్లు ప్రధానోపాధ్యాయురాలు మనోరమ తెలిపారు. పదోతరగతిలో పాఠశాల నుంచి 46మంది విద్యార్థినీ విద్యార్థులు హాజరవుతున్నట్లు చెప్పారు. వీరికి సంబంధించిన ఫీజును గేరాడ్స్ ఫౌండేషన్ వారు చెల్లించారని తెలిపారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ ఛైర్మన్ అల్లడి



కనక రత్నం మాట్లాడుతూ పేద విద్యార్థులు చదువుకోవడానికి గేరాడ్స్ సంస్థ ఎప్పుడూముందుంటుందన్నారు. గ్రామీణ భారతీయ చైతన్యమే గేరాడ్స్ సంస్థ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్టీలు తానికొండ జయానంద్, గోళ్ళమూడి రాజేష్, అల్లడి సంతోషం, గేరా స్వరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమం, అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్

కొల్లిపర , ప్రభాతవార్త: కులమతాలకు అతీతంగా ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందించి,వారి జీవణ ప్రమాణాలు మెరుగు పరిచినట్లు ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అన్నారు.బుధవారం మండల పరిధిలోని వల్లభాపురంలో నూతనంగా నిర్మించిన సచివాలయాన్ని..హెల్త్ వెల్‌నెస్ సెంటర్ భవనాన్ని స్థానిక ప్రజా ప్రతినిధులతో కలసి ప్రారంభించిన అనంతరం జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు.మండల కన్వీనర్ అవుతు పోతిరెడ్డి అద్యక్షతన జరిగిన సభలో శివకుమార్ ప్రసంగిస్తూ సచివాలయం వ్యవస్థ ద్వారా ఎటువంటి అవినీతిలేకుండా ప్రభుత్వ పథకాలు నేరుగా



లబ్ధిదారులకు అందిస్తున్నట్లు తెలియజేసారు.సంక్షేమం..అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం అన్నారు.ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పేద ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రతి పట్టణంలో ప్రతి గ్రామంలో ప్రజల అవసరాలను తీర్చేందుకు సచివాలయాలను..వెల్‌నెస్ సెంటర్..రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేయిటం జరిగిందన్నారు సర్పంచ్‌లు వల్లభాపురం నిర్మల,జి.జమున,తెనాలి మార్కెట్ యార్డు ఛైర్మన్ అవుతు సీత,ఎంపిపి భీమవరపు పద్మావతి,మండల ఉపాధ్యక్షుడు అద్దంకి బోసుబాబు,తహశీల్దార్ నాంచారయ్య,ఎంపిడిఓ విజయలక్ష్మీ,మండల వైద్యాధికారి లక్ష్మీసుధ,ఎంపీటీసీలు కేశన రజని,దానబోయిన సర్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# సబ్‌జైలుకి భూమిపూజ

తెనాలి, నవంబర్ 29, ప్రభాత వార్త : బ్రిటీష్ కాలంలో నిర్మించిన తెనాలి సబ్ జైలు జీర్ణావస్థకు చేరుకున్న నేపథ్యంలో అనేక మార్లు ప్రతిపాదనలు వచ్చినా ఎట్టకేలకు బుధవారం సబ్ జైలు పున:నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమాన్ని చేపట్టారు. రాష్ట్ర హోంశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ హరీష్‌కుమార్ గుప్తా ముఖ్య అతిధిగా పాల్గొని శంఖుస్థాపన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. రూ.3.30లక్షలతో అధునాతనంగా సబ్‌జైలును నిర్మించనున్న నేపథ్యంలో ప్రస్తుతం జైలులో ఉన్న




ఖైదీలను గుంటూరు, తదితర ప్రాంత జైళ్ళకు తరలించనున్నట్లు సమాచారం. సబ్‌జైలు నిర్మాణ భూమిపూజ కార్యక్రమంలో గుంటూరు రేంజ్ డిఐజి వరప్రసాద్ జిల్లా సబ్‌జైళ్ళ అధికారి వీరేంద్రప్రసాద్, డిఎస్పీ బి.జనార్ధనరావు, పట్టణ సిఐలు చంద్రశేఖర్, వెంకట్రావు, రమేష్‌బాబు, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## చిటీల మోసం కేసులో దంపతులకు జైలు,జరిమానా

తెనాలి, నవంబర్ 29, ప్రభాత వార్త : చీటీల మోసం కేసులో సయ్యద్ ఇబ్రహీం, సయ్యద్ షర్మిల దంపతులకు గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి జి.వి.ఎస్.బి.జి.పార్ధసారధి నాలుగు సంవత్సరాలు జైలు శిక్ష, లక్ష రూపాయలు జరిమానా విధిస్తూ బుదవారం తీర్పునిచ్చారు. పోలీసులు వివరించిన కేసు పూర్వ పరాలు ఇలా ఉన్నాయి. పట్టణ ఒన్‌టౌన్ లిమిట్స్‌లోని చినరావూరు తోట ప్రాంతంలో చిల్లరి కొట్టు పెట్టుకుని జీవిస్తూ అతని వద్దకు వచ్చిన వారిని చీటీల పేరుతో సభ్యులుగా చేర్చుకుని కొంత కాలం సజావుగా చీటీలు చెల్లిస్తూ సభ్యుల నమ్మకాన్ని పొందిన సయ్యద్ ఇబ్రహీం, సయ్యద్ షర్మిల దంపతులు 2016లో రూ.17.88,000లు మేరా సభ్యులకు చెల్లించకుండా ఆ ప్రాంతం నుండి పరారయ్యారు. ఈ నేపథ్యంలో చీటీలు వేసిన వారు ఒన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా అప్పటి ఒన్‌టౌన్ ఎస్సై కాటూరి వెంకటేశ్వరరావు కేసు నమోదు చేశారు. ఈ కేసును బాధితులు తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎం.డి.సుల్తాన్ సిరాజుద్దీన్ తమ వాదనలు వినిపించారు. ఎట్టకేలకు బుధవారం గుంటూరు జిల్లా కోర్టులో జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.వి.ఎస్.బి.జి.పార్ధసారధి సయ్యద్ ఇబ్రహీం, సయ్యద్ షర్మిల దంపతులకు నాలుగు సంవత్సరాలు జైలు శిక్ష, లక్ష రూపాయలు జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. కాగా ఈ కేసులో 34మంది బాధితులు తమకు జరిగిన నష్టాన్ని, కష్టాన్ని కోర్టుకు విన్నవించినట్లు సమాచారం.

## గ్యార్మీ జరుపుకోవడం అభినందనీయం

తెనాలి, నవంబర్ 29, ప్రభాత వార్త : గ్యార్మీపండుగ సాంప్రదాయ ప్రాధాన్యత క్రమంలో స్నేహపూర్వక వాతావరణంలో అందరిని కలుపుకుని పండుగను జరుపుకోవడం అభినందనీయమని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. స్థానిక 23వ వార్డు చంద్రబాబు నాయుడు కాలనీలో 5వ లైనులో బుధవారం హజరత్ మహబూబ్ సుభాని గ్యార్మీపండుగ వేడుకలను డాక్టర్ కె.శివశంకర్, షేక్ కరిమల్లా, షేక్ నాగూర్‌ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా



పేదలకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ముఖ్య అతిధిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలపాటి మాట్లాడుతూ పండుగ సాంప్రదాయ వేడుకను స్నేహపూర్వకంగా పరస్పర సహకారంతో జరుపుకోవడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ విభాగం నాయకులు మహ్మద్ ఖుద్దూస్, మండల పార్టీ అధ్యక్షులు కేసన కోటేశ్వరరావు, ఫణిదపు దుర్గాప్రసాద్, షేక్ నాజర్, కందుల వేణువర్ధన్, చల్లగాలి శివశంకర్‌రాజు, కుదరవల్లి శ్రీనివాసరావు, వేముల రాజేష్, దేవరకొండ మంగయ్య, షేక్ జానీ, గల్లా ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక భావనకు అన్నమయ్య సంకీర్తనకు విడదీయని బంధం

తెనాలి, నవంబర్ 29, ప్రభాత వార్త : ఆధ్యాత్మిక భావనకు అన్నమయ్య సంకీర్తనకు విడదీయని అనుబంధం ఉందని ఆ దిశగా సమాజంలో ఆధ్యాత్మిక చింతనను పెంపొందించే కార్యచరణలో అన్నమయ్య ఉచిత సంకీర్తనా శిక్షణా కార్యక్రమాన్ని ఓ కార్యచరణతో ముందుకు



తీసుకువెళుతున్నామని శ్రీ వెంకటేశ్వర అన్నమాచార్య సంకీర్తనా బృందం కన్వీనర్ కొండపి శ్రీనివాసరావు అన్నారు. బుధవారం సాయంత్రం స్థానిక బోసురోడ్డులోని శ్రీవాసవి మాత ఆలయ ప్రాంగణంలో గల శ్రీరమాసహిత సత్యనారాయణస్వామి వారి దేవస్థాన మండపం నందు ఉచిత అన్నమాచార్య సంకీర్తనా శిక్షణా కార్యక్రమాన్ని కొండపి వసుంధర ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ శిక్షణా తరగతుల్లో లక్కరాజు కనకదుర్గ, మాజేటి వాసవి, అందే రాజేశ్వరి, అందేతన్మయి, అనిత మాధవి, నాగలక్ష్మీ, గుబ్బా లక్ష్మీకుమారి, సావిత్రి, వాసవి తదితర 18మంది సంకీర్తనాభిలాషులు శిక్షణా కార్యక్రమంలో రాగతాళయుక్తంగా అన్నమాచార్య కీర్తలను గురు ఉపదేశం మేరకు ఆలపించారు. ఈ కార్యక్రమాన్ని సంస్థ కన్వీనర్ కొండపి శ్రీనివాసరావు, సభ్యులు అందేబాల చంద్రమౌళి పర్యవేక్షించారు.

## 4వ వార్డు, 5వ సచివాలయ పరిధిలో రూ.14కోట్ల మేర సంక్షేమం పంపిణీ

### మున్సిపల్ ఛైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక

తెనాలి, నవంబర్ 29, ప్రభాత వార్త : రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిజీవో ఎం.ఎస్.07ప్రకారం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల్లో లబ్ధిదారులకు నేరుగా నగదు బదిలీ, నగదు రహిత పథకాలు ప్రాధాన్యత పథకాల వివరాలను ఆయా సచివాలయాల ప్రాంగణంలో బోర్డులు ఏర్పాటు




చేయాలన్న నిబంధనల మేరకు బుధవారం 4వ వార్డు పరిధిలో నందులపేటలోని 5వ సచివాలయం ప్రాంగణంలో గడచిన నాలుగున్నర సంవత్సరాల్లో పంపిణీ చేసిన సంక్షేమం వివరాలను ప్రకటించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ 4వ వార్డు పరిధిలో 5వ సచివాలయం ద్వారా రూ.14కోట్ల మేరా లబ్ధిదారులకు సంక్షేమ ఫలాలు అందాయన్నారు. అదే విధంగా అర్హత ఉంది ఇతర కారణాల వల్ల సంక్షేమ ఫలాలు పొందని వారు మరలా ఆయా సచివాలయ పరిధిలో దరఖాస్తు చేసుకునే అవకాశాని న వినియోగించుకోవాలని కోరారు. వైఎస్ఆర్‌సిపి పట్టణ అధ్యక్షులు మద్దాలి శేషాచలం,వార్డు స్థాయి నాయకులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, పాల్గొన్నారు.

# రాష్ట్ర అభివృద్ధి టిడిపితోనే సాధ్యం : కన్నా

సత్తెనపల్లి, నవంబర్ 29 ప్రభాతవార్త : రాష్ట్ర అభివృద్ధి టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడుతోనే సాధ్యమని టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. పట్టణంలోని 18వ వార్డులో బుధవారం రాత్రి బాబు ష్యూరిటీ - భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ వైకాపా అధికారంలోకి వచ్చాక ప్రజలపై భారాలు మోపడం తప్ప చేసిన అభివృద్ధి ఏదీ లేదన్నారు. అమరావతి రాజధానిగా కొనసా గాలన్నా, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు లభించాలన్నా టిడిపి, జనసేన ప్రభుత్వం అధికారంలోకి



రావాలన్నారు. సైకో జగన్‌ను సాగనంపాలన్నారు. తెలుగుదేశం, జనసేన ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమన్నారు. తెలుగుదేశం మినీ మేనిఫెస్టో పథకాలను ప్రజలకు వివరించారు. కరపత్రాలను నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రజలకు పంపిణీ చేశారు. ముందుగా వడ్డవల్లి పోతేరమ్మ గుడిలో కన్నా టిడిపి నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ ఛైర్మన్ ఎల్లినేడి రామస్వామి, చౌట శ్రీనివాసరావు, కటకం రామకృష్ణ, ఆతుకూరి నాగేశ్వరరావు, నూర్‌బాషా జానీబాబు, పూజల వెంకట కోటయ్య, భీమినేని వందనాదేవి, గొర్రెపాటి సుశీల, బాపయ్య, కంబాల వెంకటేశ్వరరావు, మార్కెట్ రాజు, పోట్ల ఆంజనేయులతో పాటు అంబికా, మక్కపాటి రామచంద్రరావు, అల్లా అమరేశ్వరరావు, రజిని, మారెళ్ళ మల్లేశ్వరరావు, ప్రకాష్, వడ్డవల్లి వలి యూత్ సభ్యులు అబ్దుల్ నబి, సుబ్బారావు, పమిడి రామదుర్గ, టిడిపి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజలు రోడ్డు వేశారు...మరొకరు రోడ్డును ధ్వంసం చేశారు

సత్తెనపల్లి, నవంబర్ 29 ప్రభాతవార్త : కార్తీకమాసంలో ప్రతి ఒక్క సామాజికవర్గం వారు వన భోజనాలు ఏర్పాటు చేసుకొని సుదూర ప్రాంతంలో ఉన్న వారు సైతం ఆ కార్యక్రమానికి వచ్చి ఎంతో ఆప్యాయతతో పలకరింపులు, ఆ వర్గ అభివృద్ధికి ఏం చేస్తే బాగుంటుందో వాటి గురించి చర్చించి నిర్ణయాలు తీసుకుంటారు. అదే కోవలో సత్తెనపల్లి నియోజకవర్గంలోని ఒక సామాజికవర్గం వారు వన భోజనాలు ఒక ప్రాంతంలో ఏర్పాటు చేయడానికి నిర్ణయించుకొని ఒక్కడికి వెళ్ళడానికి రోడ్డు




గుంతలమయంగా ఉంటే తమ సొంత డబ్బులు ఖర్చుపెట్టి రోడ్డు ఏర్పాటు చేసుకున్నారు. ఇది సహించలేని మన మంత్రి ఈర్ష్యతో, అసూయతో, ద్వేషంతో ఆ రోడ్డును ఏ విధంగా జెసిబితో ధ్వంసం చేయించారో చూడండి. వైకాపా అధికారం చేపట్టగానే దాదాపు రూ.8 కోట్ల విలువైన ప్రజావేదికను కూల్చారు. అదే విధంగా రాజధాని అమరావతి అని 2019 ఎన్నికల ముందు నమ్మబలికి అధికారంలోకి వచ్చిన తర్వాత అమరావతి రాజధానిని సర్వనాశనం చేశారు. ఇది ఏమిటి అని ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు పెట్టారు. వైకాపా ప్రభుత్వం ఏ సామాజిక వర్గాన్ని వదిలిపెట్టకుండా అణగదొక్కారు. ఎస్సీలపై దౌర్జన్యాలు, మానభంగాలు, హత్యలు, బీసీ వర్గాలను హత్యలు చేసి భయభ్రాంతులకు గురి చేశారు. కాపులను ఆర్థికంగా అణగదొక్కి, ఉద్యోగాలు రాకుండా, వ్యాపారాలు చేయనివ్వకుండా, కాపు కార్పోరేషన్‌ని నిర్వీర్యం చేశారు. పెత్తందార్లకు కొమ్ముకాస్తూ, అణగారిన వర్గాల వారిని తొక్కిపెట్టారు. కాబట్టి ప్రతి సామాజిక వర్గా నాయకులారా ఆలోచించండి. మళ్ళీ వైకాపాకి ఓటు వేస్తే మన జీవితాలు సర్వనాశనమవుతాయి. మన పిల్లల భవిష్యత్తు ఉద్యోగాలు లేక అంధకారంలోకి నెట్టబడతారు. అందుకే ఆలోచించి ఓటు వేయండి. వైకాపాకి బుద్ధి చెప్పండి. తస్మాత్ జాగ్రత్త అని పల్నాడు జిల్లా తెలుగుదేశంపార్టీ అధికార ప్రతినిధి కంభాల వెంకటేశ్వరరావు తెలియజేశారు.

## ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలి : కమిషనర్

సత్తెనపల్లి, నవంబర్ 29 ప్రభాతవార్త : పట్టణంలోని శ్రీ బాబా గురుదేవ్ డిగ్రీ కాలేజ్ నందు బుధవారం స్వీప్ కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ కమిషనర్ కె.షమ్మీ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఓటు వజ్రాయుధమని, ఓటు యొక్క విలువ, దాని ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేశారు. 18 సంవత్సరాలు వయస్సు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు తప్పకుండా నమోదు చేసుకోవాలన్నారు. దాని మనవంతు హక్కుగా




ప్రజాస్వామ్య పరిపాలన ప్రభుత్వం కొరకు ఉపయోగించాలన్నారు. ఓటర్‌గా నమోదు కానీ వారు ఉంటే వెంటనే సైట్‌లో నమోదు అవ్వాలని, అంతేకాకుండా ప్రతి ఒక్కరూ ఓటర్ల లిస్ట్‌లో తమ యొక్క పేర్లని సరి చూసుకోవాలన్నారు. మండల తహశీల్దార్ సురేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పంచారామాల క్షేత్రాల దర్శనం కోసం ప్రత్యేక బస్ సర్వీసులు

సత్తెనపల్లి, నవంబర్ 29 ప్రభాతవార్త : సత్తెనపల్లి బస్‌స్టేషన్ పంచారామాల క్షేత్రాల దర్శనం కోసం ప్రత్యేక బస్ సర్వీసును నడుపుతున్నట్లు డిపో మేనేజర్ జి.ఎస్.వి.వి.కుమార్ బుధవారం తెలియజేశారు. డిసెంబర్ 3వ తేదీ ఆదివారం రాత్రి 7 గంటలకు సత్తెనపల్లి డిపో నుండి బస్సు బయల్దేరుతుందన్నారు. కావున సత్తెనపల్లి, పరిసర ప్రాంత భక్తులు, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డిపో మేనేజర్ జి.ఎస్.వి.వి.కుమార్ తెలియజేశారు.

## వైకాపా నేత ప్రభాకర్‌ను పరామర్శించిన ఎంపి ఆళ్ల

సత్తెనపల్లి, నవంబర్ 29 ప్రభాతవార్త : పట్టణానికి చెందిన వైకాపా సీనియర్ నాయకులు గార్లపాటి ప్రభాకర్ ప్రమాదవశాత్తు క్రిందపడి గాయపడ్డారు. విషయం తెలుసుకున్న రాజ్యసభసభ్యులు ఆళ్ళ



అయోధ్యరామిరెడ్డి బుధవారం వారి స్వగృహానికి వెళ్ళి ప్రభాకర్‌ను పరామర్శించారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అయోధ్యరామిరెడ్డి వెంట స్థానిక వైకాపా నాయకులు ఉన్నారు.

## బాల్యవివాహాలు చట్టరీత్యా నేరం

ఈవోఆర్‌డి పూర్ణశంకరరావు

కొల్లిపర,నవంబరు 29 ప్రభాతవార్త: బాల్యవివాహాలు చట్టరీత్యా నేరమని..ఆడపిల్లలకు 18 సంవత్సరాలు నిండిన తర్వాతే వివాహం చేయాలని ఈవోఆర్‌డి పూర్ణశంకరరావు అన్నారు.బుధవారం మండల పరిధిలోని చక్రాయపాలెంలో జెండ్ అధారిత హింసకు వ్యతిరేకంగా ప్రజా



ప్రతినిధులు,అధికారులు ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా పూర్ణశంకరరావు మాట్లాడుతూ మగపిల్లలతో సమానంగా ఆడపిల్లలను చదివిం చాలన్నా రు.డీఆర్‌డీఏ ప్రియదర్శిని మాట్లాడుతూ గృహహింసను అరికట్టాలన్నారు.చిన్నవయస్సులో వివాహం చేస్తే ఇబ్బందులకు గురి కావాల్సి వస్తుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు చందు బాబూరావు,సిద్దెల చంద్రబోసు,పంచాయతీ కార్యదర్శి మృత్యుంజయరావు,సచివాలయ సిబ్బంది,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుందాం

## జగ్గయ్యపేట సచివాలయాల కన్వీనర్ తుమ్మేపల్లి నరేంద్రరావు

**జగ్గయ్యపేట, నవంబర్ 29, ప్రభాతవార్త** :ఆంధ్రప్రదేశ్‌లో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అద్వితీయంగా నిరంతరంగా నిర్వహించటం పరమావధిగా ముఖ్యమంత్రి వైఎస్



జగన్మోహనరెడ్డి పరిపాలన కొనసాగుతోందని తిరిగి జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకునేందుకు ప్రతి ఒక్కరూ పరిశ్రమించాలని జగ్గయ్యపేట పట్టణ సచివాలయాల కన్వీనర్ తుమ్మేపల్లి నరేంద్రరావు పిలుపునిచ్చారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని 8వ సచివాలయం పరిధిలో గల శ్రీరంగనాయకస్వామి బజార్‌లో ప్రభుత్వవిప్, టిటిడి బోర్డు డైరెక్టర్, ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను ఆదేశాలతో బుధవారం ఏపి నీడ్స్ జగన్ సభ నిర్వహించారు. సభలో సచివాలయాల కన్వీనర్ నరేంద్రరావుతోపాటు మున్సిపల్ వైస్‌చైర్మన్ తుమ్మల ప్రభాకర్, కౌన్సిలర్ కాటగాని శివకుమారి నరసింహారావు పాల్గొని జగన్మోహనరెడ్డి అమలుచేసిన పథకాల గురించి వివరిస్తూ తిరిగి జగనన్ననే ముఖ్యమంత్రిని చేసుకోవాలని విజ్ఞప్తిచేశారు. నాలుగున్నరేండ్ల పరిపాలనలో రూ.19 కోట్ల లబ్ధి చేకూరిందని, మంచిచేసే ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. సభలో పార్టీ నాయకులు చెరుకుమల్లి రాంబాబు, మునిని రాజ్యలక్ష్మి, లాహోరి బద్దూనాయక్, యేసుపోగు కృపారావు, ఆవాల భవానీప్రసాదు, గొల్లపూడి ముక్తేశ్వరరావు, షేక్ మునిహేరా, ఉప్పెల్లి అఃల్ తదితర నాయకులు పాల్గొన్నారు.

**ఓటిపి చెపుతారా లేదా...**

ఓటర్ల పరిశీలన పేరుతో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని, ఇంటింటికి తిరిగి ప్రజల వ్యక్తిగత వివరాలు సేకరిస్తూ ఓటిపి నెంబర్ వచ్చింది చెప్పండంటూ ప్రజలను ఇబ్బందులు పెడుతున్నారని వైఎస్ఆర్‌సిపి నాయకులు బుధవారం స్థానిక సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదుచేశారు. కాగా పట్టణంలో విప్ ఉదయభాను ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రాజన్న ఉచిత భోజన కార్యక్రమం బుధవారానికి 120వ రోజుకు చేరుకోగా 1420 మంది భోజనంచేసి తమ ఆకలి తీర్చుకున్నారు.



# 2,900 కి.మీ మైలురాయి చేరుకున్న 'యువగళం'

## - కల్లుగీత, కొబ్బరి దింపు కార్మికులకు బీమా కల్పిస్తామని లోకేష్ హామీ

**అమరావతి, నవంబర్ 29, ప్రభాతవార్త** ప్రతినిధి: రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డి అరాచక పాలనను అంతమొందించటమే లక్ష్యంగా సాగుతున్న తన పాదయాత్ర బుధవారం ముమ్మడివరం నియోజకవర్గం ఐ.పోలవరం మండలం పాత ఇంజరం వద్ద 2,900 కి.మీ మైలు రాయి చేరుకోవటం ఆనందంగా ఉందని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు.. ఈసందర్భంగా కల్లుగీత, కొబ్బర దింపు కార్మికులకు బీమా అమలు చేస్తామని ఆయన హామీ నిచ్చారు. ఈమేరకు శిలాఫలకాన్ని లోకేష్ ఆవిష్కరించారు.. దీంతో కోనసీమలోని వేలాది కార్మికులకు మేలు జరుగుతుందని లోకేష్ పేర్కొన్నారు.

# టిడిపి అధికారంలోకి రావడంతోనే ప్రజలపై భారం లేకుండా సంక్షేమ పాలన

## - టిడిపి జాతీయ కోశాధికారి, మాజీఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్

**జగ్గయ్యపేట, నవంబర్ 29, ప్రభాతవార్త :** ప్రజలపై రకరకాల భారాలను మోపుతూ, అప్పులు చేసి ప్రతి ఒక్కరిపై రుణభారం పెంచుకుంటూ పోతున్న జగన్మోహనరెడ్డి ప్రభుత్వంను గద్దెదింపి తెలుగదేశం పార్టీ ప్రభుత్వం అధికారంలోకి రావటంతోనే ప్రజలపై ఎలాంటి భారం లేకుండా సంక్షేమ పాలన అందించటం జరుగుతుందని టిడిపి జాతీయ కోశాధికారి, మాజీఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని 64, 65 పోలింగ్ బూతుల పరిధిలో గల సంపూర్ణ రజిత శ్రీమహాలక్ష్మి ఆలయ వీధిలో బుధవారం జరిగిన బాబూ షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్న టిడిపి శ్రేణులతో కలిసి రాజగోపాల్ ఇంటింటికి తిరిగి ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాల గురించి, చంద్రబాబు పరిపాలనాదక్షత గురించి అవగాహన కలిగిస్తూ ప్రతి ఇంటికి వెళ్ళి ఆత్మీయంగా పలకరించి, కరపత్రాలు అందిస్తూ వాస్తవాలు గమనించి చంద్రబాబుకు మద్దతునివ్వాలని కోరారు. ఈసందర్భంగా రాజగోపాల్ మాట్లాడుతూ నిత్యావసర వస్తువుల ధరలు, గ్యాస్, ఇంటి పన్ను, చెత్తపన్ను అంటూ ప్రభుత్వం సామాన్యుడిపై పెనుభారం మోపుతోందని మండిపడ్డారు. పెరిగిన ఖర్చులతో మధ్యతరగతి కుటుంబాలు, పేదలు జీవించటం కష్టంగా మారిందన్నారు. చంద్రబాబు అధికారంలోకి రావటంతోనే ఏడాదికి మూడు గ్యాస్ సిలెండర్లు ఉచితంగా అందిస్తామన్నారు. జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత 9 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచారని, కరెంటు బిల్లు పట్టుకుంటే షాక్ కొట్టేవిధంగా మారిపోయిందని విమర్శించారు. రాష్ట్రంలో కొనసాగుతున్న రాక్షస పరిపాలనను ప్రజలు నమ్మటం లేదని, వైసిపి ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చటంలో ఘోరంగా విఫలమైందని, రాబోవు ఎన్నికల్లో ఈప్రభుత్వం పతనం కావటం ఖాయమని అన్నారు.



బాబూ షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో పార్టీ శ్రేణులతో టిడిపి జాతీయ కోశాధికారి, మాజీఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్, టిడిపి నాయకులు.

# సీమ మీదుగా తిరిగే రైళ్లు భారీ స్థాయిలో దారి మళ్లింపు

**గుంతకల్లు రైల్వే, నవంబర్ 29 ప్రభాతవార్త** రాయలసీమలో నైరుతి రైల్వే బెంగుళూరు డివిజన్‌లో జరుగుతున్న రైలు మార్గం అభివృద్ధి పనుల నేపథ్యంలో దక్షిణాదివైపు రాకపోకలు సాగించే అనేక రైళ్లను వివిధ మార్గాల ద్వారా దారి మళ్లించి నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.

**పెనుకొండ-నాగసముద్రం-ధర్మవరం మీదుగా మళ్లించిన రైళ్లు :** బెంగుళూరు నుంచి న్యూ ఢిల్లీ వెళ్లే మధ్య నెంబర్ 12627 కర్ణాటక సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌తోపాటు, బెంగుళూరు నుంచి హజరత్ నిజాముద్దీన్ వెళ్లే నెంబర్ 22691 రాజధాని ఎక్స్‌ప్రెస్‌ను, మైసూర్ నుంచి బాగల్ కోట్ వెళ్లే నెంబర్ 17307 బసవ ఎక్స్‌ప్రెస్ రైళ్లను డిసెంబర్ 01 నుంచి ఫిబ్రవరి 01 వరకు పెనుకొండ, నాగసముద్రం, ధర్మవరంల మీదుగా మళ్లించారు. అలాగే బెంగుళూరు నుంచి ముంబై వెళ్లే నెంబర్ 11302 ఉద్యాన్ ఎక్స్‌ప్రెస్, బెంగుళూరు నుంచి భువనేశ్వర్‌వెళ్లే నెంబర్ 18464 ప్రశాంతి ఎ క్స్ ప్రెస్‌ను డిసెంబర్ 1 నుంచి జనవరి 21 వరకు ఈ మార్గం మీదుగా మళ్లించారు. వీటితోపాటు న్యూఢిల్లీ నుంచి బెంగుళూరు వెళ్లే నెంబర్ 12628 కర్ణాటక సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌ను, హజరత్ నిజాముద్దీన్ నుంచి బెంగుళూరు వెళ్లే నెంబర్ 22692 రాజధాని ఎక్స్‌ప్రెస్ రైళ్లను డిసెంబర్ 01 నుంచిజనవరి 30 వరకు, ముంబై నుంచి బెంగుళూరు వెళ్లే నెంబర్ 11301 ఉద్యాన్ ఎక్స్‌ప్రెస్‌ను, బాగల్ కోట్ నుంచి మైసూర్ వెళ్లే నెంబర్ 17308 బసవ ఎక్స్‌ప్రెస్‌ను, భువనేశ్వర్ నుంచి బెంగుళూరు వెళ్లే నెంబర్ 18463 ప్రశాంతి ఎక్స్‌ప్రెస్‌ను, బెంగుళూరు నుంచి నాందేడ్ వెళ్లే నెంబర్ 16593 నాందేడ్ ఎక్స్‌ప్రెస్‌ను డిసెంబర్ 1 నుంచి జనవరి 31 వరకు, ప్రతి బుధవారాల్లో యశ్వంతపూర్ నుంచి గోరఖ్ పూర్‌కు బయల్దేరే నెంబర్ 22534 గోరఖ్ పూర్ ఎక్ స్ప్రెస్‌ను, డిసెంబర్ 06, 13, 20, 27, జనవరి 03, 10, 17, 24, 31, ప్రతి మంగళవారాల్లో గోరఖ్‌పూర్ నుంచి యశ్వంతపూర్‌కు డిసెంబర్ 05, 12, 19, 26, జనవరి 02, 08, 16, 23, 30 తేదీల్లో బయల్దేరే నెంబర్ 15023 ఎక్స్‌ప్రెస్‌ను, ప్రతి గురువారం యశ్వంతపూర్ ను ంచి గోరఖ్ పూర్‌కు బయల్దేరే నెంబర్ 15024 ఎక్స్‌ప్రెస్‌ను డిసెంబర్ 07, 14, 21, 28, జనవరి 04, 11, 18, 25 తేదీల్లో ఈ మార్గం మీదుగా మళ్లించారు. వీటితోపాటు ప్రతి ఆదివారం బెంగుళూరు నుంచి జోద్‌పూర్‌కు బయల్దేరే నెంబర్ 16534 వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను డిసెంబర్03, 10, 17, 24, 31, జనవరి 07, 14, 21, 28, తేదీల్లోను, ప్రతి శుక్రవారం బెంగుళూరు నుంచి అజ్మీర్‌కు బయల్దేరే నెంబర్ 16532 వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను డిసెంబర్ 01, 08, 15, 22, 29, జనవరి 05, 12, 19, 26 తేదీల్లో యశ్వంతపూర్, అరిసికెర, హుబ్లీల మీదుగా మళ్లించారు. ప్రతి ఆదివారం యశ్వంతపూర్ నుంచి అహ్మదాబాద్‌కు బయల్దేరే నెంబర్ 22690 వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను డిసెంబర్ 03, 10, 17, 24, 31, జనవరి 07, 14, 21, 28 తేదీల్లో యశ్వంతపూర్, జోలార్‌పేట, రేణిగుంట, గుంతకల్లు మీదుగా, ప్రతిశుక్రవారం కోయంబత్తూరు నుంచి రాజ్‌కోట్‌కు బయల్దేరే నెంబర్ 16614 వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను డిసెంబర్ 01, 08, 15, 22, 29, జనవరి 05, 12, 19, 26, తేదీల్లో ప్రతి ఆదివారం ట్యూటికోరిన్ నుంచి ఒఖాకు బయల్దేరే నెంబర్ 19567 వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను డిసెంబర్ 03, 10, 17, 24, 31, జనవరి 07, 14, 21, 18 తేదీల్లోను కోయంబత్తూరు-ముంబై ఎల్‌టిటిలో మధ్య తిరిగే నెంబర్ 11014 కుర్లా డైలీ ఎక్స్‌ప్రెస్ డిసెంబర్ 01 నుంచి ఫిబ్రవరి 01 వరకు సేలం, జోలార్ పేట్, రేణిగుంట, గుంతకల్లు మీదుగా మళ్లించారు. ప్రతి శనివారం తిరువనంతపురం నుంచి ముంబై వెళ్లే నెంబర్ 16332 వీక్లీఎక్స్‌ప్రెస్‌ను డిసెంబర్ 02, 09, 16, 23, 30, జనవరి 06, 13, 20, 27 తేదీల్లో తిరుపుత్తూరు, జోలార్ పేట్, రేణిగుంట, గుంతకల్లు మీదుగా మళ్లించారు. మైసూర్ నుంచి హుబ్లీ వెళ్లే నెంబర్ 16592 హంపి డైలీ ఎక్స్‌ప్రెస్‌ను నవంబర్ 30 నుంచి ఫిబ్రవరి 01 వరకు యశ్వంతపూర్, అరిసికెర, చిక్‌జాజూర్, రాయదుర్గం, బళ్లారి కంటోన్‌మెంట్‌ల మీదుగా మళ్లించారు. ప్రతి సోమవారం అజ్మీర్ నుంచి బెంగుళూరుకు బయల్దేరే నెంబర్ 16531 వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను డిసెంబర్ 04, 11, 18, 25, జనవరి 01, 08, 15, 22, 29 వరకు, ప్రతి బుధవారం జోధ్‌పూర్ నుంచి బెంగుళూరుకు బయల్దేరే నెంబర్ 16533 జోద్‌పూర్ ఎక్స్‌ప్రెస్‌ను నవంబర్ 30, డిసెంబర్ 06, 13, 20, జనవరి 03, 10, 17, 24 తేదీల్లో హుబ్లీ, అరిసికెర, యశ్వంతపూర్‌ల మీదుగా మళ్లించారు. ప్రతి మంగళవారం అహ్మదాబాద్ నుంచి యశ్వంతపూర్‌కు బయల్దేరే నెంబర్ 22689 వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను డిసెంబర్ 05, 12, 19, 26 జనవరి 02, 09, 16, 23, 30 తేదీల్లో గుంతకల్లు, రేణిగుంట, జోలార్ పేట్, యశ్వంతపూర్‌ల మీదుగా, ప్రతి ఆదివారం రాజ్‌కోట్ నుంచి కోయంబత్తూరుకు బయల్దేరే నెంబర్ 16613 వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను డిసెంబర్ 03, 10, 17, 24, 31, జనవరి 07, 14, 21, 28 తేదీల్లోను ప్రతి శుక్రవారం ఒఖా నుంచి ట్యూటికోరిన్‌కు బయల్దేరే నెంబర్ 19568 వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను డిసెంబర్ 01, 08, 15, 22, 29 జనవరి 05, 12, 19, 26 తేదీల్లో గుంతకల్లు, రేణిగుంట, జోలార్‌పేట,

సేలం మీదుగా, ప్రతి ఆదివారం ముంబై నుంచి తిరువనంతపురంకు బయల్దేరే నెంబర్ 16331 త్రివేండ్రం ఎక్స్‌ప్రెస్‌ను డిసెంబర్ 03, 10, 17, 23, 31, జనవరి 07, 14, 21, 28 వరకు ధర్మవరం, కాట్పాడి, జోలార్‌పేట్, తిరుపుత్తూరుల మీదుగా మళ్లిం చారు. ముంబై ఎల్‌టిటి నుంచి కోయంబత్తూరుకు ప్రతి రోజు బయల్దేరే నెంబర్ 11013 కుర్లా డైలీ ఎక్స్‌ప్రెస్‌ను నవంబర్ 30 నుంచి జనవరి 31 వరకు గుంతకల్లు రేణిగుంట జోలార్ పేట్ సేలంల మీదుగా, హుబ్లీ నుంచి మైసూర్‌కు ప్రతి రోజు బయల్దేరే నెంబర్ 16591 హంపీ ఎక్స్‌ప్రెస్‌ను నవంబర్ 30 నుంచి జనవరి 31 వరకు బళ్లారి కంటోన్‌మెంట్, రాయదుర్గం,

చిక్ జాజూర్, అరిసికెర, యశ్వంతపూర్‌ల మీదుగా డిసెంబర్ 01న శు క్రవారం సాయినగర్ షిర్డి నుంచి చెన్నైకు బయల్దేరే నెంబర్ 22602 వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను ధర్మవరం, నాగసముద్రం, హిందూ పురం మీదుగా మళ్లించామన్నారు.

# ఎన్టీఆర్ జిల్లాలో దారుణం, తల్లి మందలించిందని తొమ్మిదేళ్ల బాలుని ఆత్మహత్య

**విజయవాడ,నవంబు29,ప్రభాతవార్తప్రతినిధి:** ఆత్మహత్యలు సాముహిక మనోవ్యాధిగా మారిపోతుంది.సామాజిక మాధ్యమాలు,ఆధునీక జీవన విధానంపై సున్నిత ప్రభావాన్ని ఈ వ్యాధి చాపకింద నీరులా మారుతుంది.కనీసంపట్టుమని తొమ్మిదేళ్ళుకుడా రాని బాలుడు తల్లి చిన్న విషయంలో మందలించిందని ఉరి వేసుకుని మరణించాడు.అది ఆ తల్లిని తీరని గర్భశోకాన్ని మిగిల్చింది.వివరాల్లో వెళ్ళితే ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహింపట్టణం గాజులపేటలో సిద్దార్థ అనే బాలుడు అయిదవ తరగతి చదువుతున్నాడు. తల్లిమందలించిందనే చిన్న కారణంలో ఉరివేసికుని తాను మరణించి కన్న తల్లిని జీవాచ ్ఛంగా మార్చాడు. పోలీసులు వర్గాల సమాచారాన్ని అనుసరించి సిద్దార్ధ పాఠశాల నుంచి తిరిగి వచ్చి తన తమ్ముడు మోక్షజ్ఞతో గొడవపడుతున్నాడు. ఇది గమనించిన తల్లి సిద్దార్ధను మందలించింది. దాంతో సున్నితంగా ఆలోచించిన సిద్దార్ధ తల్లి ఇంటి బయట పని చేసుకుంటుండగా బట్టలు అరవేసే దండపు దాడుతో ఉరివేసుకుని ఆత్మహత్య పాల్పడ్డాడు. ఇదంతా క్షణాల్లో జరిగింది.

అది గమనించి అతని ఉపచర్యలు చేసినా ఉపయోగం లేని పరిస్థితి.

దాంతో ఆమె బాలుడి నిర్జివ శరీరంపై పడి బోరున విలపిస్తుంది. మాములుగా తప్పు చేస్తే అరుస్తాను, ఏ నాడు బిడ్డలపై చేయిచేసుకోలేదు. తమ్ముడిని సరిగా చూసుకోవాలని మందలించినందుకు ఇలా చేస్తాడని భావించలేదని ఆమె బాధతో తల బాదుకుంటుంది.

ఇబ్రహింపట్టణం పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేసారు.

# ఫిరోజ్‌ఖాన్ ఇంట్లో అర్ధరాత్రి పోలీసుల సోదాలు

## ఓటరుకు లక్షరూపాయలు ఇవ్వజూపిన నాంపల్లి కాంగ్రెస్ అభ్యర్థిపై కేసు నమోదు

**హైదరాబాద్,నవంబర్ 29,ప్రభాతవార్త:** అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పలువురు కాంగ్రెస్ రాజకీయనేతల ఇళ్ళలో, వారి బంధు వుల ఇళ్ళలో సోదాలు జరుగుతున్నాయి. మంగళ వారం అర్ధరాత్రిదాటాక నాంపల్లి కాంగ్రెస్ అభ్యర్థి ఫిరోజ్‌ఖాన్ ఇంట్లో భారీ నగదు ఉందన్న సమా చారంతో అర్ధరాత్రి ఆయన ఇంటికి వచ్చి పోలీ సులు సోదాలు నిర్వహించారు.

పోలీసులకు ఫిరో జ్‌ఖాన్ సహకరించారు. పోలీసుల తనిఖీల నేప థ్యంలో ఫిరోజ్‌ఖాన్ ఇంటికి భారీ సంఖ్యలో కాం గ్రెస్ కార్యకర్తలు చేరుకున్నారు. నాంపల్లి కాంగ్రెస్ అభ్యర్థి ఫిరోజ్‌ఖాన్ లక్ష రూపాయలు ఆఫర్ చేశా రని ఆరోపణలపై కేసును నమోదు చేశారు.సెక్షన్ 171సి,188,123 ఆర్‌పి యాక్ట్ కింద కేసు బుక్ చేశారు.ఓటర్లను డబ్బుతో ప్రలోభపెడుతున్నారని నిందారోపణ చేశారు. మోడల్ కోడ్ ఆఫ్‌కండక్ట్ ప్రకటించినప్పటి నుంచి తెలంగాణ వ్యాప్తంగా కాంగ్రెస్‌నాయకులు ఇళ్లలో అత్యధికంగా ఆదాపు పన్నుశాఖ అధికారులు దాడులు చేస్తున్నారు.

# ఎన్నికల కోసం లక్ష మందితో భద్రత

340 కంపెనీల కేంద్ర బలగాలు
అసెంబ్లీ ఎన్నికల బందోబస్తుకు తరలిన పోలీసులు
మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలలో కేంద్ర బలగాల మొహరింపు
హైదరాబాద్ నుంచి సిసి కెమెరాల ద్వారా ఉన్నతాధికారుల నిరంతర సమీక్ష
గొడవలకు దిగేవారిని అరెస్టు చేయాలని ఆదేశం



**హైదరాబాద్, నవంబర్ 29, ప్రభాతవార్త:** తెలంగాణ అసెంబ్లీకి గురువారం జరగనున్న పోలింగ్‌కు పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎన్నికలకు రెండు రోజుల ముందు ఖమ్మం జిల్లాలో ధాన్యం లారీని మావోయిస్టులు దగ్ధం చేయడంతో ఖమ్మం సహా నక్సల్స్ ప్రభావిత ప్రాంతాలలో పారా మిలటరీ బలగాలను తరలించారు. నక్సల్స్ ప్రభావిత ప్రాంతాలలో కేంద్ర బలగాలను ఓవైపు మొహరించగా మరోవైపు మహారాష్ట్ర, ఛత్తీస్‌ఘడ్ సరిహద్దుల్లో భారీగా కూంబింగ్ చేబట్టారు. మరోవై పు రాష్ట్ర వ్యాప్తంగా జరిగే పోలింగ్‌ను హైదరాబాద్ నుంచి పోలీసు ఉన్నతాధికారులు సిసి కెమెరాల ద్వారా నిరంతరం సమీక్షించనున్నారు.ఇందుకు డిజిపికార్యాలయంతో పాటు బంజారాహిల్స్ లో ఏడాది క్రితం ఏర్పాటైన కమాండ్ కంట్రోల్ వేదిక కానుంది.

ఈసారి జరిగే ఎన్నికలను అన్ని పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో నెలన్నరగా హోరా హోరీ ప్రచారం సాగుతుండడం తెలిసిందే. ఎన్నికల్లో విజయం సాధించేందుకు అన్ని పార్టీలు శక్తివంచన లేకుండా కృషి చేయడంతో పోలింగ్ నాడు కొన్నిచోట్ల హింస చెలరేగే వీలుందని నిఘా వర్గాల నుంచి సమాచారం అందడంతో దీనికి తగ్గట్లుగా సున్నిత, అతిసున్నిత ప్రాంతాలను ఇప్పటికే గుర్తించి ఆయా చోట్ల సాయుధులను మొహరించారు. మరోవైపు ఎన్నికల వేళ మావోయిస్టులు ఖమ్మం జిల్లాలో ధాన్యం లారీని ద గ్ధం చేయడం సంచలనం రేపింది. మంగళవారం జరిగిన ఈ ఘటన జిల్లా వ్యాప్తంగా సంచలనం రేపింది. ఈ సందర్భంగా లారీలోని సిబ్బందిని నక్సలైట్లు కొట్టగా దీనిపై పోలీసులు కేసు నమోదు చేసుకుని లారీని దగ్ధం చేసిన మావోయిస్టుల కోసం పోలీసులు గాలింపు చేబట్టారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలతో పాటు మహారాష్ట్ర, ఛత్తీస్‌ఘడ్ సరిహద్దు గ్రామాలలో పారా మిలటరీ బలగాలను మొహరించారు. సరిహద్దు గ్రామాలలో చెక్‌పోస్టుల ను ఏర్పాటు చేసి ఇతరులను, బయటి నుంచి వ చ్చే వారిని నిలువరించసాగారు. రెండు రాష్ట్రాల మధ్య నుంచి రాష్ట్రంలోకి ప్రవహిస్తున్న గోదావరి నది, దాని ఉప నదుల తీరాల వెంట కూడా పోలీసులు గస్తీని ఏరా ్పటు చేసి అనుమానితులపై నిఘా వుంచారు. గత ఎన్నికలతో పోలిస్తే ఈ ఎన్నికల్లో ఇప్పటి వరకు మావోయిస్టుల ప్రభావం పెద్దగా లేక పోవడం గమనార్హం. అయిన ప్పటికీ నక్సల్స్ ప్రభావిత ప్రాంతాలు, సింగరేణి గనులు వుండే ప్రాంతాలలో సాయుధ పోలీసుల పహారా కొనసాగుతోంది. ఎప్పటిలాగే ఈసారి ఎన్నికలను కూడా బహిష్కరించాలని మావోయిస్టులు పిలు పునివ్వడంతో మావోయిస్టుల ప్రభావిత గ్రామా లలో కొంతమేర ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. ఈ గ్రామాలలో పోలింగ్ సాయంత్రం నాలుగు గం టలకే ముగియనుంది. ఈ ప్రాంతాలలో ప్రజలు పెద్ద సంఖ్యలో ఓటింగ్‌లో పాల్గొనేలా చేయాలని పోలీసులు ప్రయత్నిస్తున్నారు. ఇందుకోసం అక్కడి ప్రజలను వారు చైతన్య పరుస్తున్నారు. ఈ నేపథ్యంలోనే తొలిసారిగా అన్నిచోట్ల సిసి కెమెరాలు ఏర్పాటు చేసి భద్రతను పెంచారు. రాష్ట్ర వ్యాప్తంగా అమర్చిన కెమెరాల వల్ల ఆయా ప్రాంతాలలో జరిగిన పోలింగ్‌తో పాటు అక్కడ జరిగిన అన్ని ఘటనలు డిజిపి కంట్రోల్‌తో పాటు బంజారాహిల్స్‌లోని కమాండ్‌కంట్రోల్ రూం నుంచి అధికారులు నేరుగా తెలుసుకునేందుకు వీలు కలిగింది. దీంతో పాటు హైదరాబాద్ పాత బస్తీ సహా కీలక ప్రాంతాలలోనూ పారా మిలటరీ బలగాలను మొహరించారు.

**ఎన్నికల కోసం లక్ష మందితో భద్రత, 340 కంపెనీల కేంద్ర బలగాలు:**ఇ దిలా వుండగా అసెంబ్లీ ఎన్నికల కోసం లక్ష మంది బలగాలతో భారీ భద్రత ఏర్పాటు చేశారు. ఇదే సమయంలో 340 కంపెనీల కేంద్ర బలగాలను ఆయా ప్రాంతాలకు తరలించారు. ఎన్నికలు సజావుగా సాగేందుకు అన్నిచోట్ల తగిన బలగాలను మొహరించారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా చూసేందుకు ఫ్లయింగ్ స్క్వాడ్లు, స్పెషల్ ఫ్లయింగ్ స్క్వాడ్లు రంగంలో దించారు. ఎన్నికల సమయంలో ఎలాంటి గొడవలకు తావులే కుండా కీలకచోట్ల పారా మిలటరీ బలగాలను మొహరించారు. ఇప్పటికే అనేకచోట్ల నేర చరిత్ర వున్న వారిని బైండోవర్ చేయగా తప్పించుకు తిరుగుతున్న అనేక మంది నేరగాళ్లను అరెస్టు చేశారు. బందోబస్తులో భాగంగా రాష్ట్ర బలగాలతో పాటు కేంద్ర బలగాలు, పొరుగు రాష్ట్రాల నుంచి వచ్చిన బలగాలను ఇప్పటికే అన్ని ప్రాంతాలకు తరలించడం పూర్తి చేశారు.

# రాబోయేది టిడిపి, జనసేన ప్రజా ప్రభుత్వమే

## - 2900 కిలోమీటర్లు పూర్తయిన యువగళం పాదయాత్ర

### - భయం మా కుటుంబం రక్తంలోనే లేదు - యువగళం పాదయాత్రలో నారా లోకేష్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, నవంబర్ 29, ప్రభాతవార్త :** చంద్రబాబుకి అవినీతి మరక అంటించాలని అక్రమంగా అరెస్టు చేశాడని .. కానీ జరిగింది చంద్రబాబు గొప్పతనం ప్రపంచానికి తెలిసిందన్నారు. ఇప్పటి యువతకి ఆయన విజన్ ఏంటో అర్థమైందని కుటుంబాన్ని కూడా కాదనుకొని ప్రజల కోసం ఆయన పడ్డ కష్టం అందరికీ తెలిసిందన్నారు. ప్యాలస్ బ్రోకర్ సజ్జల చంద్రబాబు అవినీతి చేశారు అంటే ఎవరూ నమ్మడం లేదు. ప్రజల్ని నమ్మించడానికి మేము తిప్పలు పడుతున్నాం అని బహిరంగంగా చెప్పాడన్నారు. లోక్‌సభ స్పీకర్‌గా ఎదిగిన బాలయోగి రాజకీయ ప్రస్థానం మొదలైంది. ముమ్మిడివరం నియోజకవర్గం నుండేనంటూ ప్రారంభించిన ప్రసంగిస్తూ చంద్రబాబు అరెస్టుని ఖండించి పవన్ కళ్యాణ్ పొత్తు ప్రకటించారని మరో మూడు నెలల్లో రాబోయేది టిడిపి, జనసేన ప్రభుత్వమని ప్రకటించారు.

బాంబులకే భయపడని కుటుంబం మనదని కేసులకు, అరెస్టులకు భయపడతామా భయం మా బ్లడ్‌లో లేదన్నారు. కొంతమంది అధికారులు ఢిల్లీకి డెపూ ్యటేషన్ పెట్టుకున్నారు అంటే వాళ్ల ఢిల్లీకి వెళ్తున్నారని డెప్యూటేషన్ పెట్టుకున్న వారిలో చట్టాన్ని ఉల్లంఘించిన వాళ్లు కూడా ఉన్నారని ఢిల్లీకి వెళ్ళిపోయినా చేసిన తప్పులకు శిక్ష అనుభవించడం తప్పదని హెచ్చరించారు. ఉపాధ్యాయులకు ప్రమోషన్లు, ఇతర బెనిఫిట్స్ రాకుండా మెమోలు ఇస్తున్నారన్నారు. టిడిపి-జనసేన ప్రభుత్వం వచ్చిన వెంటనే టీచర్ల సమస్యలు అన్ని పరిష్కరిస్తామని జరగబోయేది సైలెంట్ వార్ కాదు నిశ్శబ్ద యుద్ధమన్నారు. 2900 కిలోమీటర్ల పాదయాత్రలో మీ కష్టాలు చూశాను. కన్నీళ్లు తుడుస్తాను.

భవిష్యత్తుకు గ్యారంటీ పేరుతో చంద్రబాబు, పవన్ కళ్యాణ్ సంక్షేమ కార్యక్రమాలు ప్రకటించామని అన్ని జిల్లాల్లో స్టడీ సర్కిల్స ఏర్పాటు చేస్తామన్నారు. రైతుల బాధలు చూశాం. అధికారంలోకి వచ్చిన వెంటనే అన్నదాతకు ఏడాదికి రూ.20 వేలు ఇస్తాం. టిడిపి- జనసేన అధికారంలోకి వచ్చిన వెంటనే ఉపకులాల వారీగా నిధులు, బీసీల కోసం ప్రత్యేక రక్షణ చట్టం తీసుకొస్తామన్నారు. స్థానిక ఎమ్మెల్యే పొన్నాడ సతీష్‌కుమార్ ముమ్మిడివరాన్ని అవినీతి అడ్డాగా మార్చేశారని దుయ్యబట్టారు. అందుకే ఆయన పేరు మార్చా ఆయన సతీష్‌కుమార్ కాదు కలెక్షన్ కుమార్.సెంటు స్థలాల్లో భారీ స్కాం. తక్కువ ధరకి భూములు కొని ప్రభుత్వానికి ఎక్కువ ధరకి అమ్మేసారన్నారు. రూ.15 లక్షలు విలువ చేసే భూమిని రూ.50లక్షలకి అమ్మేశారన్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులను వేధిస్తున్నారన్నారు. లేఅవుట్ వేసే వారి నుండి ఎకరానికి లక్షలు వసూలు చేస్తున్నారన్నారు. మత్స్యకార సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యే కలెక్షన్ కుమార్ మత్స్యకారులకు ఓఎన్జీసీ ఇచ్చే పరిహారంలోనూ వాటాలు వసూలు చేస్తూ పేద మత్స్యకారులకు తీరని అన్యాయం చేస్తున్నారన్నారు. మత్స్యకారులకు కేటాయించిన డీజీల్ దారి మళ్లించేస్తూ పెద్ద ఎత్తున దోపిడీకి పాల్పడుతున్నారన్నారు. ఇసుక, మట్టిని అక్రమంగా రవాణా చేస్తూ తీవ్ర అవినీతికి పాల్పడుతున్నారన్నారు.

ముమ్మిడివరం మండల పరిధిలోని గేదెల్లంక ఇసుక రీచ్‌లో ఎమ్మెల్యే అనుచరులు భారీ ఎత్తున దోపిడీకి పాల్పడుతున్నారన్నారు. ఎమ్మెల్యే బావమరిది, కుటుంబ సభ్యులు నియోజకవర్గాన్ని దోచుకుంటున్నారన్నారు.

యానాం నుండి లిక్కర్ తెచ్చి ముమ్మిడివరంలో అమ్మేస్తున్నారన్నారు. ఈ నాలుగున్నర ఏళ్లలో ఎమ్మెల్యే కరెప్షన్ కుమార్ అక్రమార్జన రూ.400 కోట్లు పైమాటేనన్నారు. ఇది నేను చెబుతుంది కాదు వైసిపి నాయకులే, కార్యకర్తలే మాట్లాడుతున్నారన్నారు.

టిడిపి కార్యకర్తల్ని వేధించిన ఏ ఒక్కరిని వదిపెట్టనన్నారు. చట్టాన్ని ఉల్లంఘించిన అందరి పేర్లు రెడ్‌బుక్‌లో రాసు్తన్నానన్నారు. టిడిపి నాయకుల్ని, కార్యకర్తల్ని వేధించిన నాయకులు ముమ్మిడివరంలో ఉన్నా మలేషియా పారిపోయినా పట్టుకుని లోపలేస్తాం అంటూ హెచ్చరించారు.

**అన్నా క్యాంటిన్..**

అన్నా క్యాంటిన్ గత టిడిపి ప్రభుత్వం ముమ్మిడివరంలో ఏర్పాటు చేసిన భవనం ఇది. ప్రస్తుతం వార్డు సచివాలయంగా మార్చేశారని విమర్శించారు. ముందుగా పార్టీ కార్యాలయం ప్రారంభించి అక్కడే లోకేష్‌ను కలిసిన డ్వాక్రా మహిళలు వినతిపత్రం అందజేశారు. దీనిపై లోకేష్ స్పందిస్తూ చంద్రబాబు పాలనలో డ్వాక్రా మహిళలకు అభయహస్తం పథకం ద్వారా ఆర్థిక చేయూత నిచ్చామన్నారు.

మేం అధికారంలోకి వచ్చాక మహిళలకు ఆర్థిక తోడ్పాటునందిస్తామన్నారు. అభయహస్తం పథకాన్ని పునరుద్ధరిస్తామన్నారు. రాష్ట్ర యువతను నాశనం చేస్తున్న డ్రగ్స్, గంజాయి మాఫియాపై ఉక్కుపాదం మోపుతామన్నారు.

గౌడ సంఘీయులు నుంచి వినతులు స్వీకారం బీసీలకు రాజకీయాల్లో ప్రాధాన్యతనిచ్చిన ఘనత చంద్రబాబుది. మేం అధికారంలోకి వచ్చాక బీసీలకు రాజకీయ ప్రాధాన్యతనిస్తామన్నారు. గౌడలను అన్ని విధాలా ఆదుకుంటామన్నారు. ముమ్మిడివరంలో బహిరంగ సభ అనంతరం పల్లెపాలెం సెంటర్‌లో ఎస్సీ సామాజిక వర్గీయులు లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. దీనిపై లోకేష్ స్పందిస్తూ టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రద్దు చేసిన 27 ఎస్సీ సంక్షేమ పథకాలను పునరుద్ధరిస్తామన్నారు. లోకేష్‌ను అన్నంపల్లి సెంటర్‌లో కోనసీమ జిల్లా మాదిగ సామాజికవర్గ ప్రతినిధులు వినతిపత్రం సమర్పించారు. లోకేష్ స్పందిస్తూ ప్రభుత్వం వచ్చాక దింపు, వలుపు కార్మికులను గుర్తించి పెన్షన్లకు చర్యలు తీసుకుంటామనా ్నరు.

అమలాపురంలో చెప్పులు కుట్టుకునే వారికి కాంప్లెక్స్ ఏర్పాటును పరిశీలిస్తామన్నారు. లోకేష్‌ను కలిసిన కొమానపల్లి ప్రజలు వినతిపత్రం సమర్పించారు. లోకేష్

స్పందిస్తూ టిడిపి అధికారంలోకి వచ్చాక మెరుగైన ఇసుక పాలసీతో ప్రజలకు ఇసుక అందుబాటులోకి తెస్తామన్నారు. మురముళ్ళలో బుడగ జంగాలను కలిసి వారి నుంచి వినతిపత్రం స్వీకరించారు.

బ్రేక్ తర్వాత పాత ఇంజరం వద్ద 2900 కిలోమీటర్ల మలైజ్ స్టోన్ ఆవిష్కరించారు. సుంకరపాలెంకి యాత్ర చేరుకుంది.

# చైనాలో శ్వాసకోశ ఇన్ఫెక్షన్ల కలకలం



## భారత్‌లో6 రాష్ట్రాలు అలర్ట్!

**న్యూఢిల్లీ,నవంబరు 29 :** చైనాలో శ్వాసకోశ ఇన్ఫెక్షన్ల వ్యాప్తి నేపథ్యంలో..ప్రజారోగ్య సంరక్షణ, ఆసుపత్రుల సంసిద్ధతపై తక్షణమే సమీక్ష జరపాలని ఇటీవల భారత ప్రభుత్వం అన్ని రాష్ట్రాలకు సూచించింది. ఈ నేపథ్యంలోనే పలు రాష్ట్రాలు అలర్ట్ అయ్యాయి.చైనాలో గత కొంతకాలంగా చిన్నారుల్లో వ్యాపిస్తున్న శ్వాసకోశ ఇన్ఫెక్షన్లు ప్రపంచ దేశాలను మళ్లీ కలవరపాటుకు గురిచేస్తున్నాయి. భారత ప్రభుత్వం ఇటీవల దీనిపై స్పందిస్తూ.. రాష్ట్రాలకు పలు సూచనలు చేసింది. ఈ నేపథ్యంలోనే దేశవ్యాప్తంగా ఆరు రాష్ట్రాలు అలర్ట్ అయ్యాయి. రాజస్థాన్, కర్ణాటక,గుజరాత్, ఉత్తరాఖండ్, హరియాణా, తమిళనాడు రాష్ట్రాలు తమ ఆరోగ్యవ్యవస్థలను అప్రమత్తం చేశాయి. శ్వాసకోశ సమస్యలు తలెత్తితే వాటి పరిష్కరించేందుకు సంసిద్ధంగా ఉండాలని ఆసుపత్రులు, ఆరోగ్య సిబ్బందిని ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు ఆదేశించాయి.సీజనల్ ఫ్లూ పట్ల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని కర్ణాటక ఆరోగ్యశాఖ సూచించింది. సీజనల్ ఫ్లూ లక్షణాలను వివరిస్తూ ఓ అడ్వైజరీ జారీ చేసింది. తుమ్ము, దగ్గు వచ్చినప్పుడు నోటిని, ముక్కును కవర్ చేసుకోవాలని, తరచూ చేతులు శుభ్రం చేసుకోవాలని సూచించింది. రద్దీ ప్రదేశాల్లో మాస్కులు ధరించాలని పేర్కొంది. పదే పదే చేతులతో ముఖాన్ని తాకవద్దని తెలిపింది.ఈ శ్వాసకోశ వ్యాధి పట్ల ప్రస్తుతానికి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రాజస్థాన్ ఆరోగ్యశాఖ తమ అడ్వైజరీలో వెల్లడించింది. అయితే, ఈ ఇన్ఫెక్షన్ వ్యాప్తిని అరికట్టేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని వైద్య సిబ్బందిని ఆదేశించింది. పిడియాట్రిక్ యూనిట్లలో అన్నివసతులను అందుబాటులో ఉంచాలని సూచించింది.

ఉత్తరాఖండ్‌లోని చమోలీ, ఉత్తర్‌కాశీ, పిథోర్‌గఢ్ జిల్లాలు చైనాతో సరిహద్దును పంచుకుంటున్నాయి. దీంతో ఆయా జిల్లాల్లో పరిస్థితులను ఎప్పటి కప్పుడు సమీక్షించాలని రాష్ట్రప్రభుత్వం ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించింది. రాష్ట్రంలో శ్వాసకోశ సమస్య కేసులపై నిఘా పెట్టాలని పేర్కొంది. అసాధారణ శ్వాసకోశ సమస్యలతో ఎవరైనా ఆస్పత్రిలో చేరితే ఆ సమాచారాన్ని తక్షణమే రిపోర్ట్ చేయాలని హరియాణా ఆరోగ్యశాఖ.. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రులను ఆదేశించింది. తమిళనాడు,గుజరాత్ రాష్ట్రాలు కూడా ఇదే విధమైన అడ్వైజరీలు జారీ చేశాయి. ఫ్లూ వ్యాప్తి పట్ల అప్రమత్తంగా ఉండాలని అధికారులను హెచ్చరించాయి. చైనాలో గత కొన్ని రోజులుగా నిమోనియా వ్యాప్తి తీవ్రంగా ఉంది. ముఖ్యంగా చిన్నారులో ఈ సమస్య ఎక్కువగా ఉండటంతో ప్రపంచ దేశాలు ఆందోళనకు గురవుతున్నాయి. అయితే, అవి శీతాకాలంలో వచ్చే సాధారణ శ్వాసకోశ సమస్యలే అని, ఈ కేసుల్లో కొత్త వైరస్‌లను గుర్తించలేదని చైనా చెబుతోంది. ఈ నేపథ్యంలోనే అప్రమత్తమైన కేంద్ర ప్రభుత్వం.. ఇటీవల రాష్ట్రాలకు లేఖ రాసింది.ప్రజారోగ్య సంరక్షణ, ఆస్పత్రుల సంసిద్ధతపై తక్షణమే సమీక్ష అవసరమైన ఔషధాలు, ఆక్సిజన్, యాంటీబాడీలు, పిపిఇ, టెస్టు కిట్ల వంటివి అందుబాటులో ఉండేలా చూసుకోవాలని తెలిపింది.

## కరోనాకు వాడిన ఆ వ్యాక్సిన్లపై సంచలనాలు వెలుగులోకి

### తీవ్రమైన సైడ్ ఎఫెక్ట్స్, 1200 మంది మృతి

**బీజింగ్, నవంబరు 29:** కొవిడ్ 19కి విరుగుడుగా రూపొందించిన ఫైజర్ వ్యాక్సిన్‌కు సంబంధించి సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ వ్యాక్సిన్ కారణంగా విపరీతమైన సైడ్ ఎఫెక్ట్‌లు ఉన్నట్లు ఆరోపణలు ఉండగా పరిశోధనలో అది వాస్తవమేనని తేలింది. ఈ వ్యాక్సిన్ తీసుకున్న 46,000 మందిని పరీక్షించగా 42,000 మందిలో సైడ్ ఎఫెక్ట్స్ ఉన్నట్లు తేలింది. సైడ్ ఎఫెక్ట్స్‌తో 1200మంది ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం. వెయ్యికి పైగా దుష్ప్రభావాలు ఉన్నట్లు సమాచారం. ఫైజర్ వ్యాక్సిన్ తీసుకున్న వారిలో 88 శాతం సైడ్ ఎఫెక్ట్స్ ముప్పు ఉన్నట్లు వార్తలు వెలువడడం ఆందోళనకు గురిచేస్తోంది. అమెరికాకు చెందిన కంపెనీ ఫైజర్‌వ్యాక్సిన్‌ను తయారు చేసింది. ప్రపంచంలో 150కి పైగా దేశాల్లో ఈ వ్యాక్సిన్‌ను పంపిణీ చేశారు. భారతీయులు కొద్ది మంది ఈ వ్యాక్సిన్‌ను తీసుకొన్నారు. ఫైజర్ వ్యాక్సిన్ సైడ్ ఎఫెక్ట్స్ వార్తలు భగ్గుమనడంతో భారత్‌లో విరివిగా ఉపయోగించిన కొవిషీల్డ్, కొవాక్సిన్ వ్యాక్సిన్లనుకూడాపరీక్షించాలనే డిమాండ్ వినిపిస్తోంది. కార్డియోమయోపతి, తీవ్రమైన శ్వాసకోశవైఫల్యం, ఇంజెక్షన్ సైట్ వాస్కులైటిస్, మూర్ఛలు, అలోపేసియా అరేటా, అనాఫిలాక్టిక్ షాక్, ప్రెగ్నెన్సీ అనాఫిలాక్సిస్, అప్లాస్టిక్ అనీమియా, థ్రోంబోసిస్, అరిథ్మియాస్, ఆర్థరైటిస్, ఉబ్బసం, బ్రోంకోస్పాస్మ్, గుండెపోటు, గుండె వైఫల్యం, ఛాతీ అసౌకర్యం, క్రానిక్ కటానియస్ లైపస్ ఎరిథెమాటోసస్, క్రానిక్ స్పాంటేనియస్ యుర్టికేరియా, హెమోలిటిక్ అనీమియా, కాలిటైస్, డెర్మటైటిస్, మధుమేహం, వరిసెల్లా జోస్టర్ వాపు, ఎంబాలిక్ సెరిబ్రల్ ఇన్‌ఫార్క్షన్, ఎండోక్రైన్ డిజార్డర్, ప్రురిటస్, కళ్లలోవాపు, ఫేసియల్ పారాలైసిస్, జెనిటల్ హెర్ప్స్, సెర్విసైటిస్, లూపస్ సిస్టిటిస్, లూపస్ ఎన్సెఫాలిటిస్, మల్టిపుల్‌సిలోరిసిస్, నియోనాటల్ మస్తీనియాగ్రావిస్, మైలిటిస్, నాన్ ఇన్ఫెక్టియస్ ఓఫోరిటిస్, థైరాయిడిటిస్, అల్సరేటివ్ ప్రోక్టిటిస్ తదితరాలు ఉన్నాయి.



## పాక్ హైకోర్టులో నవాజ్‌షరీఫ్‌కు ఊరట

**ఇస్లామాబాద్, నవంబరు 29:** పాకిస్థాన్ మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్‌కు అవినీతి కేసుల్లో ఊరట లభించింది. పాకిస్థాన్ హైకోర్టు మాజీ ప్రధానిపై 2018లో నమోదుచేసిన రెండు అవినీతి కేసులను కొట్టివేసింది. 73 ఏళ్ల షరీఫ్ తనపై నమోదయిన కేసులపరంగా ఇస్లామాబాద్ హైకోర్టులో సవాల్ చేసారు. అవెన్‌ఫీల్డ్ ప్రాపర్టీ, ఆల్ అజీజియా కేసుల పరంగా పాక్ అవినీతినిరోధక శాఖ ఈ కేసులు నమోదుచేసింది. హైకోర్టు చీఫ్‌జస్టిస్ ఆమెర్ ఫరూక్, జస్టిస్ మియాన్‌గుల్ హసనల్ ఔరంగజేబ్ లతోకూడిన బెంచ్‌షరీఫ్‌పై నమోదుచేసిన ఈరెండు కేసులను కొట్టివేస్తు తీర్పుచెప్పింది. 2018 జులై నెలలోనే మాజీ ప్రధానికి ఈ కేసులపరంగా పదేళ్ల పాటు జైలుశిక్షపడింది. స్థిరాస్థిలావాదేవీల్లో అవీ నీతి చోటుచేసుకుందని అప్పటి ప్రభుత్వం ఆయ నపై కేసులునమోదుచేసింది. అయితే ఆయన కొను గోలుచేసిన ఆస్తులు ఆయన చెపుతున్న లెక్కలకు అందని విధంగాఉన్నాయని ప్రభుత్వ విభాగాలు వాదించాయి.


ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ
లెనిన్ సెంటర్, గవర్నర్‌పేట, విజయవాడ - 520002
ఫైల్ నెంబర్: MAU61-PLG0OTH/25/2022-DP:
నోటీసు
ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ చట్టం 2014 నందు సెక్షన్ 41(3) గల అధికారముల ప్రకారం జి.ఓ.ఎం.ఎస్ నెం., 674 ఎం.ఏ. తేది.29-12-2006 ద్వారా ఆమోదించిన విజయవాడ జోనల్ డెవలప్‌మెంట్ ప్లాన్ ను ఆర్.ఎస్.నెం. 19/1(P), 2(P) విద్యాధరాపురం, విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్, ఎన్టీఆర్ జిల్లా పరిధిలోని 2499.51 Sq.mt విస్తీర్ణమును పార్కు భూవినియోగం నుండి నివాసిత భూవినియోగం కొరకు మార్పు చేయుటకు ప్రతిపాదించటం జరిగింది.
ఏ వ్యక్తి అయినా లేదా ఏ స్థానిక సంస్థ అయినా పైన ప్రతిపాదించిన మార్పు ద్వారా ప్రత్యక్షముగా లేదా పరోక్షముగా ప్రభావితం అయితే గెజిట్ నందు ప్రచురించిన తేది నుండి 15 రోజుల లోపు తమ అభ్యంతరములను లేదా సలహాలను కమీషనర్, ఏ.పి.సి.ఆర్.డి.ఏ వారికి అందచేయవచ్చును. తదుపరి వివరాలను సి.ఆర్.డి.ఏ వెబ్ సైట్ https://crda.ap.gov.in లోను, సి.ఆర్.డి.ఏ విజయవాడ కార్యాలయంలో, విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో పని దినములలో చూడ వచ్చును.
సం/- కమిషనర్, ఏ.పి.సి.ఆర్.డి.ఏ



## భర్త వ్యక్తిగత సమాచారం భార్యకు చెప్పాల్సిన అవసరం లేదు

### కర్ణాటక హైకోర్టు సంచలన తీర్పు

**బెంగళూరు, నవంబరు 29:** వ్యక్తిగత గోప్యత హక్కు, స్వయం ప్రతిపత్తి విషయంలో జీవిత భాగస్వామికి మినహాయింపు లేదని కర్ణాటక ఉన్నత న్యాయస్థానం తేల్చి చెప్పింది. భర్త వ్యక్తిగత వివరాలను భార్యకు తెలపాల్సిన అవసరం లేదని హైకోర్టు స్పష్టం చేసింది. వివాహ బంధంలో కొనసాగుతున్నా విడిపోయినా భాగస్వామి వ్యక్తిగత గోప్యతకు భంగం కలిగించే హక్కులేదని జస్టిస్ ఎస్.సునీల్‌దత్ యాదవ్, జస్టిస్ విజయకుమార్ ఏ పాటిల్‌లతో కూడిన ధర్మాసనం పేర్కొంది. ఈ మేరకు హుబ్బళ్లికి చెందిన మహిళ తన మాజీ భర్త ఆధార్ సహా వ్యక్తిగత వివరాలను కోరుతూ దాఖలు చేసిన పిటిషన్‌పై తీర్పు వెలువరించింది. హెబ్బళ్లికి చెందిన మహిళకు 2005లో వివాహం కాగా, ఓ పాప పుట్టిన తర్వాత భార్యాభర్తల మధ్య మనస్పర్థలు తలెత్తాయి. దీంతో దంపతులు విడాకులు తీసుకున్నారు. భార్యకు భరణంగా రూ.10,000, వారి పాప సంరక్షణకు అదనంగా మరో రూ.5 వేలు చెల్లించాలని సదరు భర్తను కుటుంబ న్యాయస్థానం ఆదేశించింది. అయితే తన మాజీ భర్త కోర్టు ఆదేశాలను ధిక్కరించారని, భరణాన్ని ఇవ్వడంలేదని ఆమె ఫ్యామిలీ కోర్టును ఆశ్రయించారు. ఆయన ఆధార్ కార్డు వివరాలను ఇవ్వాలని భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థను కోరారు. ఈ మేరకు సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తు చేయగా తాము వివరాలు ఇవ్వలేమని 2021 ఫిబ్రవరి 25న ఉడాయ్ తిరస్కరించింది. ఈ నిర్ణయంపై ఆమె హైకోర్టులో సవాల్ చేశారు. దీనిపై విచారణ చేపట్టిన సింగిల్ జడ్జి ధర్మాసనం ఆమెకు ఆధార్ వివరాలు అందచేయాలని గత ఫిబ్రవరి 8న ఆదేశించింది. అయితే సింగిల్ జడ్జి ఉత్తర్వులపై ఉడాయ్ మళ్లీ హైకోర్టు ద్విసభ్య ధర్మాసనానికి వెళ్లింది. అత్యవసర పరిస్థితుల్లో హైకోర్టు న్యాయమూర్తి ఆదేశిస్తేనే ఆధార్, ఇతర వ్యక్తిగత వివరాలను తెలియజేయాలన్న సుప్రీంకోర్టు ఆదేశాలను ఉడాయ్ తరఫు న్యాయవాది ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. ఈ అంశాలను పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం ఉడాయ్‌కు అనుకూలంగా తీర్పునిచ్చింది. అంతకుమందు ఆ మహిళ వివాహం అనేది జీవిత భాగస్వామి వ్యక్తిగత సమాచార గోప్యతను సమర్థిస్తుందని, గుర్తింపుల కలయికను సూచిస్తుందని వాదించింది. ఈసందర్భంగా సుప్రీంకోర్టు పరిశీలకుల ధర్మాసనం ప్రస్తావిస్తూ ఏదైనా బహిర్గతం చేయడానికి ముందు వారి వ్యక్తిగత హక్కును పరిగణనలోకి తీసుకోవాలని వ్యాఖ్యానించింది. ఇద్దరు భాగస్వాముల కలయిక అయిన వివాహ బంధం ఒక వ్యక్తి గోప్యతా హక్కును మరుగుపరచదు. అటువంటి వ్యక్తిగత హక్కు స్వయంప్రతిపత్తిని సెక్షన్ 33 ప్రకారం గుర్తించి, రక్షించబడుతుంది. ఆధార్ చట్టంలోని సెక్షన్ 33 ప్రకారం విధానపరమైన హక్కును వివాహం స్వయంగా తొలగించలేదు అని ధర్మాసనం స్పష్టం చేసింది.

## ఇక అమెరికాలోనే హెచ్1బి వీసా రెన్యువల్

**వాషింగ్టన్, నవంబరు 29 :** అమెరికాలో పనిచేస్తున్న భారత టెక్ నిపుణులకు అగ్రరాజ్యం గుడ్‌న్యూస్ చెప్పింది. స్వదేశాలకు వెళ్లకుండా ఎన్నారైలు తమ హెచ్-1బీ వీసాలను రెన్యువల్ చేసుకునేలా ఓ పైలట్ ప్రోగ్రామ్‌ను డిసెంబరు నుంచి అందుబాటులోకి తీసుకొస్తోంది.హెచ్-1బీ వీసా పునరుద్ధరణ విధానాన్ని మరింత సరళీకరించేలా అమెరికా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.కొన్నికేటగిరీల హెచ్1బి వీసాలను దేశీయంగానే రెన్యువల్ చేసుకునేలా ఓ పైలట్ ప్రోగ్రామ్‌ను డిసెంబరులో ప్రారంభించ నుంది. మూడు నెలలపాటు ఈ ప్రోగ్రామ్ అందుబాటులో ఉంటుందని వీసా సేవల డిప్యూటీ అసిస్టెంట్ సెక్రటరీ జూలీ స్టఫ్ వెల్లడించారు. తొలుత 20వేల మందికి ఈ పైలట్ ప్రోగ్రామ్ కింద వీసా రెన్యువల్ చేయనున్నారు.'భారత్‌లో అమెరికా వీసాలకు డిమాండ్ ఎక్కువ. భారతీయ ప్రయాణికులకు వీలైనంత త్వరగా వీసా అపాయింట్‌మెంట్‌లు ఇచ్చేందుకు ప్రయత్నిస్తున్నాం. అందులో ఒకటి దేశీయ వీసా రెన్యువల్ ప్రోగ్రామ్ ప్రస్తుతానికి దీన్ని పైలట్‌గా ప్రారంభించనున్నాం. డిసెంబరు నుంచి మూడు నెలలపాటు అమెరికాలో ఉంటున్న హెచ్-1బీ వీసా దారులు.. వారి స్వదేశాలకు వెళ్లకుండానే వీసాలను రెన్యువల్ చేసుకో వచ్చు. పైలట్ ప్రోగ్రామ్ కింద తొలుత 20వేల మందికి వీసాలను ఇక్కడే పునరుద్ధరిస్తాం. ఇందులో మెజార్టీ భాగం భారతీయులే ఉంటారు. క్రమక్రమంగా ఈ ప్రోగ్రామ్‌ను విస్తరిస్తాం అని జూలీ వెల్లడించారు.ఈ ప్రోగ్రామ్‌తో భారతీయులే అధిక ప్రయోజనం పొందుతారని తాము విశ్వసిస్తున్నట్లు ఆమె తెలిపారు. 'ఈ సదుపాయంతో భారతీయులు వీసా అపాయింట్‌మెంట్ కోసం వారి దేశానికి వెళ్లాల్సిన అవసరం లేదు. అంతే గాక, భారత్‌లోని అమెరికా దౌత్యకార్యాలయాలు కూడా కొత్త దరఖా స్తులపై దృష్టి పెట్టొచ్చు అని జూలీ పేర్కొన్నారు. త్వరలోనే దీనిపై అధికారిక నోటీసులు జారీ చేస్తామని, ఈ వీసా రెన్యువల్‌కు ఎవరు అర్హులు? ఎలా దరఖాస్తు చేసుకోవాలి? అన్న వివరాలను వెల్లడిస్తామని ఆమె తెలిపారు. ప్రస్తుతానికి ఈ ప్రోగ్రామ్‌ను కేవలం హెచ్1బీ కేటగిరీ వర్క్ వీసాలకు మాత్రమే అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు స్పష్టం చేశారు. అమెరికా కంపెనీలు విదేశీ నిపుణులను నియమించుకునేందుకు హెచ్-1బీ వీసా(హెచ్1బి వీసా) అవకాశం కల్పిస్తుంది.




ఈ వీసాలు వినియో గిస్తున్న వారిలో భారతీయులే అధికం. గతంలో హెచ్-1బీ వీసా కలిగినవారు తమ వీసా పునరుద్ధరణ లేదా స్టాంపింగ్ కోసం అమెరికాను విడిచి బయటకు వెళ్లాల్సిన అవసరం ఉండేది కాదు. 2004 వరకు ఇదే విధానం అమల య్యేది. ఆ తర్వాత ఈ విధానంలో మార్పు చేశారు. హెచ్-1బీ వీసా కలిగిన వారు రెన్యువల్ కోసం తమ సొంత దేశానికి వెళ్లాల్సి ఉంటుంది. అక్కడి యూఎస్ కాన్సులేట్ కార్యాలయాల్లో వీసా పొడిగింపు ప్రక్రియను పూర్తి చేయాల్సి ఉంటుంది. అయితే, కొన్ని సార్లు ఈ స్టాంపింగ్ కోసం వీసా అపాయింట్ మెంట్‌కు నెలల తరబడి ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొంటోంది. ఈ క్రమంలోనే అలాంటి వారికి ప్రయోజనం చేకూర్చేలా ఈ డొమెస్టిక్‌వర్క్ వీసా రెన్యువల్ ప్రోగ్రామ్‌ను అమెరికా అందుబాటులోకి తీసుకొస్తోంది. ఇదిలా ఉండగా.. అమెరికాలో ఉన్నత విద్యకోసం వెళ్లేవారిలో భారతీయుల సంఖ్య ఏటా పెరుగుతోంది.

గతేడాది రికార్డు స్థాయిలో 1,40,000 పైగా మందికి అమెరికా విద్యార్థి వీసాలు జారీ చేసినట్లు జూలీ వెల్లడించారు. ఈ ఏడాదిలో ఈ సంఖ్య మరింత పెరగ నున్నట్లు తెలిపారు. ఇక, భారతీయులకు వీసా అపాయింట్‌మెంట్ వెయిటింగ్ సమయాన్ని కూడా తగ్గించేందుకు పలు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.

## బఫెట్ హాత్‌వే గ్రూప్ వైస్‌ఛైర్మన్ కన్నుమూత

**వాషింగ్టన్, నవంబరు29:** స్టాక్ గురు వారెన్ బఫెట్ ఆర్థికవృద్ధికి విశేష కృషిచేసిన ఇన్వెస్ట్‌మెంట్ సలహాదారు, బఫెట్‌కు కుడిభుజంగా నిలిచిన చార్లీ ముంగర్ 99వ ఏట కన్నుమైసారు. వారెన్ బఫెట్‌కు చెందిన బెర్క్‌షైర్ హాత్‌వే ఇన్వెస్ట్‌మెంట్ పవర్‌హౌస్‌ను దశదిశలా విస్తరింప చేయడంలో ఆయన విశేషకృషిచేసారు. కాలిఫోర్నియా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారని చెపుతున్నారు. మరో నెల రోజుల్లో ఆయన వందవ పుట్టినరోజును జరుపుకోనున్నారు. చార్లీ భాగస్వామ్యం లేకుండా బెర్క్‌షైర్ హాత్‌వే ఇంతటి భారీ వృద్ధిని సాధించ గలిగేది కాదని బఫెట్ పేరొనకన్నారు. ఆయన మేధోసంపత్తి, భాగస్వామ్యం లేకుండా హాత్‌వే నేటి స్థాయికి చేరుకునేది కాదని బఫెట్ తన సంతాపసందేశంలో పేర్కొన్నారు. ఈ ప్రముఖ ఇన్వెస్టర్ తన వాటాదారులకు పంపిన వార్షిక సమావేశం లేఖల్లో కూడా ముంగర్‌కు సంతాప సందేశం పంపించారు. బఫెట్‌గ్రూప్‌లోని బోర్డు సభ్యునిగా వ్యవహరించిన ముంగర్ ఇన్వెస్ట్‌మెంట్, బిజినెస్ నిర్ణయాల్లో బఫెట్‌కు ఎంతో సాయం అందించారు. ఐదుదశాబ్దాలపాటు ఆయన నిర్విఘ్నంగా సేవలు అందించిన ముంగర్ బెర్క్‌షైర్ హాత్‌వేకు సుదీర్ఘకాలం వైస్‌ఛైర్మన్‌గా కూడా పనిచేసారు. కీలకంగా వ్యవహరించి నముంగర్ ఇప్పటికీ తెరవెనుక ఉండేందుకే ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చేవారు. కంపెనీ గణనీయమైన విజయాలవెనుక తాను ఉన్నట్లు కూడా ఎక్కడా చెప్పుకునేవారు కాదు. అయితే వారెన్ బఫెట్‌మాత్రం ముంగర్‌దే ఈ విజయం అని ప్రతిచోటా చెపుతుండేవారు. చార్లీ ముంగర్ తనకు బిజినెస్ విలువలపై ఎంతో నేర్పించారని బఫెట్ పేర్కొంటూ ఉండేవారు.



తొలినాళ్లలో అత్యంత చౌకగా లభించే షేర్లను కొనుగోలు చేసి,మార్కెట్ షేర్లు రిటర్నులు పెరిగే సమయంలో వాటిని విక్రయించి మరో కంపెనీలో పెట్టుబడులు పెడుతుం దేవారు. ముంగడర్ బఫెట్‌లు ఇద్దరూ బర్క్‌షైర్ హాత్‌వే షేర్లను 1962లో ఏడు ఎనిమిది డాలర్లకు మించకుండా కొనుగోలు చేసారు. 1965లో న్యూ ఇంగ్లండ్ టెక్స్ టైల్ మిల్ పూర్తిగా వీరి అధీనంలోకి వచ్చింది. రానురాను బెర్క్‌షైర్‌ను వీరిద్దరే తీర్చిదిద్దారు. జీకో ఇన్సూరెన్స్, బిఎన్‌ఎస్‌ఎఫ్ రైల్‌రోడ్ వంటి కంపెనీలను కొనుగోలుచేసిన ఈ ఇన్వెస్టర్ జోడీ ఆపిల్, కోకోకోలా వంటి కంపెనీల్లోకూడా భారీపెట్టుబడులు పెట్టేవారు. ప్రస్తుతం బర్క్‌షైర్ హాత్‌వే షేర్లు 5,46,869 డార్లకు పెరిగాయి. ముంగర్ మిచిగాన్ వర్సిటీనుంచి గణితంతో పటభద్రుడయ్యారు. రెండో ప్రపంచ యుద్ధంలో ఆర్మీ ఎయిర్‌కార్ప్స్‌కు పనిచేయడం కోసం ఆయన కళాశాల విద్యను వదిలేసారు. ఆ తర్వాత హార్వార్డ్ వరినసటీనుంచి 1948లో లాడిగ్రీ పొందారు. అయితే ఆయన అండర్‌గ్రాడ్యుయేట్‌డిగ్రీని పూర్తి చేయకపోయినా హార్వర్డ్ లాడిగ్రీనిసాధించారు.



## తొలుత భయపడ్డాం.. కానీ నమ్మకాన్ని వీడలేదు

### ప్రధాని మోడీకి ఫోన్‌లో వివరించిన టన్నెల్ నుంచి బయటకు వచ్చిన కార్మికులు వెల్లడి

**న్యూఢిల్లీ,నవంబరు 29 :** ఉత్తరాఖండ్‌లో సొరంగం నుంచి బయటపడినకూలీలు ప్రధాని మోడీతో ఫోన్లో మాట్లాడారు. ఈ ప్రభుత్వం తమను కాపాడుతుందనే నమ్మకంతో తాము ధీమాగా ఉన్నామని ప్రధానికి వారు తెలిపారు. ఉత్తరాఖండ్‌లోని ఉత్తర్‌కాశీలో గల సిల్‌క్యారా సొరంగంలో చిక్కుకున్న 41 మంది కార్మికులను క్షేమంగా బయటకు తీసుకురావడంపై సర్వత్రా హర్షాతిరేకాలు వెల్లువెత్తుతున్నాయి. 17రోజులపాటు సొరంగంలో ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని గడిపిన ఆకూలీలు.. మంగళవారంరాత్రి ఎట్టకేలకు బాహ్య ప్రపంచాన్నిచూశారు. సహాయక చర్యలు పూర్తయిన అనంతరం ప్రధాని మోడీ కూలీలందరితో ఫోన్లో మాట్లాడి వారి క్షేమసమాచారం తెలుసుకున్నారు. 'మేం సొరం గంలో చిక్కుకుపోయినా చాలాధైర్యంగా ఉన్నాం. 17 రోజులు మేమంతా కలిసిమెలసి ఉన్నాం. యోగా, మార్నింగ్ వాక్ వంటివి చేసి మాలోని స్థైరాన్ని పెంచుకున్నాం అని బీహార్‌కు చెందిన ఓ కూలీ ప్రధానితో అన్నారు. 'నవంబరు 12న సొరంగంలో పనిచేస్తుండగా ఒక్కసారిగా శిథిలాలు పడ్డాయి. అప్పుడే మేం ఇందులో చిక్కుకుపోయాయని అర్థమైంది. తొలి10-15 గంటలు చాలాకష్టంగా అనిపించింది. ఆతర్వాత అధికారులు సహాయక చర్యలు చేపట్టి మేం ఉన్నప్రాంతంవరకు ఓ గొట్టాన్ని పంపి అన్నం, పప్పు, డ్రైఫ్రూట్స్ వంటివి మాకు అందిం చారు. మేము చిక్కుకుపోయిన చోట ఓ మైక్‌ను అమర్చ దంతో మా కుటుంబ సభ్యులతోనూ మాట్లాడగలిగాం..అని విశ్వజీత్ కుమార్ వర్మ అనే కార్మికుడు అన్నాడు.


JAWAHARLAL NEHRU TECHNOLOGICAL UNIVERSITY ANANTAPUR
ANANTHAPURAMU-515002. (A.P.) INDIA
XIII CONVOCATION NOTIFICATION
The Thirteenth Convocation of JNTUA, Ananthapuramu will be held in the first week of January, 2024. All UG, PG and Ph.D. candidates who are qualified for the award of degree during the Academic Year 2021-22 and 2022-23 are hereby informed to submit the applications through Online only (https://jntuaebranchpayment.in/originaldegree/) on or before 16-12-2023.
For details web site: www.jntua.ac.in under Examinations section.
Date: 29-11-2023 Sd/- REGISTRAR



BAJAJ FINSERV

బంగారు ఆభరణాల వేలం కోసం దిన పత్రిక ప్రకటన
బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిస్టర్డ్ కార్యాలయం: ముంబయి-పూణె రోడ్డు, అకుర్ది, పూణె - 411035

గోల్డ్ లోన్ పొందే సమయంలో, ఆయా రుణ ఖాతాలలో మరియు రుణ మొత్తాన్ని చెల్లించలేకపోయిన డీఫాల్టర్స్ లేదా కావలసిన లాభాన్ని కేటాయించడంలో విఫలమైనవారు, నోటీసులను పునరావృతంచేసినా కూడా రుణగ్రహీతలుచే సెక్యూరిటీగా ఉంచబడిన గోల్డ్ జ్యువెలరీ "యథాతథంగా మరియు ఎక్కడైతే మరియు ఎలా ఉందో దాని ఆధారంగా" వేలం వేయబడుతుందని ఇందుమూలముగా బీఎఫ్ఎల్ సంబంధిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియచేస్తోంది. బిడ్డర్స్ ఈ క్రింది నియమాలను అనుసరించాలని అభ్యర్థిస్తున్నాము:

(a) ప్రకటన గురించి పూర్తి వివరాలు తెలుసుకోవడానికి (లోన్, జ్యువెలరీ, స్థూల బరువు, ప్రదేశం మరియు వేలం వేసే తేదీ) ప్రక్కన ఉన్న QR కోడ్ స్కాన్ చేయాలి;
(b) ఈ ప్రకటనకు సంబంధించిన బిడ్డర్ నియమాలు, షరతులు గురించి పూర్తిగా చదవడానికి ("నియమాలు & షరతులు") వెబ్‌లింక్ https://cms-assets.bajajfinserv.in/is/content/bajajfinance/bidder-tcpdf?scl=1&fmt=pdf పై క్లిక్ చేయాలి;
(c) నియమాలు & షరతులు అర్థం చేసుకోవడానికి, తదుపరి ధరావతు సొమ్ము రూ.25,000/- ను వేలం వేసే తేదీ నాడు లేదా అంతకు ముందు ఫండ్ ట్రాన్స్‌ఫర్ (ఎన్ఈఎఫ్‌టీ/ఆర్‌టీజీఎస్) ద్వారా డిపాజిట్ చేయడానికి;
(d) ఉదయం 10 గంటలకు వేలం వేసే వేదిక వద్దకు వ్యక్తిగతంగా హాజరవ్వాలి; మరియు
(e) వేలం వేసే వేదిక వద్దకు తమ చెల్లుబాటయ్యే ఐడీ కార్డ్/పాన్ (PAN) కార్డ్‌ను తీసుకురావాలి.

నన్ను స్కాన్ చేయండి

వేదికలో మరియు వేలం వేసే తేదీలో ఏవైనా మార్పులు ఉంటే, వేలం వేసే వేదిక వద్ద ప్రదర్శించబడతాయి. మీరు బిడ్ సమర్పించడం పైన చెప్పిన నియమాలను మీరు ఆమోదించినట్లుగా భావించబడుతుంది. ప్రజా వేలం సేల్‌ను రద్దు చేయడం/ఆపు చేయడం చేసినట్లయితే బీఎఫ్ఎల్ రుణగ్రహీత (లు) యొక్క విషయంలో కూడా ప్రైవేట్ సేల్ ద్వారా జ్యువెలరీని విక్రయించే హక్కు బీఎఫ్ఎల్ కు ఉంది. మీకు ఏవైనా సందేహాలు ఉంటే మీరు మమ్మల్ని ఈ మెయిల్ ఐడీ పై సంప్రదించవచ్చు - gold.auction@bajajfinserv.in

(13-12-23): అక్కయ్యపాలెం జిఐ: PI90GOL5715161. అమలాపురం మైన్ రోడ్ జీఎల్: P5T2GOL5581496, 5618473, 5644116, 5721281, 5732404, 5732814. అనకపల్లి భార్గవి ప్లాజా జీఎల్: P570GOL5579913, 5713641, 5746701. అనంత్‌పూర్: P567GOL5755455. భీమవరం భీమవరం జీఎల్: P519GOL5600208, 5705728. చీరాల సంత బజార్ I: P6R9GOL5660364, 5704493, 5733453, 5733317. దాబాగార్డెన్స్ జీఎల్: PI55GOL5629436. ద్వారకానగర్ జీఎల్: PI52GOL5704774, 5754650. (14-12-23) గుడివాడ: P563GOL5653706, 5721480, 5743388, 5752649, 5753715, 5764681. గాజువాక్: P5N7GOL5612479, 5746950. గుంటూర్ అరుండేల్ పేట్ జీఎల్: P443GOL5775392, 5793582. హెచ్‌బీ కాలనీ జీఎల్: PI58GOL5683009. హిందూపూర్ లక్ష్మి ఎన్‌క్లేవ్ జీఎల్: P4J6GOL5803629, 5803742, 5803841. జంగారెడ్డిగూడెం ఏలూరు మైన్ రోడ్ జీఎల్: PU29GOL5592550, 5601935, 5713955, 5730734, 5747109. (15-12-23) కాకినాడ జగన్నాయిక్‌పూర్ జీఎల్: P469GOL5599123, 5715215, 5715019, 5714729, 5732367, 5753375, 5782086. కంచర పాలెం జీఎల్: PI54GOL5609980, 5716685, 5745729, 5803825. కొత్తపేట గుంటూర్: P73FGOL5683076, 5713475, 5715084. కూర్మన్నపాలెం జీఎల్: PI57GOL5608085, 5608143, 5608095, 5608053, 5684800, 5704792, 5723198, 5720583, 5746699, 5761686, 5763325, 5771191, 5789684, 5792997. కర్నూల్ గాంధీ నగర్ జీఎల్: P482GOL5775782, 5772049. మదనపల్లె: P6Q8GOL5755351, 5761989. మధురవాడ జీఎల్: PI93GOL5634590, 5780730, 5780878. (16-12-23): మధురవాడ జీఎల్: PW03GOL5762953. నంద్యాల శ్రీనివాస్ నగర్ జీఎల్: P4J5GOL5682557, 5801540. నరసారావుపేట అరుండేల్ పేట్ జీఎల్: P6W7GOL5610827, 5610876, 5634110, 5692523, 5802946. నెల్లూరు జిఐ: P19IGOL5599909, 5599766, 5619070, 5670456, 5670602, 5670527, 5670238, 5691670, 5716789, 5720665, 5742698, 5748323, 5748275. కొత్త గాజువాక జీఎల్: PI53GOL5584710. 5584567, 5590107, 5611101, 5611027, 5645401, 5681885, 5681922, 5692705, 5697252, 5714473, 5714722, 5724482, 5724396, 5733307, 5733155. పాత గాజువాక జీఎల్: PB47GOL5598463, 5629965, 5733637, 5762741, 5762884, 5774357, 5785167, 5793706. (18-12-23) ఒంగోలె కర్నూల్ రోడ్ జీఎల్: P564GOL5608086, 5753618, 5755373. పెద్దవాల్తైర్ జీఎల్: PI56GOL5593362, 5644109, 5668046. పెందుర్తి జీఎల్: PI92GOL5581638, 5582779, 5599926, 5652872, 5652663, 5652570, 5659347, 5662853, 5705621, 5705454, 5735354, 5735396, 5731277, 5745982, 5766311, 5789608, 5805224. రైల్వే కోడూరు నేతాజీ రోడ్ జీఎల్: PW04GOL5609728, 5643200, 5773177, 5784686, 5785319. రాజమండ్రి దేవీ చౌక్ జీఎల్: P467GOL5579448, 5580207, 5598848, 5598921, 5608999, 5611090, 5628062, 5722943, 5720426, 5762046, 5791406. రవీంద్ర నగర్ జీఎల్: PI95GOL5621008, 5659482, 5682435, 5691748. రాయచోటి బంగ్లా రోడ్ జీఎల్: P6Y3GOL5583800, 5583964, 5659815, 5774917, 5772529, 5789860. (19-12-23) మర్రిపాలెం జీఎల్: PI94GOL5628888, 5695119, 5715473. నెల్లూర్ స్టోన్‌హౌస్‌పేట్ జీఎల్: PXB4SGL5748426. తిరుపతి తిలక్ రోడ్ జీఎల్: PMB9SGL5715461. విజయవాడ లాబ్బీపేట్ జీఎల్: P409GOL5637523, 5642873, 5660925, 5661218, 5660988, 5661265, 5694716, 5732783. విజయవాడ బస్ టాప్ జీఎల్: PMB3SGL5635765, 5645969, 5730465, 5773780. వైజాగ్: P408GOL5600325, 5600475, 5600118, 5600601, 5619893, 5618299, 5618231, 5628091, 5628466, 5628184, 5636848, 5636647, 5636342, 5636390, 5642777, 5652493, 5671559, 5693204, 5705044, 5704939, 5704796, 5704679, 5712404, 5712537, 5731576, 5766718, 5771005. వైజాగ్ గోపాలపట్నం జీఎల్: PB91GOL5599060, 5622451, 5620856, 5622141, 5621995, 5620202, 5622272, 5622813, 5681904, 5695379, 5695468, 5702315, 5782967, 5782609, 5781513, 5785543, 5780592, 5782943, 5782466. విజయనగరం ఏజీ రోడ్ జీఎల్: P470GOL5622807, 5662962, 5683405, 5712662, 5754598, 5754711, 5766377, 5766467, 5771584, 5771279, 5782898, 5782152, 5789881, 5792696, 5802553, 5803296, 5803890. (20-12-23): కాపుల్లుప్ప కేటీ రోడ్ జీఎల్: P6X9GOL5652955. నెల్లూర్: P468GOL5602003, 5652411, 5660051, 5703915, 5712124, 5747097, 5761453, 5761554. శ్రీకాకుళం రామ లక్ష్మణ జీఎల్: P525GOL5594117, 5752574, 5773761. శ్రీకాళహస్తి మైన్ రోడ్ I: PX96GOL5712995, 5775527. శృంగవరపు కోట కప్పు వీధి జీఎల్: P25WGOL5723765, 5785652, 5785533, 5785321. శృంగవరపు కోట కప్పు వీధి జీఎల్: PT47GOL5581357, 5650690, 5802811. తాడిపత్రి కృష్ణ పురం జీఎల్: P6F5GOL5784397. తణుకు: P6I4GOL5590478. తెనాలి: P5L0GOL5683613, 5764326. తిరుపతి: P442GOL5579454, 5792601, 5790638. తిరుపతి బైరాగి పట్టెడ జీఎల్: PMB8SGL5600906, 5714171. తిరుపతి ఆర్‌సీ రోడ్ జీఎల్: PNB2SGL5610973. తుని సినిమా రోడ్ జీఎల్: P6I3GOL5628559, 5773409. విజయవాడ అజిత్ సింగ్ నగర్ జీఎల్: PLB9GOL5610503, 5629181, 5630038, 5650827, 5650932, 5791395, 5803240. విజయవాడ భవానీపురం జీఎల్: PMB1SGL5573792, 5637369, 5682285, 5742757. విజయవాడ గవర్నర్‌పేట్ జీఎల్: PMB7SGL5723954. విజయవాడ ఇబ్రాహింపట్నం జీఎల్: PMB6SGL5594496, 5642617, 5753020. విజయవాడ రామవరపాడు జీఎల్: PMB5SGL5784047.

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్



# డ్రామాలు కట్టిపెట్టు 'కరకట్ట కమల్‌హాసన్': లోకేష్ ట్వీట్

**అమరావతి, నవంబర్ 29, ప్రభాతవార్త ప్రతినిధి:**ఏనా సన్నిహితుడికి జగన్ పాలనలో టిటిడి బోర్డు మెంబర్ పదవి ఇచ్చారా? తప్పుడు పత్రికలో రాతలేంటి?' అంటూ పేర్కొన్నారు. పక్క రాష్ట్రాల్లో అక్రమాలకు పాల్పడ్డారని అరెస్టు చేసిన బూదాటి లక్ష్మీనారాయణకు వైకాపా పాలనలో టిటిడి బోర్డు మెంబర్ పదవి ఎలా వచ్చింది? అని ప్రశ్నించారు.. ముడుపులు అందుకోకుండానే బూదాటిని టిటిడి బోర్డు మెంబర్ చెయ్యాలని' కరకట్ట కమల్‌హాసన్' సిఫార్సు చేశారా? అని పేర్కొన్నారు. ఇక డ్రామాలు కట్టిపెట్టు కమల్‌హాసన్ అంటూ వ్యాఖ్యానించారు. టిడిపి మంగళగిరి నియోజకవర్గ సమన్వయకర్త అబద్దయ్య మాట్లాడింది... నూటికి నూరుశాతం నిజం.. అందుకు ఆయన్ని అభినందిస్తున్నాను..' అంటూ లోకేష్ ట్వీట్ చేశారు.

**పేదలను ఏడిపించి పైశాచికానందం పొందటం సైకో లక్షణం:**

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బుధవారం ట్విట్టర్ వేదికగా స్పందించారు. ప్రజలు సంతోషంగా ఉంటే ఓర్వలేకపోవటం, వారిని ఇబ్బందులు పెట్టి పైశాచికానందం పొందటం సైకో లక్షణాలు..అంటూ లోకేష్ పేర్కొన్నారు. గత టిడిపి ప్రభుత్వం ముమ్మిడివరంలో ఏర్పాటుచేసిన అన్నాక్యాంటీన్ భవనం ప్రస్తుతం వార్డు సచివాలయంగా మార్చేశారని తెలిపారు.

నిరుపేదలు ఆకలితో ఉండకూడదన్న ఉద్దేశనయంతో చంద్రబాబు రాష్ట్రవ్యాప్తంగా అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేసి లక్షలాదిమంది క్షద్బాద తీరిస్తే,, వాటిని రద్దుచేసి పేదోళ్ల నోటికాడ కూడును జగన్ లాగేశారన్నారు.. తాను పేదల పక్షమంటూ ఉపన్యాసాలిస్తారని, ఆకలితో అలమటించే పేదోళ్ల కడుపుమంటలే మీ అరాచక ప్రభుత్వానికి చితిమంటలు కాబోతున్నాయి..ఇది సిఎం రాసిపెట్టుకోవాలి' అంటూ లోకేష్ పేర్కొన్నారు.

# ఎస్‌బిఐ అధికారిణి ఆత్మహత్య

**శ్రీకాకుళం, నవంబరు 29 (ప్రభాతవార్త ప్రతినిధి)**
శ్రీకాకుళం జిల్లా గార మండలం ఎస్‌బిఐ అధికారిణి స్వప్న ప్రియ ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఆమె గార మండలం ఎస్‌బిఐలో బంగారం కుదువ పెట్టి రుణాలు ఇచ్చే విభాగంలో పనిచేస్తున్నారు. అయితే, ఈ విభాగంలో బంగారం మాయమైందంటూ ఇటీవల ఆరోపణలు వెల్లువెత్తాయి.

సంబంధిత ఖాతాదారులు కూడా ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో అధికారులు విచారణ కూడా చేపట్టారు. అయితే ఏమైందో గానీ శ్రీకాకుళంలో నివాసం ఉంటున్న స్వప్న ప్రియ తన ఇంట్లోనే పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డారు.

ఆమె బంధువులు చికిత్స నిమిత్తం తొలుత శ్రీకాకుళంలోని రిమ్స్ ఆస్పత్రికి, అనంతరం మెరుగైన చికిత్స కోసం విశాఖకు తరలించారు. కానీ చికిత్స పొందుతున్న ఆమె మృతి చెందారు. స్థానికంగా సంచలనం సృష్టించిన ఈ సంఘటనకు సంబంధించి మరింత సమాచారం ఇంకా తెలియాల్సి ఉంది.



# జగన్మోహనరెడ్డి 99 శాతం హామీలు అమలుచేసి ఉంటే చంద్రబాబు ప్రజా పర్యటనలను ఎందుకు అడ్డుకోవాలి?

## - మాజీమంత్రి, ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షుడు నెట్టెం రఘురామ్

**జగ్గయ్యపేట, నవంబర్ 29, ప్రభాతవార్త :** నోరు తెరిస్తే అబద్ధాలు వల్లెవేస్తున్న వైఎస్ జగన్మోహనరెడ్డి తాను ప్రజలకిచ్చిన హామీలను 99 శాతం అమలుచేసివుంటే చంద్రబాబునాయుడు ప్రజా పర్యటనలను ఎందుకు అడ్డుకుంటున్నారని మాజీమంత్రి, ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు నెట్టెం రఘురామ్ నిశితంగా విమర్శించారు. బుధవారం ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేటలోని తన నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో నెట్టెం రఘురామ్ మాట్లాడుతూ జగన్‌రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి నిర్దాక్షిణ్యంగా, కక్షపూరితంగా వ్యవహరిస్తోందదని ఆరోపించారు. లక్షల కోట్ల కుంభకోణాలు చేయకుంటే జగన్ ఎందుకు చంద్రబాబును చూసి భయపడుతున్నారని ప్రశ్నించారు. చంద్రబాబు ప్రజల్లోకి వెళ్తుంటే ప్రజలు తండోపతండలుగా తరలివస్తున్న పరిస్థితులను గమనించి హడలిపోయిన జగన్ ఎలాగైనా చంద్రబాబు పర్యటనలను నిరోధించాలనే ఒక దుర్మార్గపు ఆలోచనతో అక్రమ కేసు బనాయించి అరెస్ట్ చేయించి 52 రోజులపాటు నిర్భంధంలో ఉంచిన విషయం ప్రతి ఒక్కరికి అర్థమైందన్నారు. చంద్రబాబుకు కోర్టువారు పూర్తి బెయిల్ మంజూరు చేయటంతోనే కేవలం 12 గంటల్లోపే మళ్ళీ సుప్రీంకోర్టుకు అప్పీల్ చేయటంబట్టి జగన్ ఏవిధంగా భయపడుతున్నాడో సుస్పష్టం అవుతుందన్నారు. బెయిల్ రద్దు వెంటనే విచారణ చెయ్యాలని సిఐడి వాదనలను తిరస్కరించిన సుప్రీంకోర్టు చంద్రబాబు రాజకీయ కార్యకలాపాలకు ఎలాంటి ఆంక్షలు విధించలేదని అన్నారు. ప్రజలకు నిజంగా మంచిచేసివుంటే చంద్రబాబుపై అబద్ధాలు ప్రచారంచేస్తూ ఎందుకు తన సొంత మీడియాలో దుష్ప్రచారం చేస్తున్నారని ప్రశ్నించారు.

సుప్రీంకోర్టు వారు స్కిల్‌కేసులో మాత్రమే బయట మాట్లాడ వద్దని ఆదేశించిందని, అలాగే సిఐడి కూడా మాట్లాడవద్దని ఆదేశించిందని అన్నారు. నిత్యం అసత్యాలు ప్రచారంచేస్తూ లబ్ధిపొందాలని ప్రయత్నిస్తున్న జగన్ పోకడలను గమనిస్తున్న రాష్ట్ర ప్రజలు ఎన్నికల కోసం ఎదురు చూస్తున్నారని, రాబోవు ఎన్నికల్లో జగన్‌కు ఘోర పరాభవం తప్పదని ఆయన జోస్యం చెప్పారు.

# 'వైఎపి నీడ్స్ జగన్' ఎపి హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం

## - ప్రభుత్వ సలహాదారు, ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శులతో సహా పలువురికి ఎపి హైకోర్టు నోటీసులు

**విజయవాడ,నవంబరు29,ప్రభాతవార్తప్రతినిధి:** "వైఎపీ నీడ్స్ జగన్" ఏపీ హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలైంది.ఈ పిటిషన్ విచారణకు స్వీకరించిన ఏపీ హైకోర్టు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి, ప్రభుత్వ సలహదారులు సజ్జల రామకృష్ణారెడ్డితో సహా పలువురికి కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశిస్తూ నోటీసులు జారీ చేసింది. జర్నలిస్టు కట్టెపోగు వెంకటయ్య వేసిన పిటిషన్‌పై హైకోర్టులో బుధవారం విచారణ జరిగింది. పిటిషనర్ తరపున న్యాయవాదులు ఉమేష్‌చంద్ర, నర్రా శ్రీనివాస్ వాదనలు విన్పించారు."వైఎపీ నీడ్స్ జగన్" ఒక రాజకీయ కార్యక్రమని,ఎందుకు దీనిని ప్రభుత్వ కార్యక్రమంగా మార్చడం పై పిటిషనర్ తరపు న్యాయవాదులు అభ్యంతరం వ్యక్తం చేసారు. ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొనడం, ప్రభుత్వ సొమ్ము వాడటం తదితరంశాలను వారు హైకోర్టు దృష్టికి తీసుకుని వెళ్ళారు.ఈ కార్యక్రమంలో ఉద్యోగులు పాల్గొనడంపై ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి సూచనలు ఇచ్చారని తెలిపారు.

ఈ కేసులో ఆయనను ప్రతివాదిగా చేర్యాలని కోరారు.ఈ క్రమంలో ప్రతివాదులు సజ్జల, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, పంచాయతీరాజ, పురపాలక శాఖ అధికారులకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది.అనంతరం కేసు తదుపరి విచారణను ఉన్నత న్యాయస్థానం నాలుగు వారాలకు వాయిదా వేసింది.

# భవానీ దీక్ష విరమణలకు సమీక్ష



నైనా సెహ్వాల్‌కు దుర్గమ్మ చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

**ఇంద్రకీలాద్రి, నవంబర్ 29, ప్రభాతవార్త** బెజవాడ దుర్గమ్మ ఆలయం లో బుధవారం మహామండపంలో ఇఒ కార్యాలయంలో ఇఒ కెఎస్ రామారావు ఆలయ అధికారులతో సమావేశ మయ్యారు. భవానీ దీక్షల విరమణల సంద ర్భంగా తీసుకోవాల్సి న చర్యలను ఆయన అధికారులతో చర్చించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలుగకుండా చర్యలు తీసుకోవాలని ఆ మేరకు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదే శించారు. కార్యక్రమంలో ఆలయ వైదిక కమిటీ సభ్యులు, ఇంజనీర్లు, శానిటేషన్ అధికారులు ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

**- దుర్గమ్మ సేవలో విఐపిలు:** దుర్గమ్మను బుధవారం రాష్ట్ర ఎలక్రిసిటి రెగ్యులేటరీ కమీషన్ చైర్మన్ జస్టిస్ సివి నాగార్జున రెడ్డి, ప్రముఖ టెన్నిస్ క్రీడాకారిణి నైనా సెహ్వాల్, రాష్ట్ర మంత్రి పినిపె విశ్వరూప్ లు దర్శించుకున్నారు.వారికి దుర్గమ్మ దర్శనం ఏర్పాట్లు చేసి, వారికి వేదాశీర్వచనం తో పాటు ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అధికారులు అందజేశారు.

**- సహస్ర లింగార్చన లో విశేష పూజలు:** దుర్గమ్మ ఆలయంలో అర్చకస్వాములు లోకసంక్షేమార్థం సహస్ర లింగార్చనను బుధవారం నిర్వహించారు. నమక చమకం, రుద్రం, మంత్రపఠనంతో ప్రారంభించి శ్రీసూక్తం, పుష్పసూక్తం పఠిస్తూ ఉదయం 9 గంటల నుండి పాలు, పెరుగు, పంచామృతాలు, పండ్లరసాలతో సహస్ర లింగాలను అభిషేకించిన తరువాత వర్ణమయ పుష్పాలతో అలంకృతులను చేసి ధూప, దీప నివేదనలందించారు. ఈ సహస్ర లింగార్చన ఆర్జిత సేవా టికెట్టు రు.500 లు, నెలకు రు.5,116ల టికెట్టు, అలాగే ఊంజల్ సేవకు రు.50ల టికెట్టు చెల్లించి భక్తులు పాల్గొనవచ్చు. సాయం సంధ్యాకాలంలో శ్రీ స్వామి అమ్మవార్లకు పల్లకీ సేవ నిర్వహించారు. అలాగే సాయం సంధ్యాకాలంలో సహస్ర దీపాలంకార సేవను నిర్వహించారు. సహస్ర దీపకాంతులతో శోభిల్లుతూ శ్రీ స్వామి అమ్మవార్లు భక్తులను అనుగ్రహించారు. భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని దీపాలు వెలిగించారు.

# భారీ వర్షాలతో మొదటిఘాట్ రోడ్డులో వాహనాలు నిలిపివేత



**తిరుమల,నవంబర్ 29ప్రభాతవార్తప్రతినిధి:** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో బుధవారం ఉదయం నుండి కురుస్తున్న భారీ వర్షం సాయంత్రం నుండి మరింత తీవ్రంగాకురుస్తుండటంతో తిరుమల మొదటిఘాట్‌ను తాత్కాలికంగామూసివేశారు. రాత్రి 10గంటల నుండి ఉదయం 6గంటల వరకు తిరుమల నుండితిరుపతికి దిగే ఘాట్‌ను జిఎన్‌సి టోల్‌గేట్ నుండి మూసివేసి వాహనాలను అనుమతించలేదు. భారీ వర్షాలతో ఘాట్‌లో కొండచరియలు, బండరాళ్ళు విరిగిపడే ప్రమాదం ఉంది.

ఈ నేపథ్యంలో ఘాట్‌లో వాహనదారులను నిలుపుదలచేశారు. ఇప్పటికే తిరుమల రెండోఘాట్‌లో కొండచరియలు విరిగిపడకుండా చర్యలు తీసుకున్నా కొన్ని ప్రాంతాల్లో పనులు జరుగుతుండటంతో తాత్కాలికంగా వాహనాలను నిలుపుదల చేశారు.

# తిరుమల సమాచారం

## వసంతమండపంలో శాస్త్రోక్తంగా గోపూజ



**తిరుమల,నవంబర్ 29ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలక్షేత్రంలో వసంత మండపంలో జరుగుతున్న కార్తీకమాస పూజల్లో శాస్త్రోక్తంగా గోపూజ నిర్వహించారు. అంతకుముందు రుక్మిణీ సత్యభామ సమేత వేణు గోపాలస్వామిని వసంతమండపంలో కొలువు దీర్చారు. ఇక్కడ వైఖానస ఆగమ సలహాదారుడు మోహనరంగా చార్యులు సనాతన ధర్మంలో గోవుకు ఎంతో ప్రాధాన్యత ఉందని, గోపూజ ముక్కోటి దేవతల పూజాఫలంతో సమానమని తెలిపారు. తొలుత కార్తీక విష్ణుపూజా సంకల్పం చేసి ప్రార్ధనా సూక్తం, విష్ణుపూజా మంత్ర పఠనం చేశారు. స్వామి అమ్మ వార్లకు తిరువారాధన నిర్వహించారు. ఆవు, దూడ కు ప్రత్యేక పూజలు చేసి నైవేద్యం, హారతి సమ ర్పించారు. గోప్రదక్షిణ చేశారు. చివరగా క్షమా ప్రార్థ న, మంగళంతో వేదపండితులు పూజ ముగించారు.

# తిరుచానూరులో రేపటి నుండి అఖిల భారత భాగవత్ శాస్త్ర పాంచరాత్ర ఆగమ విద్వత్ సదస్సు

**తిరుమల,నవంబర్ 29ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి ఆళ్వార్ దివ్యప్రబంధ ప్రాజెక్టు, భగవత్‌శాస్త్ర పాంచరాత్ర ఆగమ సంరక్షణ సభ సంయుక్త ఆధ్వర్యంలో డిసెంబర్ 1వతేదీ నుండి 3వరకు తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయం సమీపంలో అఖిల భారత భాగవత్‌శాస్త్ర పాంచరాత్ర ఆగమ విద్వత్ సదస్సు జరగనుంది. ఆలయ పూజా విదులతోబాటు నాట్య,శిల్ప, వైద్య,జ్యోతిష,పలు లౌకిక విషయాలను పాంచరాత్ర ఆగమం తెలియ జేస్తోంది. దేవాలయ నిర్మాణం, పున: నిర్మాణం ఇతర వర్తమాన, భవిష్యత్ సమస్యల పరిష్కారం కోసం పాంచరాత్ర ఆగమాన్ని మార్గ దర్శకంగా భావించేలా చేయడమే ఈ సదస్సు ముఖ్య ఉద్దేశ్యం. ఈ కార్యక్రమంలో భాగంగా మూడు రోజులు ఉదయం 9గంటల నుండి సాయంత్రం 6గంటల వరకు సదస్సులు నిర్వ హిస్తారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణా, తమిళనాడు, కర్నాటక, పాండిచ్చేరి నుండి ప్రముఖ పండితులు విచ్చేసి ప్రసంగిస్తారు. టిటిడి ధార్మిక ప్రాజెక్టుల ప్రోగ్రామ్ అధికారి రాజగోపాల్‌రావు సదస్సుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

# రేపు డయల్ యువర్ ఇఒ

**తిరుమల,నవంబర్ 29 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమలకు వచ్చిన భక్తులు తమ సలహాలు, సూచనలతోబాటు ఎదురైన ఇబ్బందులుపై నేరుగా టిటిడి ఇఒఎవి ధర్మారెడ్డితో ఫోన్‌లో మాట్లాడి తెలియజేసేందుకు వీలుగా డిసెంబర్ 1వతేదీ (రేపు)డయల్ యువర్ ఇఒ



కార్యక్రమం జరగనుంది. ఉదయం 9గంటల నుండి 10గంటల వరకు తిరుమల అన్నమయ్యభవనంలో జరిగే ఈ కార్యక్రమానికి భక్తులు 0877-2263261నంబర్‌కు ఫోన్‌చేసి మాట్లాడవచ్చు.

# తిరుమలలో జోరువాన

## - వరదనీటితో కొండపై జలమయం



**తిరుమల,నవంబర్ 29ప్రభాతవార్తప్రతినిధి:** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో బుధవారం ఉదయం నుండి జోరువాన కురుస్తోంది. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు తెరపి విడచి కురిసిన వాన సాయంత్రం 5గంటల నుండి ఏకధాటిగా కురుస్తోంది. జోరు వర్షానికి తిరుమల అంతటా వరదనీటి మయంగా మారింది. జలాశయాలకు వరదనీరు చేరుతోంది. వర్షంతో వాతావరణం పూర్తిగా మారిపోయి చల్లటిగాలులు, చలిగా మారింది. భక్తులు మధ్యాహ్నం నుండి గదుల నుండి బయటకు రావాలంటే వణుకుతున్నారు. తిరుమల ఘాట్‌రోడ్లపై వర్షపునీటితో కొండచరియలు పడే ప్రమాదం ఉన్నచోట్ల అటవీశాఖ, ఇంజనీరింగ్ విభాగం అప్రమత్తంగా ఉంది.

# వెంకన్నసేవలో విద్యాధీశతీర్థస్వామి



**తిరుమల,నవంబర్ 29ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామిని బుధవారం ఉదయం వ్యాసరాజమఠం పీఠాధిపతి విద్యాదీశతీర్థస్వామి శిష్యులతో కలసి దర్శించు కున్నారు. తొలుత తిరుమలకు చేరుకున్న స్వామి వారికి ఆలయం మహద్వారం వద్ద టిటిడి డిప్యూటీ ఇఒ పి.హరీంద్రనాథ్ ,ఆలయఅర్చకులు స్వాగతం పలికారు. ఆలయంలోనికి చేరుకున్న స్వామి ధ్వజ స్తంభానికి మొక్కారు. మూలవిరాట్టును దర్శించుకుని కానుకలు సమర్పించారు. వేద పండితులు వేదా శీర్వచనం చేశారు. డిప్యూటీఇఒ పి.హరీంద్రనాథ్ స్వామివారితీర్థప్రసాదాలు అందజేశారు.

# సామాజిక సాధికారత సాధించిన జగన్ - కురుపాం ఎమ్మెల్యే పుష్పశ్రీవాణి

**కురుపాం (పార్వతీపురం మన్యం జిల్లా) నవంబరు 29 (ప్రభాతవార్త)** పాలనలో సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేసింది సీఎం జగన్ మాత్రమేనని మాజీ డిప్యూటీ సీఎం, కురుపాం ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీ వాణి అన్నారు. చంద్రబాబుని హామీలిచ్చి అమలు చేయని మోసగాడుగా ఆమె అభివర్ణించారు. బుధవారం కురుపాం నియోజకవర్గంలో వైసీపీ సామాజిక సాధికార బస్సు యాత్ర జరిగింది. ఈ సందర్భంగా కురుపాంలో జరిగిన బహిరంగ సభలో ఉప ముఖ్య మంత్రులు పీడిక రాజన్నదొర, బూడి ముత్యాల నాయుడు, ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, విజయనగరం ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, అరకు ఎంపీ గొట్టేటి మాధవి, కురుపాం, పాలకొండ, పార్వతీపురం, బొబ్బిలి ఎమ్మెల్యేలు పుష్పశ్రీ వాణి, విశ్వాసరాయి కళావతి, అలజంగి జోగారావు, శంబంగి వెంకట చిన అప్పల నాయుడు, వైసీపీ ఉత్తరాంధ్రా రీజనల్ కో-ఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ముందుగా కురుపాం ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీ వాణి మాట్లాడుతూ పధ్నాలుగేళ్ళు సీఎంగా చేసిన చంద్రబాబు చేయలేని సామాజిక, సాధికారికతను ఈ నాలుగున్నరేళ్ళలోనే సీఎం జగన్ చేసి చూపించారన్నారు. రాష్ట్రానికి చిట్ట చివరన ఉన్న గిరిజన ప్రాంతానికి చెందిన తనను డిప్యూటీ సీఎంగా చేసిన ఘనత కూడా సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. ఎస్సీలు, ఎస్టీలు అధికంగా

## ఘనంగా సాగిన సామాజిక బస్సు యాత్ర

ఉన్న గిరిజన ప్రాంతం చంద్రబాబు హయాంలో ఎలాంటి అభివృద్ధికీ నోచుకోలేదని విమర్శించారు. జేఎన్‌టీయూ ట్రైబల్ ఇంజనీరింగ్ కళాశాల స్థాపించిన ఘనత సీఎం జగన్‌దేనని, త్వరలో ప్రభుత్వ మహిళా కళాశాలను స్థాపించబోయేది కూడా ఆయనేనని పుష్పశ్రీ వాణి స్పష్టం చేశారు. కురుపాం నియోజకవర్గంలో జగన్ హయాంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమం ఇంతకు మునుపు ఎప్పుడైనా జరిగిందా అనే అంశంపై చర్చకు రాగలరా అని ఆమె ఈ సందర్భంగా ప్రతిపక్షాలకు సవాల్ విసిరారు. హామీలిచ్చి మోసం చేసిన మోసగాడు చంద్రబాబు అయితే ఇచ్చిన హామీలను అమలు చేసిన మొనగాడు జగన్ అని ఆమె కొనియాడారు. ఈ తూర్పు కనుమల్లో మరోసారి వైసీపీ జెండా విజయకేతనం ఎగురవేయడం ఖాయమని ఆమె జోస్యం చెప్పారు. ఉప ముఖ్య మంత్రులు పీడిక రాజన్నదొర, బూడి ముత్యాల నాయుడు మాట్లాడుతూ పొత్తులతో మాయగాళ్ళు వస్తున్నారని అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. చంద్రబాబు సీఎంగా ఉన్న హయాంలో జరిగిన మోసాలను గుర్తు చేసుకోవాలని ఈ సందర్భంగా హితవు పలికారు. జగన్ హయాంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమంపై చర్చకు రావాలని రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో తాము సవాల్ చేస్తున్నా గతంలో ఇచ్చిన హామీలకు దిక్కు లేదు గానీ ఇప్పుడు తగుదునమ్మా అంటూ కొత్త హామీలతో చంద్రబాబు జనంలోకి వస్తున్నారని ఆక్షేపించారు."ఏం పిల్లడో ఎల్దం వస్తవా" అనే జానపద గేయాన్ని పాడి రాజన్నదొర సభికుల్ని ఉత్సాహపర్చారు. విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ గత పాలకులు గిరిజన ప్రాంతంలో అభివృద్ధిని విస్మరించారని విమర్శించారు. గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి జరిగినా, సంక్షేమం జరిగినా అది కేవలం జగన్ వల్ల మాత్రమేనని స్పష్టం చేశారు. గత ఎన్నికల్లో ఉమ్మడి విజయనగరం జిల్లాలోని తొమ్మిది అసెంబ్లీ నియోజకవర్గాల్లోను, మూడు పార్లమెంటు నియోజకవర్గాల్లోనూ వైసీపీ విజయకేతనం ఎగురవేసిందని, రాబోయే ఎన్నికల్లో కూడా ఇదే విధంగా వైసీపీని ఆదరించాలని ఆయన ఈ సందర్భంగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. చంద్రబాబుకి బుద్ధి వచ్చేలా వచ్చే ఎన్నికల్లో కూడా కురుపాం నియోజకవర్గం నుంచి పుష్పశ్రీ వాణిని భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. విజయ నగరం ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, అరకు ఎంపీ గొట్టేటి మాధవి, పార్వతీపురం ఎమ్మెల్యే అలజంగి జోగారావు, పార్వతీపురం వైసీపీ అధ్యక్షుడు శత్రుచర్ల పరీక్షిత్ రాజు మాట్లాడుతూ మాట్లాడుతూ దేశంలో ఏ ఒక్కరూ సాధించలేని విజయాన్ని గత ఎన్నికల్లో సాధించిన ఒకే ఒక్కడు జగన్ మాత్రమేనని అన్నారు.

# రాష్ట్ర స్థాయి పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

**రాజవొమ్మంగి, నవంబరు 29, ప్రభాతవార్త** కాకినాడలో జె.ఎన్.టి.యులో జరిగిన రాష్ట్రస్థాయి క్రియ పిల్లలు పండుగ పోటీల్లో రాజవొమ్మంగి అల్లూరి సీతారామరాజు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు 60 మంది పాల్గొన్నారు. కోలాటం, పాటలు పాడుదాం, మట్టితొ బొమ్మలు, చిత్రలేఖన పోటీలు, జానపద నృత్యం, అంతర్జాలంలో అన్వేషణ, లఘుచిత్ర సమీక్ష పోటీల్లో పాల్గొని కోలాటంలో రాష్ట్ర స్థాయి తృతీయ బహు మతిని సాదించారు. 16 మంది విద్యార్థులకు బుధవారం అభినందన సభ పాఠశాలలో ప్రధానోపాద్యాయులు గోపాలకృష్ణ అద్యక్షతన జరిగింది. విద్యార్థులకు మెమొంటోలు, బహుమతులను ఇచ్చి అభినందించారు. ఈవిజయానికి కారణమైన డ్రాయింగ్ టీచరు కొండబాబును ప్రధానోపాద్యాయులు



గోపాలకృష్ణ, చైర్మన్ చింతలపూడి వీరబాబు, ఉపాద్యాయులు అభినందించారు. ఈకార్యక్రమంలో సిహెచ్.వి.వి. ఎస్.ఎన్. మూర్తి, జి.నానాజీ, ఆశాప్రెస్కిల్లా, ఎస్.అప్పారావు పాల్గొన్నారు.

# 'డబుల్ ఇస్మార్ట్'..మరో 100 రోజుల్లో..

డైనమిక్ డైరెక్టర్ పూరి జగన్నాథ్, ఉస్తాద్ రామ్ పోతినేని మోస్ట్ అవైటెడ్ సీక్వెల్ డబుల్ ఇస్మార్ట్ షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. ప్రస్తుతం ముంబైలో జరుగుతున్న షూటింగ్‌లో ప్రధాన తారాగణం పాల్గొంటుంది.. బాలీవుడ్ స్టార్ హీరో సంజయ్‌దత్ పవర్‌ఫుల్ పాత్రను పోషిస్తున్న ఈచిత్రంలో కొందరు ప్రముఖ నటీనటులు కూడ ముఖ్యపాత్రల్లో నటిస్తున్నారు.. సినిమా విడుదల తేదీలో ఎలాంటి మార్పు ఉండదని మేకర్స్ మరోసారి స్పష్టం చేశారు. డబుల్ ఇస్మార్ట్ వచ్చే ఏడాది మార్చి 8న మహాశివరాత్రికి ప్రేక్షకుల ముందుకు రానుంది.. విడుదల తేదీని స్పష్టం చేయటానికి మేకర్స్ వందరోజుల కౌంట్‌డౌన్ పోస్టర్‌ను విడుదల చేశారు. పోస్టర్ రామ్ పోతినేని ట్రెండీ



హెయిర్‌డో, షేడ్స్ ధరించి సూపర్ స్టైలిష్ ఇంకా మ్యాసీవ్ అవతార్‌లో ప్రజెంట్ చేసింది.. షర్టు, జీన్స్‌తో జాకెట్ ధరించి, తుపాకీని పట్టుకుని టెర్రిఫిక్‌గా కన్పించారు రామ్.. అతని వెనుక చాలా వెపన్స్ ఉన్నాయి. సినిమాలో మనం చూడబోతున్న మాస్, యాక్షన్ వైబ్‌ను పోస్టర్ సూచిస్తోంది. ఇస్మార్ట్ శంకర్‌తో సహా పలు చిత్రాల్లో పూరీ జగన్నాథ్‌కు సెన్సేషనల్ మ్యూజిక్‌అందించిన మెలోడీ బ్రహ్మ మణిశర్మ డబుల్ ఇస్మార్ట్‌కు సంగీతం అందిస్తున్నారు. పూరి కనెక్ట్స్ బ్యానర్‌పై పూరి జగన్నాద్, చార్మి కౌర్ నిర్మిస్తున్నారు.. సాంకేతికగా అత్యున్నత ప్రమాణాలతో హైబడ్జెట్‌తో డబుల్ ఇస్మార్ట్ రూపొందుతోంది.. ఈచిత్రానికి సంబంధించిన ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలనుత్వరలో మేకర్స్ వెల్లడించనున్నారు.. ఈచిత్రం తెలుగు,తమిళ, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో విడుదల కానుంది. .



# డిఫరెంట్ రోల్స్!

అందాల భామ రష్మిక మదన్న ఇటీవలకాలంలో తన ప్లానింగ్ డిఫరెంట్‌గా ఉండేలా ప్లాన్ చేస్తుందనే టాక్ విన్పిస్తోంది.. కమర్షియల్ మూవీస్ తోపాటు లేడీ ఓరియెంటెడ్ చిత్రాల్లో నటిస్తోంది.. అంతేకాకుండా కీలక పాత్రల్లోనటించే అవకాశం వస్తే ఏ మాత్రం మిస్‌కాకుండా చూసుకుంటోందట.. చిన్న పాత్ర అయినా బలంగా ఉంటే చాలు నో అనకుండా చేస్తోంది.. కాగా సీతారామం మూవీలో అఫ్రీన్ రోల్‌లోఎంతగా మెప్పించిందో తెలిసిందే. అన్నిభాషలను బ్యాలెన్స్ చేస్తూ తన కెరీర్‌లో దూసుపోతుందనే వ్యాఖ్యలు విన్పిస్తున్నాయి.






అబుదబి గ్రాండ్ ప్రిక్స్: ప్రియాంక చోప్రా..

క్రైమ్ సస్పెన్స్, థ్రిల్లర్ జాన్‌లో ఎన్నో చిత్రాలు వచ్చాయి.. మొదటిసారిగా క్లూస్‌టీం ప్రాముఖ్యతను చూపించేలా అథర్వ చిత్రాన్ని తెరకెక్కించారు. ఈమూవీని నూతలపాటి నరసింహ, అనసూయమ్మ సమర్పణలో పెగ్గోఎంటర్‌టైన్‌మెంట్స్‌బ్యానర్‌పై నిర్మించారు. ఈమూవీలో కార్తీక్ రాజు,సిమ్రాన్ చౌదరి, ఐరా హీరోహీరోయిన్లుగా నటించారు.. ఈచిత్రానికి మహేష్‌రెడ్డి దర్శకత్వం వహిస్తున్నారు.. సుభాష్ నూతలపాటి నిర్మించారు. విజయ., ఝాన్సీ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్లుగా వ్యవహరిస్తున్నారు. డిసెంబర్ 1న ఈచిత్రం థియేట్రికల్‌లోకి రాబోతోంది.. ఈ క్రమంలో హీరో కార్తీక్ రాజు మీడియాతో మాట్లాడారు.

## 'అథర్వ' చాలా కొత్తగా ఉంటుంది:



**అథర్వ ప్రయాణం ఎలామొదలైంది? మీ పాత్ర ఎలా ఉండబోతోంది?**

దర్శకుడు మహేష్‌రెడ్డి గారిని పది నిముషాలు కథ చెప్పమన్నాను.. కథ ఇంట్రెస్టింగ్‌గా ఉండటంతో ఆ చర్చలుమూడు గంటలపాటు జరిగాయి.. విన్న వెంటనే కథ బాగా నచ్చింది. అలా అథర్వను ప్రారంభించాం.. ఇందులో హీరో పాత్రకు ఆస్తమా ఉంటుంది. అందుకే పోలీసు అవ్వాలనేకోరిక ఉన్నా కాలేకపోతాడు.. చివరకు క్లూస్ టీంలో జాయిన్ అవుతాడు..

**నిర్మాణ విషయంలో నిర్మాతలు ఎలా సహకరించారు?**

నిర్మాతలు (శ్రీనివాస్, సుభాష్) ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా నిర్మించారు. సిని మాకు సెట్లు కావాలంటే సెట్ల వేయిం చారు. మూవీ కోసం చాలా కష్టపడ్డారు. ఖర్చుకు ఎక్కడా వెనుకాడలేదు.

**చిత్రంలో ఉండే కొత్త పాయింట్ ఏంటి?**

క్రైమ్,సస్పెన్స్ థ్రిల్లర్ అన్నీ కూడ ఒకే ఫార్మాట్‌లో ఉంటాయి.. కానీ ఈ మూవీ లోఎలాంటి క్లూస్ లేని ఓ కేసుని ఎలా పరిష్కరించారు అనేది ఆసక్తికరంగా ఉంటుంది... అదే ఈసినిమాలో కొత్త పాయింట్.

**ఇలాంటి సినిమాల్లో నటించటం ఎలాంటి అనుభూతిని ఇచ్చింది?**

ఇలంటి జానర్‌లో నటించే టైంలో ఎక్స్‌ప్రెషన్స్ చాలా ఇంపార్టెంట్.. మన నటన మీదే సినమా అంతా ఆధారపడి ఉంటుంది... నాకు ఈపాత్ర ఛాలెంజింగ్‌గా అన్పించింది.

**ఈచిత్రంలో హీరో, హీరోయిన్ల పాత్ర ఎలా ఉంటుంది?**

క్రైమ్ జర్నలిస్టు (సిమ్రాన్ చౌదరి)గా ఒకరు. సినిమాలో సినిమా హీరోయిన్ (ఐరా)గా మరొకరు నటించారు. రెండు పాత్రలకు చాలా ఇంపార్టెన్స్ ఉంటుంది. సిమ్రాన్ చౌదరి పాత్రకు, నా క్యారెక్టర్‌కు చిన్న ఫ్లాష్‌బ్యాక్ సీన్ కూడ ఉంటుంది.

**ఈసినిమాను చూసిన తర్వాత క్లూస్‌టీం ఎలా స్పందించింది?**

క్లూస్ టీం కోసం స్పెషల్‌గా షోను వేయించాం.. మూవీని చూసిన వారంతా సంతోషించారు. జనరల్‌గా వాళ్లు క్రైమ్ థ్రిల్లర్‌లను చూడరంట.. కానీ మా అథర్వను చూసి మెచ్చుకున్నారు.. క్లూస్‌టీం ఆఫీసర్లు కార్తీక్ రాజు పాత్రలా ఉండాలని కాంప్లిమెంట్ ఇచ్చారు.

**'కౌసల్య కృష్ణమూర్తి' తర్వాత గ్యాప్ వచ్చింది?**

కౌసల్యా కృష్ణమూర్తి తర్వాత చాలా ఆఫర్లువచ్చాయి.. కానీ ఆ తర్వాత కరోనా వల్ల గ్యాప్ వచ్చింది. ఇపుడు అచితూచి కథలు ఎంచుకుంటున్నాను.. ఏ చిన్న తప్పు జరగకుండా చూసుకుంటున్నాను.. డిసెంబర్7 నుంచి కొత్త సినిమాను ప్రారంభిస్తున్నాను.. పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీలో ఓసినిమా కంప్లీట్ చేశాను..

**ఎలాంటి జానర్‌లో సినిమా చేయాలని ఉంది?**

ఫుల్ ఎంటర్‌టైన్‌మెంట్ జానర్‌లో ఈ మూవీని చేయాలని ఉంది.. ఈవివి సత్య నారాయణ గారి స్టైల్‌లో ఓ సినిమాను చేయాలని ఉంది.. కుటుంబ సమేతంగా చూడదగ్గ చిత్రాలు చేయాలని ఉంది.

# ధోని నుంచి సర్‌ప్రైజ్ గిఫ్ట్

యూత్‌స్టార్ నితిన్ హీరోగా శ్రీలీల హీరోయిన్‌గా తెరకెక్కుతున్న చిత్రం ఎక్స్‌ట్రా ఆర్డినరీ మ్యాన్.. ఈచిత్రానికి వక్కంతం వంశీ దర్శకత్వం వహిస్తున్నారు. ట్రైలర్‌తో మంచి బజ్ ఏర్పరచుకున్న ఈచిత్రంయూనిట్ ఇపుడు ప్రమోషన్స్ వేగం పెంచేసింది.. ఈతరుణంలో నితిన్‌కు ఓ సర్‌ప్రైజ్ ఎదురైంది.. క్రికెట్ లెజండ్, భారత జట్టు మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోని నుంచి రావటం విశేషం.. తన ఆటో





గ్రాఫ్ ఉన్న ఓ టీషర్ట్ రావటం జరిగింది.. దీంతో నితిన్ ఈ హ్యాపీ మూమెంట్‌ను ఆ టీషర్ట్ పట్టుకునిఉన్న ఫొటోను షేర్ చేశారు. ఇపుడిది ఇండస్ట్రీలోవైరల్‌గా మారింది. కాగా ఎక్స్‌ట్రా ఆర్డినరీమ్యాన్ డిసెంబర్ 8న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

# 'డంకీ'లో తాప్సీతో కుస్తీ సీన్...



షారూక్‌ఖాన్, రాజ్‌కుమార్ హిరాణి కాంబినేషన్‌లో రూపొందుతున్న చిత్రం 'డంకీ'..రీసెంట్‌గా లుట్ పుట్ గయా. అనే సాంగ్‌ను డంకీ డ్రాప్2గా మేకర్స్ రిలీజ్ చేసిన సంగతి తెలిసిందే. హార్డీ పాత్రలో షారూక్. మను పాత్రలో తాప్సీ మధ్య ఉండే ప్రేమను తెలియజేసే ఈ పాటకు వరల్డ్‌వైడ్‌గా అమేజింగ్ రెస్పాన్స్ వచ్చింది. ఫ్యాన్స్, సినీ ప్రేక్షకులతోపాటు సంగీతాభిమానులు సైతం ఈ పాటకు ఫిదా అయ్యారు.. ఇపుడు మరోసారి జవాన్ సినిమాలో కుస్తీ గ్రౌండ్ మ్యాజిక్‌ను షారూక్ డంకీలోనూ తాప్సీతో రిపీట్ చేస్తున్నారు. ఈవిషయం తెలిసిన నెటిజన్స్, దీని గురించి సోషల్ మీడియా లో మాట్లాడుకుంటున్నారు.. షారూక్, దీపిక మధ్య జవాన్ మూవీలో చూపించిన కుస్తీ సీన్ ఎంత పాపుల్ అయ్యిందో మనకు తెలిసిందే.. ఇపుడు అదే మ్యాజిక్‌ను డంకీలోనూ రిపీట్ చేయబోతున్నారు కింగ్‌ఖాన్.. దీని గురించి ఫ్యాన్స్ చాలా ఎగ్జయిట్ అవుతూ షారూక్ సరికొత్త రొమాంటిక్ పంథాను కనుగొన్నారని

**యువసామ్రాట్ అక్కినేని నాగచైతన్య 'దూత' వెబ్‌సిరీస్‌తో ప్రేక్షకులను అలరించటానికి సిద్ధమయ్యారు. 'దూత' నాగచైతన్య నటించిన తొలి వెబ్‌సిరీస్ కావటంతో దీనిపై ప్రేక్షకుల్లో చాలా ఆసక్తినెలకొంది.. సూపర్ నాచురల్‌థ్రిల్లర్‌గా రూపొందిన ఈ వెబ్‌సిరీస్‌కు క్రియేటివ్ డైరెక్టర్ విక్రమ్ కె.కుమార్‌దర్శకత్వం వహించారు. ప్రియా భవానీశంకర్, పార్వతి తిరువోతు, ప్రాచీ దేశాయ్ ఇతర కీలకపాత్రల్లో నటించారు. నార్త్‌స్టార్ ఎంటర్‌టైన్‌మెంట్ ప్రై.లి. బ్యానర్‌పై నిర్మాత శరత్‌మరార్ ఈ వెబ్‌సిరీస్‌ను ప్రతిష్టాత్మకంగా నిర్మించారు. డిసెంబర్1న ప్రైమ్ వీడియోలో తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో ఈ సిరీస్ ప్రసారంకానుంది.. ఈ నేపథ్యంలో విక్రమ్ కె.కుమార్ మీడియాతో మాట్లాడారు.**

## జర్నలిస్టు లాంటి గట్స్ పాత్రలో నాగచైతన్య కన్పిస్తారు



**'దూత'తో ప్రేక్షకులకు ఎలాంటి అనుభూతిని పంచబోతున్నారు?**

13బి తర్వాత నేను సూపర్ నాచురల్ జోనర్‌లో సినిమాలుచేయలేదు.. నిజంగా ఆ జానర్‌నుమిస్ అయ్యాను.. వెబ్ నుంచి ఇలాంటి అవకాశం ఇచ్చిన నేపథ్యంలో లాంగర్ ఫార్మాట్‌లో ఇలాంటి జానర్‌ను చేయాలని అనుకున్నాను.. దూత ఆలోచన ఎప్పటి నుంచో ఉంది. నాగచైతన్య గారికి చెప్పాను.. ఆయనకి చాలా నచ్చింది.. .తర్వాత స్క్రీన్‌ప్లే చేశాను.. ఇదొక సూర్ నాచురల్‌థ్రిల్లర్... చాలా మలుపులు ఉంటాయి.. లాంగర్ ఫార్మాట్‌లో ప్రతి ఎపిసోడనకి ఒక మలుపు ఉండాలి... కథతోపాటు ప్రేక్షకుడిని చివరి వరకూ తీసుకెళ్లాలి. ఇది పెద్ద సవాల్.రైటింగ్ ప్రాసెస్‌ను చాలా ఎంజాయ్ చేశాను. ఈ షోపై ప్రేక్షకుల స్పందన తెలుసుకోవటానికి ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను.

**'దూత' నేపథ్యం ఏంటి?**

ధూత అంటే మెసేంజర్.. ఒక సంఘటనను ప్రజల వద్దకు చేరవేసి జర్నలిస్టు కూడ దూతనే.. ఇది ఒక జర్నలిస్టు నేపథ్యంలో జరుగుతుంది.

**దూత ఆలోచనని వెబ్ కోసమే అనుకున్నారా?**

దూత ఆలోచన ఎప్పటి నుంచో ఉంది. ఆ లోచనను స్క్రీన్‌ప్లేగా రాసుకున్నపుడు మాత్రం వెబ్ సిరీస్‌ను దృష్టిలో పెట్టుకునే రాశాను.కొన్ని ఆలోచనలు రెండుగంటలకే సరిపోతాయి.. ఇంకొన్ని ఆలోచనని చాలా విస్తృతంగా చూపించవచ్చు.. దూత ఆలోచనకు ఎనిమిది ఎపిసోడ్లను హోల్డ్‌చేసే బలం ఉంది.

**వెబ్‌సిరీస్ చేయటం ఎలా అన్పించింది?**

ఓటిటికి ఓ గొప్ప సౌలభ్యం ఉంది.. ఇపుడు విడుదల అవుతున్న దూత దాదాపు 240 దేశాల్లో ప్రసారం కానుంది.. ప్రపంచంలో నలుమూలలా ప్రేక్షకులుచూస్తారు.. మనం కొరియన్, ఫారిన్ షోస్ చూస్తుంటాం. మన తెలుగు షో కూడ వాళ్లు చూడాలనే ఆసక్తి మనకి ఉంటుంది.. దూత సూపర్ నాచురల్ జానర్.. ఇలాంటి జానర్‌కు ప్రపంచ వ్యాప్తంగా ఫ్యాన్స్ ఉన్నారు.. మన షోను కూడ వాళ్లు ఎంజాయ్ చేయటం మంచి అనుభూతి.

**నాగచైతన్యకు కథ చెప్పినపుడు ఆయన రియాక్షన్ ఏంటి?**

నేను, చైతు మంచి ఫ్రెండ్స్.. మూడోసారి కలిసి పనిచేశాం.. మనం చేసిన సమయంలోనే చైతుకి ఓ హారర్ కథ చెప్పాను.. అయితే తనకి ఘోస్ట్ స్టోరీస్ అంటే భయం.. హారర్ కథలు వద్దురా నాకు భయం అన్నారు (నవ్వుతూ).. దూత కథ మాత్రం తనకి చాలా నచ్చింది.. ఇదిసూపర్ నాచురల్ థ్రిల్లర్ ఫిక్షనల్ స్టోరీ.

**నాగచైతన్యను డిఫరెంట్ లుక్‌లో చూపిస్తున్నారు కదా.. లుక్ విషయంలో ఎలాంటి కేర్ తీసుకున్నారు?**

దూతకి ముందు ఆయన థాంక్ యు సినిమా చేశారు.. అందులో గడ్డం ఉంటుంది.. అంతకు ముందు చేసిన సినిమా లవ్‌స్టోరీలోకూడ గడ్డంతో కన్పించారు. తను గడ్డంలో చాలా అందంగా కన్పిస్తారు.. నాకు కూడ చైతుని గడ్డం లుక్‌లోనేచూడటం ఇష్టం.. అయితే దూతకి వచ్చేసరికి కొంచెం కొత్తగా ప్రయత్నిద్దాం అన్నారు. క్లీన్ గడ్డంలో కన్పిస్తా ఎలా ఉంటుందో చూడు అన్నారు. .అలా ఒక ఫొటో పంపించారు. క్లీన్ షేవ్.. మీసంలో చాలా అద్భుతంగా కన్పించారు.. అదే లుక్‌ని ఫిక్స్ అయ్యాం..

**జర్నలిస్టు పాత్ర నేపథ్యంలో.. ఫిక్షనల్ స్టోరీ. ఇది చాలా వైవిధ్యంగా అన్పిస్తుంది కదా?**

జర్నలిసుట అంటే చాలా పవర్‌ఫుల్ రోల్.. ప్రజాస్వామ్యంలో జర్నలిజం ఒక మూలస్థంభం.. అందులోనూ ఇన్వెస్టిగేటివ్ జర్నలిజంలో చాలా రిస్క్ ఉంటుంది. ఆ వృత్తిలో ఉండాలంటే చలా గట్స్ కావాలి.. అందరూ ఆ పని చేయలేరు.. ఈకథలో అలాంటి పాత్రని చాలా అద్భుతంగా చిత్రీకరించటం జరిగింది. ఈ సూపర్ నాచురల్ థ్రిల్లర్‌లో చాలా లేయర్లు ఉన్నాయి.. అవి ప్రేక్షకులకు తాజా థ్రిల్లింగ్ ఎక్స్‌పీరియన్స్‌ను ఇస్తాయి.

**మీకు ఇష్టమైన వెబ్‌సిరీస్‌లు?**

ఫ్యామిలీ మ్యాన్, పాతల్ లోక్, స్కాం, జూబ్లీ ఇలా చాలా షోస్ ఇష్టం.

# అభిమానుల రుణం తీర్చుకోలేను: 'సుడిగాలి' సుధీర్

బుల్లితెరపై సుడిగాలి సుధీర్‌కు ఉన్న క్రేజ్ తెలిసిందే.. ఆయన ఇపుడు హీరోగా నటించిన చిత్రం కాలింగ్ సహస్ర.. షాడో మీడియా ప్రొడక్షన్స్, రాధా ఆర్ట్స్ పతాకాలపై అరుణ్ విక్కిరాలా దర్శకత్వంలో రూపొందుతోది.. విజేష్ తయాల్, చిరంజీవి పమిడి, వెంకటేశ్వర్లు కాటూరి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. సుధీర్‌సరసన డాలీషా హీరోయిన్‌గా నటిస్తోంది.. ఈచిత్రాన్ని డిసెంబర్ 1న విడుదల చేస్తున్నారు. ఈసందర్భంగా ప్రీరిలీజ్ ఈవెంట్‌ను బుధవారం నిర్వహించారు.. జేడీ చక్రవర్తి, దర్శకుడు దశరథ్, బొమ్మరిల్లు భాస్కర్ ముఖ్యఅతిథులుగా విచ్చేశారు.. సుడిగాలి సుధీర్



మాట్లాడుతూ, నాకు మంచి పాత్రను, సవాల్‌తో కూడుకున్న పాత్రను ఇచ్చిన అరుణ్‌గారికి ధన్యవాదాలు అన్నారు. నాలోని ఇంకోకోణాన్నిచూపించేపాత్ర వచ్చిందన్నారు. డాలీషాతో పనిచేయటం ఆనందంగా ఉందన్నారు. ఆమె నటిస్తూ ఉంటే ఎంతో కాంపిటేటివ్‌గా అన్పించిందన్నారు. బెక్కెం వేణుగోపాల్‌గారు మా చిత్రం ప్రమోట్‌లో సాయం చేశారనానరు. మంచి థియేటర్లలో విడుదల చేసేలా హెల్ప్‌చేశార్నారు.. అందరికీ ఎప్పటికీ రుణపడిఉంటానని అన్నారు. ఎన్ని జన్మలు ఎత్తినా ఆ రుణం తీర్చుకోలేనని అన్నారు.'గాలోడు' సినిమా అభిమానుల వల్లే హిట్ అయ్యిందని తెలిపారు. ఇకపై కొత్త కంటెంట్, మంచి సినిమాలు తీస్తానన్నారు. 1వ తేదీన మా సినిమాను చూడండి అని కోరారు. కార్యక్రమంలో నిర్మాత బెక్కెం వేణుగోపాల్, విజేష్ తయాలన, వెంకటేశ్వర్లు కాటూరి, దర్శకుడు దశరద్, బొమ్మరిల్లు భాస్కర్, నందినీరెరడ్డి, అరుణ్ విక్కిరాల, జెడి చక్రవర్తి, డాలీషా, బలగం వేణు,విరాజ్ అశ్విన్ తదితరులు ప్రసంగించారు.



# హెడ్‌కోచ్‌గా ద్రవిడ్ కొనసాగింపు!

**న్యూఢిల్లీ:** భారత క్రికెట్ జట్టు ప్రధాన కోచ్‌గా రాహుల్‌ద్రవిడ్‌ను కొనసాగిస్తున్నట్లు బిసిసిఐ ప్రకటించింది. ప్రధాన కోచ్‌గా కొనసాగేందుకు ద్రవిడ్‌కూడా సుముఖత వ్యక్తంచేసాడు. దీనితో బిసిసిఐ అధికారికంగా ప్రకటించింది. రాహుల్‌తోపాటు ఇప్పటికే ఉన్న సహాయక సిబ్బంది పదవీకాలాన్ని కూడా బిసిసిఐ పొడిగించింది. దీనిప్రకారం బ్యాటింగ్‌కెఓచ్ విక్రమ్ రాథోడ్, బౌలింగ్‌కోచ్ పరాస్ మాంబ్రే, ఫీల్డింగ్ కోచ్ దిలీప్‌కు పొడిగింపు లభించింది. అయితే వీరు ఎప్పటివరకూ ఈపదవిలో ఉంటారనేది మాత్రం బిసిసిఐ వెల్లడించలేదు. వచ్చే ఏడాది టి20 ప్రపంచకప్, 2025లో ఛాంపియన్స్ ట్రోఫీలు జరగనున్నాయి. టీమిండియాతో గత రెండేళ్లప్రయాణం ఎన్నో జ్ఞాపకాలు అందించిందని, ఎన్నో ఎత్తుపల్లాలు చవిచూసామని మేనేజ్‌మెంట్‌తోపాటు జట్టునుంచి కూడా తనకు ఎంతో సహకారం లభించిందని ద్రవిడ్ అన్నాడు. డ్రెస్సింగ్‌రూమ్‌లో సృష్టించిన వాతావరణం పట్ల ఎంతో గర్వంగా ఉందని, జట్టులో మంచి ఆటగాళ్లు ఉన్నారని, మేం సరైన దారిలోనే ఉన్నామన్నారు. మా సన్నద్ధతపై స్పష్టత ఉందని నాపై నమ్మకం ఉంచి ఛాన్స్ ఇచ్చిన బిసిసిఐకి ధనయవాదాలు నా విజన్ పట్ల విశ్వాసంతో మద్దతుగా నిలిచిందని పేర్కొన్నాడు. వన్డేప్రపంచకప్ ముందు జట్టు చాలా సవాళ్లను ఎదుర్కొన్నదని అన్నింటిని తట్టుకుని నిలబడగలిగామన్నాడు. ఆసమయంలోకూడా బిసిసిఐ మద్దతు మరువేమని, జట్టుకోసం కొన్నిసార్లు కుటుంబానికి దూరంగాఉండాల్సి వచ్చేందని, నాకోసం నాకుటుంబసభ్యులు చాలా తానయగాలు చేసారన్నాడు. వారి మద్దతు ఎప్పుడూ మరువలేనన్నాడు. బిసిసిఐ అధ్యక్షుడు రోజర్‌బిన్నీ, కార్యదర్శి జైషాలు కూడా రాహుల్‌కు శుభాకాంక్షలు తెలిపారు. వన్డేప్రపంచకప్ తర్వాతకోచ్‌గా ద్రవిడ్ పదవీకాలం ముగిసిన సంగతి తెలిసిందే. దాంతో ఆతడిని అదేపదవిలో కొనసాగమని క్రికెట్ మాజీలు, బిసిసిఐ పెద్దలుకొంతకాలంగా ఆడుగుతూ వస్తున్నారు. కెప్టెన్ రోహిత్‌శర్మ, చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్‌లు కూడా అదే కోరుకున్నారు. తొలుత విముఖతచూపించిన ద్రవిడ్ ఆ తర్వాత అంగీకరించాడు.

# ప్రొటీస్‌తో సిరీస్‌కు వీరిద్దరూ ఉన్నట్లేనా?



**న్యూఢిల్లీ:** ఆస్ట్రేలియాతో ప్రస్తుతం టీమిండియా టి20 సిరీస్ ఆడుతోంది. సీనియర్లు రోహిత్‌శర్మ, విరాట్‌కోహ్లీతోపాటు జస్‌ప్రీత్‌బుమ్రా, షమీ, సిరాజ్, జడేజా వంటి సీనియర్లు లేకుండానే సూర్యకుమార్ కెప్టెన్సీతో బరిలోకి దిగింది. వచ్చేనెల 10నుంచి సుమారు నెలరోజులపాటుసాగే దక్షిణాఫ్రికా పర్యటనకు సీనియర్లు మొత్తం వస్తారన్న అంచనాలున్నాయి. కానీ స్టార్ బ్యాటర్లు విరాట్‌కోహ్లీ, రోహిత్‌శరనమలు మాత్రం పరిమిత ఓవర్ల సిరీస్‌లకు అందుబాటులోకి రాకపోవచ్చన్న సమాచారం ఉంది. ఇప్పటికే విరాట్‌కోహ్లీ వన్డే టి20 సిరీస్‌నుంచి తనకు విశ్రాంతి ఇవ్వాలని బిసిసిఐకి ప్రతిపాదించాడు. టెస్టు సిరీస్‌కు అందుబాటులో ఉంటానని చెప్పాడు. గత ఏడాది టి20 ప్రపంచకప్ ముగిసిన తర్వాత ఇప్పటివరకూ విరాట్‌పొట్టి ఫార్మాట్‌లో ఆడలేదు. తాజాగా వన్డేప్రపంచకప్‌లో ఆతడే టాప్ స్కోరర్ అయినా దక్షిణాఫ్రికాతో వన్డేలకు దూరంగా ఉండాలనుకోవడం మాత్రం అభిమానుల్లో అనుమానాలను పెంచుతోంది. పరిమిత ఓవర్ల క్రికెట్‌నుంచి వైదొలిగేందురకే ఈ నిర్ణయం తీసుకున్నాడా అన్న చర్చనడుస్తోంది. మరోవైపు కెప్టెన్ రోహిత్‌శర్మనుంచి ఎలాంటి ధృవీకరణ రాలేదు. బుమ్రా, జడ్డు, షమీ, సిరాస్‌లు మాత్రం మూడు ఫార్మాట్లలో ఉంటారు. దక్షిణాఫ్రికాతో టీమిండియా మూడు వన్డేలు, రెండు టెస్టులను టీమిండియా ఆడుతుంది. డిసెంబరు 10న మొదలయ్యే టూర్ జనవరి 7తో ముగుస్తుంది. భారత జట్టుచీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ సారథ్యంలోని సెలక్షన్ కమిటీ ఈ సిరీస్‌లకు జట్ల ఎంపికపై కసరత్తులుప్రారంభించింది. ప్రస్తుతం కోహ్లీ కుటుంబంతో లండన్ విహారయాత్రకు వెళితే రోహిత్‌కూడా యుకెలోనే ఉన్నట్లు క్రికెట్ వర్గాలు తెలిపాయి. ఆసీస్‌తో వన్డేప్రపంచకప్ ఫైనల్‌లో ఓటమితో భారత ఆటగాళ్లు తీవ్ర నిరాశకు గురైన సంగతి తెలిసిందే.

# మరోమూడేళ్లు ఐపిఎల్‌లో ధోనీ



**చెన్నై:** టీమిండియా మాజీ కెప్టెన్ చెన్నై సూపర్‌కింగ్స్ సారథి మహేంద్రసింగ్‌ధోనీపై దక్షిణాఫ్రికా దిగ్గజ బ్యాటర్ ఎబిడివిలియర్స్ ఆసక్తికర వ్యాఖ్యలుచేసాడు. ధోని ఒక సర్‌ప్రైజ్ ప్యాకేజ్ అని ఆతడి భవిష్యత్తు అంచనావేయడం ఎవరికీ సాధ్యంకాదన్నాడు. ఏదేమైనా ఐపిఎల్ 2024 వేలం నేపథ్యంలో సీఎస్కే ఫ్రాంచైజీ తీసుకున్న నిర్ణయం తనకు సంతోషం ఇచ్చిందని హర్షం వ్యక్తంచేసాడు. 2023లో సిఎస్కే విజేతగా నిలిచింది. అంతకుముందు సీజన్‌లో ఘోరంగా విఫలం అయింది. 41ఏళ్ల ధోనీ వయసు రీత్యా వచ్చే ఏడాది ఐపిఎల్‌కు వీడ్కోలు పలుకుతాడని అన్నారు. కానీ రిటెన్షన్ గడువు ముగిసే నేపథ్యంలో సిఎస్కే తమ రిటెన్షన్ లిస్టులో ధోనీపేరును చేర్చడం అభిమానుల్లో కొతనత ఉత్సాహం నింపింది. ఈక్రమంలోనే ఎబీడీ స్పందిస్తూ ధోనీ మరో రెండుమూడేళ్లపాటు ఐపిఎల్‌లో కొనసాగుతాడు. ఆసక్తి ఉందని అన్నాడు. రిటెన్షన్‌లో ఆతడిపేరు చూడగానే ఎంతో సంతోషం కలిగిందని, గత సీజన్ ఆతడికి చివరిది అవుతుందంటూ వార్తలు వచానచయి. అయితే 2024 సీజన్‌కూడా ఆడేందుకు సిద్ధం అవుతున్నాడని అన్నాడు. ఇంకో రెండుమూడేళ్లపాటు ఆతడు ఐపిఎల్‌లోకొనసాగే అవకాశం ఉంది. వచ్చే ఎడిషన్‌లో ఆతడు కనిపించనుండటం ఎంతో సంతోషంగా ఉందన్నాడు. గతసీజన్‌లో మోకాలికి గాయం అయినప్పటికీ ధోనీ ఒక్కమ్యాచ్‌కూడా మిస్‌కాకుండా జట్టును టైటిల్ విజేతగా నిలిపాడు.

## వచ్చే ఐపిఎల్ సీజన్‌పై పెరుగుతున్న

# అంచనాలు

**న్యూఢిల్లీ:** ఐపిఎల్ వచ్చే సీజన్‌పై ఇప్పటినుంచే పలురకాల వార్తలు సంచలనం కలిగిస్తున్నాయి. సోషల్ మీడియాలో తేదీలు కూడా ప్రచారంలోకి వచ్చాయి. డిఫెండింగ్ ఛాంపియన్ సిఎస్కే, ఆర్సీబీలే తొలిమ్యాచ్‌తో ఐపిఎల్ 2024 ప్రారంభం అవుతుందని అంచనాలు జోరుగా ఉన్నాయి. గుజరాత్ టైటాన్స్ కెప్టెన్ హార్థిక్ పాండ్యా తిరిగి ముంబయి జట్టులోకి రావడం చర్చనీయాంశం అయింది.





అలాగే ముంబయి ఆల్‌రౌండర్ కామెరూన్‌గ్రీన్‌నురాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఆల్‌క్యాష్ విధానంలో 17.5 కోట్లకు సొంతంచేసుకుంది. ఇక ఆల్‌క్యాష్ విధానంలో ప్లేయర్లు మార్చుకునేందుకు డిసెంబరు 12వరకూ గడువు ఉంది. డిసెంబరు 19న దుబాయి వేదికగా మినీవేలం జరుగుతుంది. ఐపిఎల్‌పై వివిధ క్రీడావెబ్‌సైట్లు కూడాతేదీలుప్రకటిస్తున్నాయి.

మే 22న ప్రారంభం అవుతుందన్న వార్తలుపెరిగాయి. డుప్లెసిస్ కెప్టెన్సీలోని ఆర్సీబీ, ధోనీ కెప్టెన్సీలోని చెన్నై సూపర్‌కింగ్స్ తొలిమ్యాచ్ ఆడతాయని చెపుతున్నాయి.అయితే వచ్చే ఏడాది ఏప్రిల్, మేనెలల్లో సార్వత్రికలు జరగుతాయి. దీనితో మెగా లీగ్ షెడ్యూల్‌పై బిసిసిఐ ప్లాన్ స్పష్టం కావాల్సి ఉంది. ఎన్నికల సమయంలో మ్యాచ్‌లకు భద్రత సవాల్‌గా మారుతుందని, రెండింటికీ ఇబ్బందిలేకుండాషెడ్యూలుచేయాలి. ఎన్నికల సమయంలో జరిగే మ్యాచ్‌లు ఇతర దేశాల్లో నిర్వహించాలన్న యోచన ఉంది.

2009లో ఎన్నికల సమయంలో ఐపిఎల్‌లో దక్షిణాఫ్రికా వేదికగా జరిగింది. 2014లో కొన్ని మ్యాచ్‌లు యుఎఇలో నిర్వహించారు. వచ్చే ఏడాది ఐపిఎల్ సీజన్‌కు సార్వత్రిక ఎన్నికలతోపాటు మరో సవాల్‌కూడా ఉంది. 2024 టి20 ప్రపంచకప్ అమెరికా, వెస్టిండీస్ సంయుక్త వేదికల్లో ఉంటుంది. ఈ టోర్నీ జూన్4నుంచి ప్రారంభం అవుతుంది. అలాగే ఇంగ్లండ్ జట్టు భారత పరనయటనలో భాగంగా చివరిటెస్టు మాఇర్చ 11న ముగియనుంది. ఇక ప్రపంచకప్ ప్రారంభానికి కనీసం రెరండువారాలముందుగానే ఐపిఎల్‌ను ముగించాలనినిర్వాహకులు చెపుతున్నారు. దీనితో మార్చి 22న ఐపిఎల్ 17వ ఐఈజన్‌ప్రారంభజంచి మే 12 లేదా 19న ముగించాలన్న ప్రణాళికలతో బిసిసిఐ ఉందనితెలుస్తోంది.





# నాలుగో టి20కోసం ప్రసిద్‌పై వేటు

## నేడు రాయ్‌పూర్‌లో నాలుగో మ్యాచ్‌కు టీమిండియా

**ముంబయి:** ఆస్ట్రేలియాతో జరిగే ఐదు టి20ల సిరీస్‌లో హ్యాట్రిక్ విజయంతో సిరీస్‌నను గెలుచుకుందామనుకుఎన్న టీమిండియాకు షాక్ తగిలింది. గ్లేన్ మ్యాక్స్‌వెల్ విధ్వంసంలో సులువుగా గెలిచే మ్యాచ్ కూడా టీమిండియా చేజార్చుకుంది. దాంతో టీమిండియా హ్యాట్రిక్ విజయం అందుకోలేకపోయింది. రాయ్‌పూర్ వేదికగా శుక్రవారం జరిగే నాలుగో టి20లో ఆసీస్‌తో అమీతుమీ తేల్చుకోనుంది. మూడో టి20లో ఎదురైన ఓటమికి ప్రతీకారం కోసం సిద్ధం అవుతోంది. మూడో టి20 తప్పులను సరిచేసుకుని విజయంతో పాటు మరో మ్యాచ్ మిగిలి ఉండగానే 3-1 సిరీస్ కైవసంచేసుకోవాలనిచూస్తోంది. మరోపక్క అసాధారణ విజయం సాధించిన ఆసీస్ అదేజోరులో నాలుగో టి20లో గెలిచి చివరి మ్యాచ్‌ను డిసైడర్‌గా మార్చాలనిచూస్తోంది. పెళ్లికోసం ముఖేష్‌కుమార్ జట్టును వీడటంతో తుదిజట్టులో మార్పుచేసిన టీమిండియా నష్టపోయింది. ఆతనిస్థానంలో బరిలోకి వచ్చిన ఆవేశ్‌ఖాన్,ముఖేష్‌లేని లోటు తీర్చలేకపోయాడు. యార్కర్లతో కట్టుదిట్టంగా బౌలింగ్‌చేసే ముకేష్ లోటు స్పష్టంగా కనిపించంది. చివరి రెండు ఓవర్లలో 45 పరుగులను టీమిండియా కాపాడుకోలేకపోయింది. పెళ్లినిపూర్తిచేఉకున్న ముఖేష్‌కుమార్ నాలుగో టి20కి అందుబాటులోకి రానున్నాడు. ఆతడు తుదిజట్టులోకి వస్తే ఆవేశ్‌ఖాన్‌నను పక్కనపెట్టవచ్చు. ఆతనికి మరో అవకాశం ఇవ్వాలనుకుంటేమాత్రం మూడో టి20లో దారుణంగా విఫలం అయిన ప్రసిధ్ కృష్ణపై వేటుపడుతుంది. ఎక్కువ పరుగులిచ్చిన బౌలర్‌గాప్రసిద్ చెత్తరికార్డు నమోదుచేసాడు. ఈ ఒకనకటిమినహా జట్టులోపెద్దగా మార్పులు చోటుచేసుకనే అవకాశం లేదు. శివమ్‌దూబేను తీసుకోవాలనుకుంటే తిలక్‌వర్మ బెంచ్‌కు పరిమితం కావాల్సి ఉంటుంది. అక్షర్‌పటేల్‌స్థానంలో వాషింగ్టన్ సుందర్‌ను ఆడించే అవకాశాలున్నాయి.

టీమిండియా బ్యాటింగ్ విభాగం చాలా పటిష్టంగా ఉంది. రుతురాజ్ గైక్వాడ్, యశస్విజైస్వాల్, ఇషాన్‌కిషన్; సూర్యకుమార్‌యాదవ్, రింకూసింగ్ సూపర్‌ఫామ్‌లో ఉన్నారు. ముకేష్ చేరికతో బౌలింగ్ పటిష్టం అవుతుంది. స్పిన్నర్లు రవిబిష్ణోయ్, అక్షర్‌పటేల్‌లు సత్తాచూపితే టీమిండియాకు తిరుగుండదు. ఇక టీమ్‌లో రుతురాజ్‌గైక్వాడ్; యశస్విజైస్వాల్; ఇషాన్‌కిషన్‌ణ సూర్యకుమార్‌యాదవ్, తిలక్‌వర్మ/శివమ్‌దూబే, రింకూసింగ్, అక్షర్‌పటేల్; రవిబిషోణయ్, అర్ష్‌దీప్‌సింగ్;ముఖేస్‌కుమార్, ప్రసిద్‌కృష్ణ/ఆవేశ్‌ఖాన్‌లు ఉంటారు. ఇక టి20 సిరీస్‌కు కెప్టెన్‌గా సూర్యకుమార్‌యాదవ్, రుతురాజ్‌గైక్వాడ్, ఇషాన్‌కిషన్, యశస్విజైస్వాల్, తిలక్‌వర్మ, రింకూసింగ్, జితేశ్‌శర్మ, వాషింగ్టన్‌సుందర్, అక్షర్‌పటేల్; శివమ్‌దూబే, రవిబిషోణయి, అర్షదీప్‌సింగ్, ప్రసిద్‌కృష్ణ, ఆవేశ్‌ఖాన్, ముకేష్‌కుమార్‌లు ఉంటారు.

# వాణిజ్యం

# అదానీ కంపెనీని కొనేస్తున్న ఐటిసి!

**ముంబై, నవంబరు 29:** అదానీ గ్రూప్ తన కోర్ వ్యాపారాలపై దృష్టిసారించే క్రమంలో కొన్ని వ్యాపారాల నుంచి ఇటీవల తప్పుకుంటున్న విషయం విదితమే. ఇందులో భాగంగా ఎఫ్ఎంసిజి వ్యాపారాన్ని విక్రయించాలని చూస్తోంది. ప్రముఖ మీడియా సంస్థ తాజా నివేదిక ప్రకారం అదానీ గ్రూప్ అదానీ విల్మార్‌లో తన వాటాను ఐటిసికి విక్రయించవచ్చని వెల్లడైంది. ఎడిబుల్ ఆయిల్ తయారీ కంపెనీలో అదానీ గ్రూప్‌కు ఉన్న 44శాతం వాటాను అదానీ విక్రయించాలని చూస్తున్న విషయం విదితమే. ఈ క్రమంలో అనేక ఇన్వెస్టర్లతో వాటా విక్రయంపై చర్చలు కొనసాగుతున్నాయి. ఈ సమయంలో ఐటిసి కొనుగోలు ఆసక్తి చూపినట్లు సమాచారం. అయితే దీనిపై ఎలాంటి అధికారి ప్రకటన వెలువడలేదు. దేశంలో పురాతనమైన, ఎఫ్ఎంసిజి వ్యాపారంలో బలమైన ఆటగాడిగా కొనసాగుతున్న ఐటిసి ఇప్పటికే అనేక ఉత్పత్తులను విక్రయిస్తోంది. కంపెనీ





సన్‌ఫీస్ట్ బిస్కట్, ఆశీర్వాద్ గోధుమ పిండి, యప్పీనూడుల్స్ కంపెనీ ఎఫ్ఎంసిజి ఆదాయంలో 83-84శాతం వాటా కలిగి ఉన్నాయి. 2023 ఆర్థిక సంవత్సరంలో ఈ ఉత్పత్తుల ద్వారా ఐటిసి రూ.19,123 కోట్ల ఆదాయాన్ని ఆర్జించింది. అయితే ప్రస్తుతం ఐటిసి ఈ విభాగంలో తన పోర్ట్‌ఫోలియోను మరింత విస్తరించాలనుకుంటోంది. చాలా కాలంగా ఎడిబుల్ ఆయిల్ వ్యాపారంలోకి ప్రవేశించేందుకు ఐటిసి ఆసక్తి కనబరుస్తోంది. అందువల్ల ప్రస్తుతం అదానీ విల్మర్ వాటాలను కొంటుందా లేక తన సొంత బ్రాండ్ ఏర్పాటు చేసుకుంటుందా అనే విషయం తెలియాల్సి ఉంది. అదానీగ్రూప్ తనవాటాను విక్రయించడానికి జిక్యూజి భాగస్వాములు, ఖతార్ ఇన్వెస్ట్‌మెంట్ అథారిటీతో చర్చలు జరుపుతోంది. అదానీ విల్మార్ వాటా విలువ రూ.20 నుంచి రూ.24 వేల కోట్లుగా ఉంటుందని అంచనా.

# స్థిరంగా పసిడి ధరలు

**ముంబై, నవంబరు 29:** బంగారు ఆభరణాలే కాకుండా గోల్డ్ బిస్కెట్ రూపంలో కూడా కొనుగోలు చేసేందుకు వినియోగదారులు ఇష్టపడతారు. అయితే బంగారం ధర రోజుకో విధంగా మారుతూ వస్తోంది. నిన్న మొన్నటి వరకూ ఆకాశాన్నంటిన పసిడి ధరలు ఈ మధ్యకాలంలో క్రమంగా క్షీణిస్తున్నాయి. అంతర్జాతీయంగా డాలర్ విలువ పెరుగుదలే దీనికి కారణం. దీంతో పాటూ ఇజ్రాయెల్, హమాస్ యుద్ధం కూడా పసిడిపై తీవ్ర ప్రభావం చూపుతోంది. పైగా అంతర్జాతీయ మార్కెట్ ద్రవ్యోల్బణంలో వచ్చిన మార్పులు, విదేశాల్లో కొనసాగుతున్న ఆర్థిక మాంద్యం, రిజర్వ్ బ్యాంకు వడ్డీరేట్లలో వచ్చిన హెచ్చుతగ్గులు



ఇవన్నీ వెరసి బంగారం ధరల తగ్గుదలకు కారణం అవుతోంది. హైదరాబాద్‌లో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.62,560గా ఉండగా, 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.57,350గా కొనసాగుతోంది. విజయవాడ, విశాఖపట్నంలలో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.62,560గా ఉండగా, 22 క్యారెట్ల ధర రూ. 57,350గా ఉంది. ముంబైలో 24 క్యారెట్ల బంగారం ధర రూ.62,560గా ఉండగా, 22 క్యారెట్ల ధర రూ.57,350గా ఉన్నాయి. బెంగళూరులో 24 క్యారెట్ల బంగారం ధర రూ.62,560గా ఉండగా, 22 క్యారెట్ల ధర రూ.57,350గా కొనసాగుతున్నాయి. చెన్నైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.63,050గా ఉండగా, 22 క్యారెట్ల బంగారం ధర రూ.57,800లుగా ఉన్నాయి.అదే విధంగా కిలో వెండి ధర హైదరాబాద్‌లో రూ.81,500, విజయవాడలో రూ.81,500, చెన్నైలో రూ.81,500, ముంబైలో రూ.78,500, బెంగళూరులో రూ.78వేలుగా కొనసాగుతున్నాయి.

# డిసెంబరు 1 నుంచి కొత్త మార్పులు..

**ముంబై, నవంబరు 29:** సంవత్సరం చివరి నెల డిసెంబర్ ప్రారంభం కానుంది. నవంబరు నెల ముగియబోతోంది. డిసెంబర్ నెలలో చాలా ముఖ్యమైన మార్పులు జరగబోతున్నాయి. ఇది మీ జేబుపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతుంది. బ్యాంకింగ్ రంగం నుంచి టెలికం రంగానికి ఈ మార్పులు జరగనున్నాయి. అలాగే ఇంటి వంటగదిపై కూడా ప్రభావం చూపుతుంది. గ్యాస్ సిలిండర్ ధరలు నెల మొదటి రోజు మారుతుంది. గత కొన్నేళ్లుగా డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ల ధరల్లో ఎలాంటి మార్పు లేదు. కానీ వాణిజ్య గ్యాస్ సిలిండర్ల ధరల్లో మార్పులు నిరంతరంగా కనిపిస్తున్నాయి. ఈ మార్పు నవంబరు నెలలో రెండుసార్లు కనిపించింది. మొదటి తేదీన వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధరను పెంచారు. ఆ తర్వాత ధర రూ.2000కి పడిపోయింది. ఆ తర్వాత ధరలు తగ్గాయి. ఈ సారి గృహ, వాణిజ్య గ్యాస్ సిలిండర్ల ధరలలో కొంత మార్పు ఉండవచ్చు. మీరు కేంద్ర లేదా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగి అయి ఉండి, పెన్షన్ పొందినట్లయితే నవంబరు నెలాఖరులోపు మీ జీవిత ధృవీకరణ పత్రాన్ని కచ్చితంగా సమర్పించాలి. మీరు దీన్ని చేయక పోతే, తదుపరి పెన్షన్ రావడం ఆగిపోవచ్చు. ఒక





పెన్షనర్ సంవత్సరానికి ఒకసారి తన జీవితాఇకి సంబంధించిన రుజువు ఇవ్వాలి. సూపర్ సీనియర్ సిటిజన్లు అంటే 80 యేళ్ల పైబడిన వారికి అక్టోబరు 1 నుంచి నవంబరు 30 వరకు, 60 యేళ్ల పైబడిన 80యేళ్లలోపు వారికి నవంబరు 1 నుంచి నవంబరు 30వరకు ఈ సదుపాయం కల్పించారు. డిసెంబరు 1 నుంచి టెలికం రంగంలో కొత్త రూల్స్ అమల్లోకి రానున్నాయి. మొబైల్ సిమ్ కొనుగోలు నిబంధనలను ప్రభుత్వం కఠినతరం చేసింది. దీని అర్థం పూర్తి కెవైసి లేకుండా ఏ దుకాణ దారుడు ఏ సిమ్‌ని విక్రయించలేరు. మరోవైపు ఏ వ్యక్తి కూడా పెద్దమొత్తంలో సిమ్ కార్డులను కొనుగోలు చేయలేరు. నిబంధనలను మార్చడం ద్వారా టెలికం డిపార్ట్‌మెంట్ ఒక ఐడిపై పరిమితి సిమ్‌కార్డులను జారీచేసే నిబంధనలలను రూపొందించింది. నకిలీ సిమ్ కార్డుల వల్ల జరిగే మోసాలను అరికట్టేందుకు వీలుగా డిపార్ట్‌మెంట్ ఈ విధంగా చేసింది. ఎవరైనా ఈ నిబంధనను పాటించకుంటే రూ.10 లక్షల జరిమానాతో పాటు జైలు శిక్ష కూడా పడే అవకాశం ఉంది. ప్రస్తుతం క్రెడిట్ కార్డు వినియోగం బాగా పెరిగింది. అన్ని బ్యాంకులు క్రెడిట్ కార్డులపై వివిధ సౌకర్యాలు కల్పిస్తున్నాయి. మరోవైపు దేశంలోని అతిపెద్ద ప్రైవేట్ బ్యాంకు అయిన హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, దాని రెగాలియా క్రెడిట్ కార్డులో అందుబాటులో ఉన్న లాంజ్ యాక్సెస్ ప్రోగ్రామ్‌లో మార్పులు చేసింది. ఈ మార్పు డిసెంబరు 1 నుంచి అమల్లోకి రానుంది. ఇప్పుడు రెగాలియా క్రెడిట్ కార్డు హోల్డర్‌లు ఉచిత ఎయిర్‌పోర్ట్ లాంజ్ యాక్సెస్ సౌకర్యం కోసం ప్రతి మూడు నెలలకు రూ.లక్ష క్రెడిట్‌ని ఉపయోగించడం తప్పనిసరి.

# దేశవ్యాప్తంగా 70 లక్షల మొబైల్ నంబర్ల సస్పెండ్


**న్యూఢిల్లీ, నవంబరు 29:** దేశ వ్యాప్తంగా డిజిటల్ మోసాలను అరికట్టేందుకు అనుమానాస్పదంగా ఉన్న 70 లక్షల మొబైల్ నంబర్లను సస్పెండ్ చేసినట్లు ఆర్థిక సేవల కార్యదర్శి వివేక్ జోషి తెలిపారు. ఆర్థిక సైబర్ భద్రత, పెరుగుతున్న డిజిటల్ చెల్లింపుల మోసాలకు సంబంధించిన సమస్యలపై జరిగిన సమావేశంలో మాట్లాడిన ఆయన, ఈ విషయంలో వ్యవస్థను, ప్రక్రియలను మరింత బలోపేతం చేయాలని బ్యాంకులను కోరామని చెప్పారు. అలాగే కష్టమర్లను మోసం చేయకుండా కాపాడేందుకు సమాజంలో సైబర్ మోసాలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని జోషి అన్నారు. ఆధార్ ఎనేబుల్డ్ పేమెంట్ సిస్టమ్ (ఎఇపిఎస్) మోసాలకు సంబంధించి, సమస్యను పరిశీలించి, డేటా రక్షణను నిర్ధారించాలని రాష్ట్రాలను కోరినట్లు ఆయన చెప్పారు. ఈ సమా



వేశానికి ఆర్థిక వ్యవహారాల శాఖ, రెవెన్యూశాఖ, టెలికం శాఖ, ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ, టెలికం రెగ్యులేటరీఅథారిటీఆఫ్ ఇండియా, నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సీనియర్ అధికారులు హాజరయ్యారు.

## వారెన్ బఫెట్ భాగస్వామి

# చార్లీ మున్‌గెర్ మృతి



**వాషింగ్టన్, నవంబరు 29:** ప్రపంచ కుబేరుల్లో ఒకరిగా ఉన్న వారెన్ బఫెట్ అత్యంత సన్నిహితుడు, భాగస్వామి అయిన చార్లీ మున్‌గెర్ మృతి చెందారు. మున్‌గెర్ తన 99వ యేటా మరణించారు. గడచిన 60యేళ్లుగా వారెన్ బఫెట్‌కి సహాయకుడిగా ఉన్న చార్లీ మున్‌గర్, బెర్క్‌షైర్ హాత్వే ఇంక్‌ను ఒక విఫలమైన వస్త్ర తయారీ సంస్థ నుంచి సామ్రాజ్యంగా మార్చిన వ్యక్తిగా ప్రసిద్ధి చెందాడు. కాలిఫోర్నియా ఆసుపత్రిలో చికిత్స పొందు తున్న ఆయన మంగళవారం మరణించినట్లు కంపెనీ ప్రకటించింది. ఆయ న లాస్ ఏంజిల్స్‌లో చాలాకాలం నివసించాడు. చార్లీ ప్రేరణ, జ్ఞానం, భాగస్వామ్యం లేకుండా బెర్క్‌షైర్ హాత్వే ప్రస్తుత స్థితికి నిర్మించబడేది కాదు అని బఫెట్ ప్రకటన లో తెలిపారు. చార్లెస్‌థామస్ మున్‌గెర్ జనవరి 1, 1924న ఒమాహాలో జన్మించారు. బఫెట్ కుటుంబతో మాంగెర్ పరిచయం వారెన్ తాత ఎర్నెస్ట్ బఫెట్ నిర్వహిస్తున్న ఒమాహా కిరాణా దుకాణం బఫెట్ తర్వాత 1945 లో తన మొదటి భార్య నాన్సీ హిగ్గిన్స్‌ను వివాహం చేసుకున్నాడు. గ్రాడ్యుయేట్ డిగ్రీ లేకపోవడంతో మాంగర్ 1946లో ఆర్మీ నుంచి డిశ్చార్జ్ కావడానికి ముందు హార్వర్డ్ లా స్కూల్‌కు దరఖాస్తు చేసుకున్నాడు.





Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14